సూర్య
SURYA
www.Surya.news

సంపుటి : 18 | సంచిక : 48 | విజయవాడ | ఆదివారం 18 మే 2025 | పేజీలు : 8 | వెల : రూ.5/-

## ప్రధాని విశాఖ పర్యటనకు
# మంత్రుల కమిటీ



సూర్య ప్రతినిధి, అమరావతి : అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా జూన్ 21న విశాఖకు ప్రధాని మోడీ హాజరయ్యే కానున్న నేపథ్యంలో, ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు మంత్రులతో ఆర్గనైజింగ్ కమిటీని ప్రభుత్వం నియమించింది. ఈ మేరకు సాధారణ పరిపాలనా శాఖ ముఖ్యకార్యదర్శి ముకేష్ కుమార్ మీనా శనివారం ఉత్తర్వులు జారీ చేశారు.

2 పేజీలో..

## ఒడిశాలో పిడుగుపాటుకు
# తొమ్మిది మంది మృతి



సూర్య ప్రతినిధి, భువనేశ్వర్ : దేశవ్యాప్తంగా అకాల వర్షాలు కురుస్తున్నాయి. ఇక ఒడిశాలో శుక్రవారం ఉరుములు మెరుపులతో కూడిన భారీ వర్షం కురిసింది. పలు చోట్ల పిడుగులు పడ్డాయి. పిడుగుపాటుకు గురై తొమ్మిది మంది ప్రాణాలు కోల్పోయినట్లు అధికారులు తెలిపారు.

2 లో..



## మోడీ ప్రభుత్వానికి
# నిజాయితీ లేదు

» జైరాం రమేశ్

సూర్య ప్రతినిధి, న్యూఢిల్లీ : పాక్ ఉగ్రవాద కుట్రలపై భారత వైఖరిని వివరించేందుకు కేంద్రం ఏడు అఖిలపక్ష బృందాలను విదేశాలకు పంపనుంది. ఈ బృందాలకు నాయకత్వం వహిస్తున్న ఏడుగురు ఎంపీల పేర్లను కేంద్రం శనివారం ప్రకటించింది. అయితే ఈ ఏడుగురు ఎంపీల్లో కాంగ్రెస్ నుంచి ఎంపి శశిథరూర్ ఉండడం ఆశ్చర్యానికి గురిచేస్తోంది.

2 పేజీలో..

## స్వచ్ఛాంధ్ర లక్ష్య సాధనలో ప్రతి ఒక్కరూ
# భాగస్వాములు కావాలి



### అక్టోబర్ 2 నాటికి చెత్త లేని పరిశుభ్ర రాష్ట్రంగా ఆంధ్రప్రదేశ్

- స్వచ్ఛ ఆంధ్ర తోనే నిజమైన స్వర్ణ ఆంధ్ర సాధ్యం
- సీమకు పరిశ్రమలు తెచ్చి పెద్దఎత్తున ఉపాధి, ఉద్యోగ అవకాశాలు కల్పిస్తున్నాం
- హరిత ఇంధన కేంద్రంగా సీమను తయారుచేస్తాం
- రాయలసీమలో ఫ్యాక్షనిజాన్ని అంతం చేశాం... భవిష్యత్తులోనూ ఫ్యాక్షన్ తలెత్తనివ్వం
- ఆగస్టు 15 నుంచి మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం
- ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు
- కర్నూలు జిల్లా, పాణ్యం నియోజకవర్గంలో స్వర్ణాంధ్ర-స్వచ్ఛాంధ్ర కార్యక్రమంలో పాల్గొన్న సీఎం
- సీ.క్యాంపు రైతుబజార్ సందర్శన అనంతరం రైతులు, పారిశుద్ధ్య కార్మికులతో మాటామంతీ
- పాణ్యం నియోజకవర్గంలో రోడ్ల అభివృద్ధికి రూ. 50 కోట్లు విడుదల
- రూ. 50 లక్షలతో ఉద్యానవన అభివృద్ధి పనులకు సీఎం శంకుస్థాపన

2 పేజీలో..

సూర్య ప్రతినిధి, అమరావతి :
పాణ్యం, మే 17బీ స్వచ్ఛాంధ్ర లక్ష్య సాధనలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని, పర్యావరణ పరిరక్షణకు కలిసికట్టుగా కృషి చేయాలని సీఎం చంద్రబాబు పిలుపునిచ్చారు. తెలుగుదేశం హయాంలో రాయలసీమలో ఫ్యాక్షనిజాన్ని కూకటివేళ్లతో పెకలించివేశామని, భవిష్యత్తులోనూ సీమ గడ్డపై ఫ్యాక్షన్ మాట వినబడనివ్వమని స్పష్టం చేశారు.

## మహిళలే దేశానికి
# ఆదర్శం

- అందుకు ఇందిరాగాంధీ నిదర్శనం
- కోటీశ్వరులను చేయాలన్నదే నా లక్ష్యం
- వీ హబ్ వుమెన్ యాక్సిలరేషన్ కార్యక్రమంలో సిఎం రేవంత్



సూర్య ప్రతినిధి, హైదరాబాద్ :
మహిళలే దేశానికి ఆదర్శమని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. కోటి మంది మహిళలు కోటీశ్వరులు కావాలనేదే తమ లక్ష్యమని పేర్కొన్నారు. జూబ్లీహిల్స్ జేఆర్‌సీ కన్వెన్షన్‌లో వీహబ్ వుమెన్ యాక్సిలరేషన్ కార్యక్రమాన్ని సీఎం రేవంత్ ప్రారంభించారు.

అక్కడ ఏర్పాటు- చేసిన స్టాళ్లను పరిశీలించారు. అనంతరం మాట్లాడుతూ..కోటిమంది మహిళలు కోటీశ్వరు లు అయితే, ఆర్థికంగా రాష్ట్రం కూడా అభివృద్ధి చెందుతుందని అన్నారు. మహిళా శక్తిని ప్రపంచానికి ఇందిరాగాంధీ చూపించారు. రాష్ట్రం 1 ట్రిలియన్ డాలర్ల ఎకానమీ చేరుకోవాలంటే కోటి మంది మహిళలు కోటీశ్వరులు కావాలి. మహిళల కోసం ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణ సౌకర్యం తీసుకొచ్చాం. ఆడబిడ్డలకు రూ.500కే సిలిండర్ అందిస్తున్నాం. అమ్మ ఆదర్శ పాఠశాలల నిర్వహణను మహిళలకే అప్పగించాం.

2 పేజీలో..

## అంతర్జాతీయ కనెక్టివిటీ
# కల్పించండి

కేంద్ర మంత్రికి ఎపి ఛాంబర్స్ లేఖ



సూర్య ప్రతినిధి, అమరావతి : విజయవాడ, విశాఖపట్నం, తిరుపతి విమానాశ్రయాల నుండి అంతర్జాతీయ కనెక్టివిటీని పెంచాలని ఎపి ఛాంబర్ ఆఫ్ కామర్స్ అండ్ ఇండిస్ట్రీ ఫెడరేషన్ (ఎపి ఛాంబర్స్) కోరింది. ఈ మేరకు కేంద్ర పౌరవిమా నయానశాఖ మంత్రి కె రామ్మోహన్‌నాయుడుకు ఫెడరేషన్ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు పొట్లూరి భాస్కరరావు, బి రాజశేఖర్ శనివారం లేఖ రాశారు.

2 పేజీలో..



## పోలవరం ఎత్తు 45.7 మీటర్ల ప్రకారమే ఆర్ అండ్ ఆర్
# ప్యాకేజీ అమలు

కాంగ్రెస్ డిమాండ్

సూర్య ప్రతినిధి, అమరావతి : పోలవరం ప్రాజెక్టు ఎత్తు 45.7 మీటర్ల ప్రకారమే పునరావాస, పునర్నిర్మాణ ప్యాకేజీని ముంపు బాధితులందరికీ వర్తింపజేయాలని కాంగ్రెస్ పార్టీ డిమాండ్ చేసింది.

2 లో..



## గడువులోగా ఇళ్ల నిర్మాణం పూర్తి

మంత్రి కొలుసు పార్థసారధి

సూర్య ప్రతినిధి, అమరావతి : రాష్ట్రంలో నిర్మాణంలో ఉన్న ఇళ్లను గడువు లోపు పూర్తి చేయాలని అధికారులను గృహ నిర్మాణశాఖ మంత్రి కొలుసు పార్థసారధి ఆదేశించారు.

2 పేజీలో..



## అరెస్ట్‌ల వెనక కుట్ర
# కోణం

- అక్రమ అరెస్టులకు భయపడేది లేదు
- మాజీమంత్రి అంబటి రాంబాబు హెచ్చరిక

2 పేజీలో..

గుంటూరు, సూర్య ప్రతినిది :
ధనుంజయ్ రెడ్డి, కృష్ణమోహన్ రెడ్డి అరెస్ట్ వెనుక రాజకీయ కుట్ర కోణం ఉంది.. అక్రమ అరెస్టులకు అదరం, బెదరం అని మాజీ మంత్రి, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నేత అంబటి రాంబాబు వ్యాఖ్యానించారు.. శనివారం గుంటూరులో మీడియాతో మాట్లాడిన ఆయన.. మరికొద్ది రోజుల్లో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఏడాది కావస్తుంది. కూటమి ఏడాది పాలనలో అక్రమ అరెస్టులు తప్ప ఏమీ లేదు అని దుయ్యబట్టారు.

## ఎన్నికలకు ఏర్పాట్లు
# చేసుకోండి

» వైసిపి కో-ఆర్డినేటర్ సజ్జల



సూర్య ప్రతినిధి, అమరావతి : స్థానిక సంస్థల ఎన్నికల్లో కూటమి ప్రభుత్వం అడ్డగోలుగా అక్రమాలకు పాల్పడుతోందని, వాటన్నిటినీ ధీటుగా ఎదుర్కోవాలని వైసిపి కో-ఆర్డినేటర్ సజ్జల రామకృష్ణారెడ్డి తెలిపారు.

2 పేజీలో..

## సూపర్ సిక్స్ అదరహో...
# బాబుకు జేజేలు



- ఆగస్టు 15 నుంచి ఫ్రీ బస్సు
- ఈ విద్యా సంవత్సరం తల్లికి వందనం
- మెగా డీఎస్సీ ప్రకటన
- ఈ ఖరీఫ్ నుంచి అన్నదాత సుఖీభవ
- ఉచిత గ్యాస్ ఇప్పటికే అమలు
- నిరుద్యోగ భృతి ప్రతి మహిళకు రూ.1500 త్వరలోనే
- కర్నూలు పర్యటనలో అట్టహాసంగా సీఎం చంద్రబాబు ప్రకటన

సూర్య ప్రతినిధి, అమరావతి :
2024 ఎన్నికల ప్రచారంలో భాగంగా ముఖ్యమంత్రి ఎన్.చంద్రబాబు నాయుడు ప్రజా రంజక పాలనలో భాగంగా సూపర్ సిక్స్ సంక్షేమ పథకాలు ప్రకటించి వాటిపై సాధ్య సాధ్యాలపై లోతుగా అధ్యయనం చేసి నిర్దిష్ట ప్రణాళికలతో ఒక్కొక్క పథకానికి అంచలంచలుగా అమలు చేస్తూ మహిళలు ఉచిత బస్సు కోసం ఎదురుచూస్తుండగా ఎట్టకేలకు సీఎం బాబు శనివారం కర్నూలు పర్యటనలో భాగంగా ఆగష్టు15 నుంచి అడుగులకు ప్రకటన చేశారు.

2 పేజీలో..


రాష్ట్ర వ్యాప్తంగా 25 లక్షల నుంచి 30 లక్షల మహిళామణులు పర్యటించే అవకాశం లభ్యంతో మహిళలు హర్షం వ్యక్తం చేస్తూ సూపర్ సిక్స్ ఆదరహో అంటూ బాబుకు జేజేలు పలికారు. అలాగే ఈ విద్యాసంవత్సరం జూన్ నుంచి ప్రారంభంలో స్కూల్ కు వెళ్లే ప్రతివిద్యార్థికి ఏడాదికి రూ.15,000 పంపిణీ చేస్తామని ప్రకటించారు. అలాగే ఈ ఖరీఫ్ సీజన్ జూన్ నుంచే ప్రతి రైతుకు ఏటా రూ. 20,000 ఆర్థిక సాయం అంటూ ప్రజావేదిక పై అట్టహాసంగా ప్రకటించారు. ఇక మెగా డిఎస్సి, వివిధ శాఖల లో ఉద్యోగ భర్తీ త్వరలో రాష్ట్రానికి రానున్న ఐటి కంపెనీ లు, వివిధ పరిశ్రమలలో ఉద్యోగ అవకాశాలు వెరసి లక్షన్నర నుంచి రెండు లక్షల మందికి ఉద్యోగాలు ఐదేళ్లలో 20 లక్షల ఉద్యోగాలు అన్ని ప్రకటనలు రెండేళ్లలోనే 20 లక్షల ఉద్యోగాలు లభిస్తాయి. ఇక ప్రతి ఇంటికి ఉచిత గ్యాస్ ఏడాదికి మూడు సిలిండర్లు పథకం అమలులో ఉంది.

## భారత్ దాడులతో
# తీవ్రంగానే నష్టపోయాం

ఎట్టకేలకు అంగీకరించి పాక్ ప్రధాని

సూర్య ప్రతినిధి, ఇస్లామాబాద్ : భారత్ దాడులపై పాకిస్తాన్ ప్రధాన మంత్రి షెహబాజ్ షరీఫ్ కీలక వ్యాఖ్యలు చేశారు. ఇన్ని రోజులు బుకాయించిన పాక్.. భారత్ దాడులు చేసిందని ఒప్పకుంది. శుక్రవారం ఇస్లామాబాద్‌లో జరిగిన ఓ కార్యక్రమంలో పాక్ ప్రధాని షరీఫ్ ప్రసంగిస్తూ.. నూర్ ఖాన్‌తోపాటు- పలు వైమానిక స్థావరాలపై భారత్ దాడులు జరిపిందని అంగీకరించారు. ఆపరేషన్ సిందూర్‌లో భాగంగా తమ కీలకమైన వైమానిక స్థావరాలపై భారత్ ఖచ్చితమైన దాడులు జరిపినట్లు ధృవీకరించారు. భారత ఆపరేషన్ ప్రారంభమైన కొన్ని క్షణాల తర్వాత, ఆర్మీ చీఫ్ జనరల్ అసిమ్ మునీర్ తనను తెల్లవారుజామున 2.30 గంటలకు నిద్రలేపారని షరీఫ్ అన్నారు. జనరల్ మునీర్.. నాకు వ్యక్తిగతంగా ఫోన్ చేసి దాడుల గురించి తెలియజేశారు.

2 పేజీలో..



## కాల్వల నిర్వహణను పట్టించుకోని
# వైకాపా

ఏపీ నీటిపారుదల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు




సూర్య ప్రతినిధి, భీమవరం : వైకాపా హయాంలో కాల్వల నిర్వహణ పనులు కూడా పట్టించుకోలేదని ఏపీ నీటిపారుదల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు విమర్శించారు. కాల్వలు పూడుకుపోయి ఆయకట్టుకు సక్రమంగా నీరు అందని దుస్థితి ఏర్పడిందన్నారు. చిన్నతరహా నీటిపారుదలను విస్మరించారని మండిపడ్డారు.

2 లో..

# భారత్ దాడులతో తీవ్రంగానే నష్టపోయాం

ఇది తీవ్ర ఆందోళన కలిగించే క్షణం. ఆ సమయంలో మా వైమానిక దళం స్థానిక సాంకేతిక పరిజ్ఞానం, చైనీస్ యుద్ధ విమానాలను వినియోగించిందని షరీఫ్ చెప్పారు. కాగా, బిజెపి జాతీయ ఐటీ- విభాగం చీఫ్ అమిత్ మాల్వియా.. పాక్ ప్రధాని మాట్లాడిన వీడియో ఎక్స్ లో పోస్ట్ చేస్తూ.. ఇది ఆపరేషన్ సిందూర్.. ధైర్యం, సామర్థ్యానికి నిదర్శనం అని పేర్కొన్నారు. సిందూర్‌తో ఉగ్రవాదుల్ని పెంచి పోషిస్తున్న పాకిస్థాన్‌కు భారత్ గట్టిగా బుద్ధి చెప్పిన విషయం తెలిసిందే. పహల్గాం ఉగ్రదాడికి 'ఆపరేషన్ సిందూర్' తో పాక్ పై భారత సైన్యం ప్రతీకారం తీర్చుకుంది. ఆ దేశంలోని ఉగ్ర స్థావరాలు, వైమానిక స్థావరాలను ధ్వంసం చేసింది. భారత్ దాడితో తోకముడిచిన దాయాది.. చివరికి కాళ్లబేరానికి వచ్చింది. అయితే, ఇన్నాళ్లూ తమకు జరిగిన నష్టాన్ని కప్పిపుచ్చుకుంటూ వస్తోన్న పాక్.. తాజాగా దాన్ని అంగీకరించింది. తమ కీలక ఎయిర్‌బేస్‌లపై భారత్ వైమానికి దాడులు జరిపిందని ఆ దేశ ప్రధాని షెహబాజ్ షరీఫ్ మీడియా సాక్షిగా ఒప్పుకున్నారు. మే 10 తెల్లవారుజామున ఆపరేషన్ సిందూర్‌లో భాగంగా తమ కీలకమైన వైమానిక స్థావరాలపై భారతదేశం జరిపిన ఖచ్చితమైన దాడులను ధ్రువీకరించారు.



# స్వచ్ఛాంధ్ర లక్ష్య సాధనలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలి

సీమకు పరిశ్రమలు తెచ్చి పెద్దఎత్తున ఉపాధి, ఉద్యోగ అవకాశాలు కల్పిస్తామని, హరిత ఇంధన కేంద్రంగా సీమను తయారుచేస్తామని అన్నారు. ఆగస్టు 15 నుంచి ఆడబిడ్డలకు ఉచిత బస్సు ప్రయాణ సదుపాయం కల్పిస్తామని చెప్పారు. కర్నూలు జిల్లా పాణ్యం నియోజకవర్గంలో స్వర్ణాంధ్ర-స్వచ్ఛాంధ్ర కార్యక్రమంలో పాల్గొన్న సీఎం చంద్రబాబు సీ క్యాంప్ రైతుబజార్ ను పరిశీలించి అక్కడ రైతులు, పారిశుద్ధ్య కార్మికులతో మాట్లాడారు.

**స్వచ్ఛాంధ్ర సాధనకు అందరూ కలిసికట్టుగా పనిచేయాలి**

నేను ప్రతి నెలా మూడో శనివారం స్వచ్ఛాంధ్ర కార్యక్రమం పెట్టాను. పరిశుభ్రత అనేది ప్రతి ఒక్కరికీ ఎంతో అవసరం. మన ఇల్లు, పరిసరాలు శుభ్రం చేసుకోవాలి. పల్లెలు, పట్టణాలు, చెరువులు, ప్రభుత్వ కార్యాలయాలు, పరిశ్రమలు, ఆస్పత్రులు, విద్యాలయాల్లో మూడో శనివారం స్వచ్ఛాంధ్ర నిర్వహించాలి. దుమ్ము దులిపి స్వచ్ఛమైన ఆలోచనలు చేయాలి. ఆధునిక ప్రపంచంలో చాలామంది అనారోగ్యం పాలవుతున్నారు. ప్రతిరోజూ అందరూ యోగా చేయాలి. వచ్చే నెల 21న అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకుని ప్రధాని మోదీ విశాఖ వస్తున్నారు. ఈ నెల 21 నుంచి జూన్ 21 వరకూ యోగా కార్యక్రమాలు రాష్ట్రవ్యాప్తంగా నిర్వహిస్తాం.

**వ్యర్థాల రీ సైక్లింగ్ పై బుద్ధుడి కథను వినిపించిన సీఎం చంద్రబాబు**

వ్యర్థాల రీ సైక్లింగ్ పై బుద్ధిడి కథ మనకు కనువిప్పు కావాలని సీఎం చంద్రబాబు అన్నారు. బుద్ధుడు, శిష్యుడు మధ్య జరిగిన సంభాషణను ముఖ్యమంత్రి చదివి వినిపించారు. ఓరోజు బుద్ధుని దగ్గరకు వచ్చిన ఓ శిష్యుడు... మీరు ప్రపంచంలోని అందరి గురించి ఆలోచిస్తున్నారు. మీ సొంత శిష్యుల సంక్షేమం మీద కూడా కొంచెం దృష్టిపెడితే బాగుంటుంది కదా?" అన్నాడు. అందుకు ఏం కావాలో కోరుకోమని బుద్ధుడు చెప్పగా... తన బట్టలు పూర్తిగా చిరిగిపోయాయని, కొత్త బట్టలు కావాలని కోరాడు. బుద్ధుడు ఇచ్చిన కొత్త వస్త్రాలను తీసుకుని శిష్యుడు ఇంటికి వెళ్లిపోయాడు . కొద్ది రోజుల తర్వాత... బుద్ధుడుకి తన శిష్యుడికి ఇచ్చిన వస్త్రం గుర్తొచ్చి తానిచ్చిన కొత్త బట్టలు గురించి అడిగాడు. పాత వస్త్రం ఏం చేశావని బుద్ధుడు అడగ్గా అది నా పడక బొంతలో పరుపుగా వాడుతున్నానని శిష్యుడు చెప్పాడు. ఆ పాత పరుపును ఏం చేశావని అడగ్గా ...ఆ పాత బొంతను కిటికీ తెరగా వాడుతున్నా అన్నాడు. మరి పాత తెరను ఏం చేశావనగా....వంటగదిలో వేడి పాత్రలు దించేందుకు మసిగుడ్డగా ఉపయోగిస్తున్నా అని చెప్పాడు. వస్తువులను ఎలా వాడుకోవాలో తెలిసిన శిష్యుణ్ణి మనస్ఫూర్తిగా బుద్ధుడు అభినందించాడు. ఈ ప్రపంచంలో దేన్నీ వృధా చేయకుండా ప్రతి దాన్ని రీ సైకిల్ చేయడం ద్వారా ఉపయోగించుకోవచ్చని చెప్పేందుకే ఈ కథను చెప్పానని సీఎం చంద్రబాబు అన్నారు.

**పర్యావరణాన్ని పరిరక్షించుకుందాం**



నెట్ జీరోకు రాష్ట్రంలో పర్యావరణాన్ని తీసుకురావడం లక్ష్యంగా పెట్టుకున్నాం. గత ప్రభుత్వం పట్టణాల్లోనే 85 లక్షల మెట్రిక్ టన్నుల చెత్తను వదిలేసి పోయింది. అక్టోబర్ 2 నాటికి రాష్ట్రంలో చెత్త లేకుండా చేయమని మంత్రి నారాయణకు చెప్పాను. ఇప్పటి వరకూ 55 లక్షల మెట్రిక్ టన్నుల చెత్త తొలగించారు. రోడ్డుపై చిన్న కాగితం ముక్క కూడా వేయకుండా బాధ్యతగా వ్యవహరించే దేశం జపాన్ . మనమూ దీన్ని అలవాటు చేసుకోవాలి. చెత్త నుంచి ఎనర్జీ తీసే ప్రాజెక్టులు ప్రస్తుతం రెండు పనిచేస్తున్నాయి. భవిష్యత్ లో రాజమండ్రి, విజయవాడ, నెల్లూరు, కడపలో అందుబాటులోకి వస్తాయి. వీటి వల్ల 90 శాతం పట్టణ ప్రాంతాల్లో ఉండే చెత్త ఎనర్జీగా తయారవుతుంది. నేను తెచ్చిన డ్వాక్రా సంఘాలు బాగా పనిచేస్తున్నాయి. ఓర్వకల్లు డ్వాక్రా సంఘాలు కోవా బాగా తయారుచేస్తున్నారు. కోటిమందికి పైగా ఉన్న డ్వాక్రా మహిళలు గ్రామాల్లో ప్రజా చైతన్యం తేవాలి. గ్రామీణ ప్రాంతాల్లో చెత్త నుంచి కంపోస్ట్ తయారీకి కేంద్రాలు ఏర్పాటు చేశాం. చెత్తను సేకరించి దాన్ని కంపోస్ట్ గా తయారుచేసి రైతులకు ఎరువుగా ఇవ్వాల్సిన బాధ్యత డ్వాక్రా సంఘాలకు అప్పగిస్తున్నాం. పొడి చెత్తను పరిశ్రమలకు పంపి రీ సైక్లింగ్ చేయిస్తాం. పల్లె పుష్కరిణి అనే కార్యక్రమం ద్వారా గ్రామాల్లో చెరువులు శుభ్రం చేయబోతున్నాం. చెరువుల చుట్టూ వాకింగ్ ట్రాక్స్ వేస్తాము. 123 మున్సిపాలిటీ మెటీరియల్ రికవరీ ఫెసిలిటీ సెంటర్లు పెట్టాం. అనంతపురం, సత్యసాయి జిల్లాలు ఓడీఎఫ్ ప్లస్ గా నిలిచాయి. 15, 995 గ్రామాలను ఓడీఎఫ్ ప్లస్ గా చేయాలని నిర్ణయించాం. 2026 మార్చి నాటికి వందశాతం ఓడీఎఫ్ ప్లస్ చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నాం.

**రాయలసీమలో కరువు మాట వినబడదు**

నేను సీమ బిడ్డను సీమ అభివృద్ధి నా బాధ్యత. ఒకప్పుడు రాయలసీమ అంటే కరువు, ఫ్యాక్షన్ అనేవారు. నేను వచ్చాక సీమలో ఫ్యాక్షనిజం మాటే వినబడకుండా చేశాను. కరువు రక్కసి నుంచి సీమ ప్రజలను కాపాడాము. సీమను హార్టికల్చర్ హబ్ గా తయారుచేస్తాం. ప్రస్తుతం సీమలో 18 లక్షల హెక్టార్లలో హార్టికల్చర్ ఉంది. రాబోయే ఐదేళ్లలో 36 లక్షల హెక్టార్లలో హార్టికల్చర్ పెడతాం. 16 లక్షల ఎకరాలకు డ్రిప్ ఇరిగేషన్ ఇచ్చాం. గత ప్రభుత్వంలో ఐదేళ్లు వారు పట్టించుకోలేదు. మైక్రో ఇరిగేషన్ కింద ప్రతి రైతుకు 10 ఎకరాల వరకూ 90 శాతం సబ్సిడీ ఇస్తున్నాం. సీమ నాలుగు జిల్లాలకూ నాలుగు ఎయిర్ పోర్టులు (తిరుపతి, కడప, పుట్టపర్తి, ఓర్వకల్లు) ఉన్నాయి. టీడీపీ చొరవతో ఈ జిల్లాలకు జాతీయ రహదారులు అనుసంధానమయ్యాయి. రాబోయే రోజుల్లో సీమ గ్రీన్ ఎనర్జీకి హబ్ గా తయారవుతుంది. సోలార్ ఇక్కడి నుంచే ఉత్పత్తవుతుంది. విండ్ ఎనర్జీ ఇక్కడి నుంచే వస్తుంది. దేశంలో గ్రీన్ ఎనర్జీ ఉత్పత్తికి సీమ కేంద్రంగా పనిచేస్తుంది. ఓర్వకల్లు, కొప్పర్తి లో రూ. 5 వేల కోట్ల ఖర్చుతో మౌలిక సదుపాయాలు కల్పిస్తున్నాం. ఓర్వకల్లులో డ్రోన్ సిటీ వస్తుంది. పోలవరం-బనకచర్ల పూర్తయితే రాయలసీమకు గేమ్ చేంజర్ అవుతుంది. లేపాక్షి నుంచి ఓర్వకల్లు వరకు అనేక పరిశ్రమలు తెస్తున్నాం.

**ఓవైపు సంక్షేమం -మరోవైపు పెట్టుబడులు**

ఎన్డీఏ ప్రజా ప్రభుత్వం. అర్హులకు సంక్షేమం అందిస్తూనే రాష్ట్రానికి పెద్దఎత్తున పెట్టుబడులు తెస్తున్నాము. ఇప్పటికే 76 ప్రాజెక్టులు తెచ్చాం. రూ.4.96 లక్షల పెట్టుబడులు వస్తున్నాయి. తద్వారా రాష్ట్రంలో 4.51 లక్షల మందికి ఉద్యోగ, ఉపాధి అవకాశాలు రాబోతున్నాయి. ఆగస్టు 15 నుంచి ఆడబిడ్డలకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం కల్పిస్తాము. దేశంలో ఎక్కడా లేని విధంగా రూ. 4 వేలు మొదలు రూ. 15 వేల వరకూ పింఛను అందిస్తున్నాము. అన్న క్యాంటీన్లతో పేదల ఆకలి తీరుస్తున్నాము. దీపం 2 కింద మూడు గ్యాస్ సిలిండర్లు ఉచితంగా అందిస్తున్నాము. స్కూళు తెరిచేలోగా డీఎస్సీ ద్వారా టీచరు పోస్టులు భర్తీ చేస్తాం. స్కూళ్లు తెరిచే నాటికి తల్లికి వందనం కింద రూ. 15 వేలు జమ చేస్తాం. రైతులకు గిట్టుబాటు ధర ఇస్తాం. వ్యవసాయాన్ని లాభసాటిగా మారుస్తాం. సోలార్ వెలుగులు తెస్తాం. ఎస్సీ, ఎస్టీలకు ఉచితంగా ఇంటిపై కరెంటు తయారీ సౌకర్యం కల్పిస్తాం. అందరం కలిసి పేదలకు అండగా ఉందాం. 2029 నాటికి పేదరికం లేని రాష్ట్రంగా రూపుదిద్దుకుందాం. అవసరమైన సంక్షేమ పథకాలన్నీ అందజేస్తాం. ఆదాయాన్ని పెంచే మార్గం చూపిస్తాం. పేదల జీవితాల్లో వెలుగు తేవడానికి పని చేస్తా. నేను పడే కష్టం నా కోసం, ధనవంతుల కోసం కాదు. ఆర్థిక ఇబ్బందుల్లో ఉండే నిర్భాగ్యులు తృప్తిగా ఉండాలని ఆలోచిస్తున్నాను. పేదలను ఆదుకునేందుకు ముందుకొచ్చిన పారిశ్రామిక వేత్తలను అభినందిస్తున్నాను.

**పాణ్యంలో పలు అభివృద్ధి పనులు**

రూ. 50 లక్షలతో ఉద్యానవన అభివృద్ధి పనులకు సీఎం శంకుస్థాపన చేశారు. అలాగే పాణ్యం నియోజకవర్గంలో రోడ్ల అభివృద్ధికి రూ. 50 కోట్లు విడుదల చేశారు. కర్నూలు జిల్లాలో ఇంటింటికీ సురక్షిత నీరు అందిస్తామని సీఎం హామీ ఇచ్చారు.

# సూపర్ సిక్స్ అదరహో... బాబుకు జేజేలు

మొదటి పేజీ తరువాయి

2024 ఎన్నికల ప్రచారంలో భాగంగా ముఖ్యమంత్రి ఎన్.చంద్రబాబు నాయుడు ప్రజా రంజక పాలనలో భాగంగా సూపర్ సిక్స్ సంక్షేమ పథకాలు ప్రకటించి వాటిపై సాధ్య సాధ్యాలపై లోతుగా అధ్యయనం చేసి నిర్దిష్ట ప్రణాళికలతో ఒక్కొక్క పథకానికి అంచలంచలుగా అమలు చేస్తూ మహిళలు ఉచిత బస్సు కోసం ఎదురుచూస్తుండగా ఎట్టకేలకు సీఎం బాబు శనివారం కర్నూలు పర్యటనలో భాగంగా ఆగష్టు15 నుంచి అడుగులకు ప్రకటన చేశారు. రాష్ట్ర వ్యాప్తంగా 25 లక్షల నుంచి 30 లక్షల మహిళామణులు పర్యటించే అవకాశం లభ్యంతో మహిళలు హర్షం వ్యక్తం చేస్తూ సూపర్ సిక్స్ ఆదరహో అంటూ బాబుకు జేజేలు పలికారు. అలాగే ఈ విద్యాసంవత్సరం జూన్ నుంచి ప్రారంభంలో స్కూల్ కు వెళ్లే ప్రతివిద్యార్థికి ఏడాదికి రూ.15,000 పంపిణీ చేస్తామని ప్రకటించారు. అలాగే ఈ ఖరీఫ్ సీజన్ జూన్ నుంచే ప్రతి రైతుకు ఏటా రూ. 20,000 ఆర్థిక సాయం అంటూ ప్రజావేదిక పై అట్టహాసంగా ప్రకటించారు. ఇక మెగా డిఎస్సి, వివిధ శాఖల లో ఉద్యోగ భర్తీ త్వరలో రాష్ట్రానికి రానున్న ఐటి కంపెనీ లు, వివిధ పరిశ్రమలలో ఉద్యోగ అవకాశాలు వెరసి లక్షన్నర నుంచి రెండు లక్షల మందికి ఉద్యోగాలు ఐదేళ్లలో 20 లక్షల ఉద్యోగాలు అన్ని ప్రకటనలు రెండేళ్లలోనే 20 లక్షల ఉద్యోగాలు లభిస్తాయి. ఇక ప్రతి ఇంటికి ఉచిత గ్యాస్ ఏడాదికి మూడు సిలిండర్లు పథకం అమలులో ఉంది. 3000 నిరుద్యోగ భృతి 1500 ప్రతి మహిళకు ఇవ్వాల్సి ఉండగా కేవలం నిరుద్యోగ భృతి మహిళకు ఇచ్చే రెండు మాత్రమే మిగిలిపోయాయి. అవి కూడా ఇంచుమించు మరో నెలలోనే అమలు జరుగునున్నాయి. ఇక ఫ్రీ బస్సు విషయంలో తమిళనాడు, కర్ణాటక, తెలంగాణ రాష్ట్రాలలో అధికారుల బృందం పర్యటించి సాధ్యసాధ్యాలపై నివేదిక ఇచ్చారు. ప్రతిపక్షాల సూపర్ సిక్స్ పై గగ్గోలు పెట్టుతున్నారు బాబు షూరిటీ భవిష్యత్తుకు గ్యారెంటీల పై బాబు ప్రకటనతో ప్రతిపక్ష నేతల నోటికి తాళం వేయడంతో ఇక వారి ఆరోపణలపై చాన్స్ లేనేలేదని చెప్పవచ్చు. ఐటీ పరిశ్రమల నెలకొల్పన పై పెట్టుబడుల కోసం రాష్ట్ర మంత్రి ఎన్ లోకేష్ ప్రయత్నాలు పూర్తిస్థాయిలో సక్సెస్ తో నిరుద్యోగ సమస్య రెండేళ్లలో ఫుల్ స్టాప్ పడగలదు ఇక ఉచిత బస్సు విషయానికొస్తే రాష్ట్రంలోని మహిళలందరికీ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా ఆగస్టు 15 నుంచి ఉచిత బస్సు ప్రయాణ సదుపాయం కల్పిస్తామని సీఎం చంద్రబాబు తెలిపారు. కర్నూలులో ఏర్పాటు చేసిన స్వర్ణాంధ్ర-స్వచ్ఛాంధ్ర కార్యక్రమంలో పాల్గొన్న సీఎం.. ఇల్లు, పరిసరాలను శుభ్రంగా ఉంచుతామని ప్రజలతో ప్రమాణం చేయించారు. రాష్ట్రంలో పచ్చదనం పెంచాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ప్రతి నెలా మూడో శనివారం ఇళ్లు, పరిసరాల్లోని శుభ్రతపై దృష్టి పెట్టాలని సూచించారు. ఉద్యోగులు కూడా ప్రతినెలా మూడో శనివారం శుభ్రతపై దృష్టి పెట్టాలన్నారు.' 'రైతుబజార్లను 1999లో నేనే ఏర్పాటు చేశాను. రైతులకు గిట్టుబాటుధర రావాలి.. వినియోగదారులకు తక్కువ ధరకే నాణ్యమైన ఉత్పత్తులు అందజేయాలనే ఒక మంచి ఉద్దేశంతో ఏర్పాటు చేశాం. మేం తెచ్చిన రైతు బజార్ల వల్ల రైతులు లబ్ధి పొందారు, వినియోగదారులకు కూడా ఎంతో మేలు జరిగింది. కర్నూలు సి క్యాంప్ రైతు బజారును రూ.6 కోట్లతో ఆదర్శ రైతుబజారుగా అభివృద్ధి చేస్తాం. పక్కనే ఉన్న స్థలంలో అండర్ గ్రౌండ్ పార్కింగ్ సదుపాయం కల్పిస్తాం. రాష్ట్రంలో ఇప్పటి వరకు 125 రైతు బజారులు ఉన్నాయి. రాష్ట్రంలోని 175 అసెంబ్లీ నియోజకవర్గాల్లో రైతు బజార్లు ఏర్పాటు చేసే బాధ్యత కూటమి ప్రభుత్వం తీసుకుంటుంది. రైతు బజార్లకు సేంద్రియసాగులో పండించిన కూరగాయలు వచ్చేలా చూస్తాం.ప్రపంచం గర్వించేలా విశాఖలో యోగా డే నిర్వహిస్తాం.. ప్రధాని మోదీ కూడా వస్తున్నారు. యోగా డేను నెలరోజులపాటు నిర్వహిస్తాం. ప్రజలకు శిక్షణ ఇస్తాం. ప్రతి ఒక్కరూ రోజుకు అరగంట యోగా చేయాలని కోరారు. ఆఫ్‌లైన్, ఆన్‌లైన్‌లో యోగా శిక్షణ ఇస్తామని, నెట్ జీరో వేస్ట్ కోసం ప్రజలంతా ఆలోచించాలన్నారు. ప్రపంచంలో ఏ వస్తువూ వృథా కాదు.. అన్నీ ఏదో ఒక రూపంలో ఉపయోగపడతాయన్నారు.

తడిచెత్త, పొడి చెత్తను వేరు చేయాలి. అక్టోబరు 2 నాటికి రాష్ట్రంలో ఎక్కడా చెత్త లేకుండా చూడాలని ఆదేశించా. చెత్త నుంచి విద్యుదుత్పత్తి చేస్తున్నాం.. రెండు ప్రాజెక్టులు పనిచేస్తున్నాయన్నారు. రాజమహేంద్రవరం, విజయవాడ, నెల్లూరు, కడపలోనూ ప్రాజెక్టులు ఏర్పాటు చేస్తున్నాం. డ్వాక్రా, మెప్మా మహిళలు పారిశ్రామికవేత్తలుగా మారుతున్నారు. గ్రామాల్లో చెత్తను ఎరువుగా మార్చే కేంద్రాలు ఏర్పాటు చేస్తున్నాం. చెత్తను వేరు చేసి రీసైక్లింగ్‌కు పంపిస్తే.. వాటిని మళ్లీ వాడతారు. జపాన్‌లో ఎక్కడా రోడ్ల మీద కాగితం కనిపించదు.. అదీ సామాజిక బాధ్యత. ఆ దేశంలో రోడ్డుపై పేపర్ కనిపిస్తే ఇంటికి తీసుకెళ్లి చెత్తబుట్టలో వేస్తారు. మన రాష్ట్రంలో కూడా ప్రజల్లో చైతన్యం రావాలి" అని చంద్రబాబు అన్నారు. రాష్ట్ర మంత్రులు నారాయణ, ఎన్ఎండీ ఫరూఖ్, స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ ఛైర్మన్ పట్టాభి, జిల్లా కలెక్టర్ తదితరులు పాల్గొన్నారు.

## గడువులోగా ఇళ్ల నిర్మాణం పూర్తి

మొదటి పేజీ తరువాయి

**కూటమి ప్రభుత్వం వచ్చిన అనంతరం నిర్దేశించిన 3 లక్షల ఇళ్ల నిర్మాణాలను వెంటనే పూర్తి చేసి లబ్ధిదారులకు ఇంటి తాళాలు అందించాలని సూచించారు. విజయవాడలోని గృహ నిర్మాణ సంస్థ ప్రధాన కార్యాలయంలో శనివారం అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. జిల్లా అధికారులు నిత్యం లేఅవుట్లలో ఉండి లబ్ధిదారులతో నిర్మాణాలను పూర్తి చేయించడానికి చర్యలు తీసుకోవాలన్నారు. నిర్మాణాల నాణ్యతను నిరంతరం పర్యవేక్షించాలని, అవసరమైన ఇసుక, సిమెంట్ లబ్ధిదారులకు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలన్నారు. లేఅవుట్‌లలో రహదారులు, విద్యుత్, తాగునీరు వంటి మౌలిక సదుపాయాలు కల్పించాలని సూచించారు. సమావేశానికి హాజరైన అన్ని జిల్లాల గృహ నిర్మాణశాఖ అధికారులతో మాట్లాడి ఇళ్ల నిర్మాణాల పురోగతిని తెలుసుకున్నారు. ఈ సందర్భంగా గృహ నిర్మాణశాఖ ఎమ్‌డి శివప్రసాద్ రాష్ట్రంలో ఇళ్ల నిర్మాణాల తీరును పవర్ పాయింట్ ప్రెజెంటేషన్‌తో మంత్రికి వివరించారు. ఈ సమావేశంలో సిఇ వేణుగోపాల్, సూపరింటెండెంట్ జయరామాచారి, జిఎం అన్నపూర్ణ తదితరులు పాల్గన్నారు.**

# మహిళలే దేశానికి ఆదర్శం

ఈ నెల 21న ఇందిరా మహిళ స్టాళ్లను మిస్ వరల్డ్ కంటెస్టెంట్లు సందర్శిస్తారు. సెర్ప్ సభ్యుల సంఖ్యను కోటి మందికి చేర్చాలి. కార్పొరేట్ కంపెనీలకు డబ్బులు ఇస్తే తీసుకొని పలువురు దేశం విడిచి పారిపోతున్నారు. మహిళలకు ఇచ్చే ప్రతి రూపాయి వడ్డీతో సహా చెల్లిస్తున్నారని రేవంత్‌రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఏర్పాటు- చేసిన స్టాళ్లను పరిశీలించారు.

మహిళలే దేశానికి ఆదర్శం అని అన్నారు. మహిళలు కోటీశ్వరులు కావాలని, మహిళలకు అండగా నిలబడతానని, ఆర్థికంగా ఎదగండని రేవంత్ రెడ్డి సూచించారు. మహిళలు ఆర్థిక శిక్షణ పాటిస్తున్నారని,




ఆడబిడ్డలను ప్రోత్సహించాలనేదే తమ ప్రభుత్వ లక్ష్యం అని అన్నారు.

ఆడబిడ్డలు వ్యాపారంలో నిలదొక్కుకుంటే.. కుటుంబాలు ఆర్థికంగా బాగుంటాయని పేర్కొన్నారు. రాష్ట్రంలో కోటి మంది మహిళలకు ఒక యూనిక్ ఐడి కార్డు ఇస్తామని,

మహిళల ఆరోగ్యం నుంచి సంపాదన వివరాలన్నీ తెలిపేలా యూనిక్ ఐడి కార్డు లభిస్తుందని రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు.

# ప్రధాని విశాఖ పర్యటనకు మంత్రుల కమిటీ

మంత్రుల కమిటీలో సభ్యులుగా విద్యా శాఖ మంత్రి నారా లోకేష్, వైద్య ఆరోగ్య శాఖ మంత్రి వై.సత్యకుమార్ యాదవ్, హెూం మంత్రి వంగలపూడి అనిత, సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డొలా శ్రీ బాల వీరాంజనేయస్వామి, పర్యాటక శాఖ మంత్రి కందుల దుర్గేష్‌లు ఉన్నారు. మంత్రుల కమిటీకి ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ఎం.టి కృష్ణబాబు కన్వీనర్‌గా వ్యవహరిస్తారని ఉత్తర్వుల్లో పేర్కొన్నారు.

## ఒడిశాలో పిడుగుపాటుకు తొమ్మిది మంది మృతి

మృతుల్లో ఆరుగురు మహిళలు ఉన్నారు. కోరాపుట్ జిల్లాలో ముగ్గురు, జాజ్‌పూర్, గంజాం జిల్లాల్లో ఇద్దరు చొప్పున, దెంకనల్, గజపతి జిల్లాల్లో ఒక్కొక్కరు చొప్పున మరణించినట్లు అధికారులు తెలిపారు. కోరాపుట్ జిల్లాలోని లక్ష్మీపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో పరిడిగూడ గ్రామంలో పిడుగుపాటు వల్ల ముగ్గురు మహిళలు ప్రాణాలు కోల్పోయినట్లు అధికారులు పేర్కొన్నారు.

## మోడీ ప్రభుత్వానికి నిజాయితీ లేదు : జైరాం రమేశ్

ఎందుకంటే.. కాంగ్రెస్ పార్టీ నుంచి విదేశాలకు పంపేందుకు ఆ పార్టీ పంపిన ఎంపీల జాబితాలో శశిథరూర్ పేరు లేదు. అయినప్పటికీ మోడీ ప్రభుత్వం కాంగ్రెస్ నుంచి శశిథరూర్‌ను పంపనున్నట్లు ప్రకటించింది. దీనిపై కాంగ్రెస్ స్పందించింది. మోడీ ప్రభుత్వానికి నిజాయితీ లేదని ఆరోపించింది. తాజాగా ఈ వ్యవహారంపై కాంగ్రెస్ రాజ్యసభ ఎంపి జైరాం రమేష్ మీడియాతో మాట్లాడుతూ.. 'విదేశీ ప్రతినిధి బృందాలకు కాంగ్రెస్ పార్టీ నాలుగు పేర్లనే కేంద్ర ప్రభుత్వానికి సమర్పించింది. అయితే శనివారం కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన పేర్లను చూసి మేము ఆశ్చర్యపోయాము. వారు అడిగింది నాలుగుపేర్లు. మేము ఇచ్చింది నాలుగుపేర్లు. ఆ పేర్లలో శశిథరూర్ పేరు లేదు. అలాంటిది అతని పేరుని ప్రభుత్వం వెల్లడించడం చూస్తే.. మోడీ ప్రభుత్వానికి నిజాయితీ లేదని స్పష్టమవుతోంది' అని ఆయన అన్నారు.కాగా, విదేశాలకు పంపే బృందం కోసం పేర్లను పంపాలని కేంద్రమంత్రి కిరణ్ రిజిజు మే 16న కాంగ్రెస్‌ను కోరారు. ఆరోజునే రాహుల్‌గాంధీ కాంగ్రెస్ పార్టీ తరపున వెళ్లే నలుగురు ఎంపీల పేర్లను పంపారు. వారిలో కేంద్ర మాజీ మంత్రి ఆనంద్‌శర్మ, రాజ్యసభ ఎంపి డాక్టర్ సయ్యద్ నజీర్ హుస్సేన్, లోక్‌సభ ఎంపి రాజా బ్రార్, కాంగ్రెస్ నేత గౌరవ్ గొగొరులు ఉన్నారు. అయితే అనూహ్యంగా వీరెవరినీ కాకుండా.. కాంగ్రెస్ నుంచి శశిథరూర్‌ని విదేశాలకు పంపుతున్నట్లు కేంద్రం ప్రకటించడం గమనార్హం.

## ఎన్నికలకు ఏర్పాట్లు చేసుకోండి

తాడేపల్లిలోని వైసిపి కార్యాలయం నుంచి ఆయన టెలీ కాన్ఫరెన్స్‌లో అన్ని జిల్లాల పార్టీ అధ్యక్షులు, నియోజకవర్గ ఇన్‌ఛార్జులతో శనివారం మాట్లాడారు. సోమవారం స్థానిక సంస్థల ఎన్నికలకు ఏర్పాట్లు చేసుకోవాలని, పేపర్స్ సిద్ధంగా ఉంచుకోవాలని తెలిపారు. స్థానిక పరిస్థితులపై సూచనలు, సలహాలపై రీజనల్ కో-ఆర్డినేటర్లతో సమన్వయం చేసుకోవాలన్నారు. న్యాయపరమైన అంశాలపై ముందే నిపుణులతో మాట్లాడాలని చెప్పారు. అనంతరం పార్లమెంటు నియోజకవర్గ పరిశీలకులతోనూ మాట్లాడారు. అందరూ వారికి అప్పగించిన నియోజకవర్గాల్లో క్షేత్రస్థాయి కార్యక్రమాలు మొదలుపెట్టాలని పార్లమెంటు నియోజకవర్గంలోని ఏడు నియోజకవర్గాల్లో గెలుపే లక్ష్యంగా పనిచేయాలని పేర్కొన్నారు. ఈ క్రమంలో ఎక్కడైనా పార్టీ పరమైన ఇబ్బందులు ఉంటే రీజనల్ కో-ఆర్డినేటర్లతో చర్చించాలని తెలిపారు. మే నెలాఖరు నాటికి పార్టీలో అన్ని స్థాయిల్లో కమిటీలు పూర్తి చేయాలన్నారు.

## అరెస్టుల వెనక కుట్ర కోణం

రాజకీయ నాయకుల అరెస్టులే కాకుండా ఐపీఎస్ అధికారులపై కూడా అక్రమ కేసులు నమోదు చేసి, అరెస్టులు చేస్తున్నారని మండిపడ్డారు.. వైఎస్ జగన్ హయాంలో పని చేశారని ధనుంజయ్‌రెడ్డి, కృష్ణమోహన్ రెడ్డిని అరెస్ట్ చేశారన్న ఆయన.. చంద్రబాబుకు నీచపు రాజకీయాలు కొత్త ఏమీ కాదు. గతంలో కాంగ్రెస్ పార్టీతో జతకట్టి జగన్ ను అక్రమ కేసులతో జైలులో పెట్టి ఇబ్బంది పెట్టారు. ఇలాంటి అక్రమ కేసులకు భయపడేది లేదు. న్యాయస్థానాల ద్వారా పోరాటం చేస్తాం అన్నారు.. ఏపీ స్కిల్ స్కాంలో చంద్రబాబు జైలుకు వెళ్లాడనే కోపంతో వైసీపీ నేతలను, వైసీపీ హయాంలో పని చేసిన ఐఏఎస్, ఐపీఎస్ అధికారులపై అక్రమ కేసులు పెట్టి, జైలుకు పంపిస్తున్నారని ఆరోపించారు అంబటి రాంబాబు.. పులి మీద చంద్రబాబు, నారా లోకేష్ స్వారీ చేస్తున్నారు.. ఆ స్వారీ చేయటం ఆపగానే ఆ పులి ఇద్దరిని మింగేస్తుందని వ్యాఖ్యానించారు.. అమ్మ ఒడి వంటి పథకాలను ప్రజలు అడగకుండా చంద్రబాబు డైవర్షన్ రాజకీయాలు చేస్తున్నాడు.. అందుకే ఈ అక్రమ అరెస్టులు అంటూ ఆరోపణలు గుప్పించారు.

## పోలవరం ఎత్తు 45.7 మీటర్ల ప్రకారమే ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీ అమలు

ఈ మేరకు పిసిసి అధ్యక్షులు వైఎస్ షర్మిల శనివారం ఒక ప్రకటన విడుదల చేశారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు తమ స్వార్థ రాజకీయాలను పక్కనపెట్టి పోలవరం ప్రయోజనాలను కాపాడాలని కోరారు. ఈ విషయంలో కేంద్రానిది సవతి తల్లి ప్రేమగా పేర్కొన్నారు. ప్రాజెక్టును ఉద్ధరిస్తున్నామని చెబుతున్నవన్నీ పచ్చి అబద్ధాలన్నారు. ప్రాజెక్టు నీటి నిల్వ సామర్థ్యాన్ని తగ్గించి విధ్వంసం చేశారని విమర్శించారు. నీటి నిల్వ సామర్థ్యం 119.4 టిఎంసిలకు కుదించి బహుళార్ధ సాధక ప్రాజెక్టును కాస్త బ్యారేజీగా మార్చారని ఆరోపించారు. ఆర్‌అండ్‌ఆర్ ప్యాకేజీని ఎగ్గొట్టేందుకు ఈ చర్యకు పాల్పడ్డారన్నారు. కేవలం రూ.22 వేల కోట్లు మిగులు కోసం రాష్ట్ర ప్రయోజనాలను బిజెపి ఘోరంగా దెబ్బతీసిందని అన్నారు. 41.15 మీటర్ల ఎత్తులో నీటిని నిల్వ చేస్తే కుడి, ఎడమ కాలువలకు నీరు పారదనే నిపుణుల హెచ్చరికలు బేఖాతర్ చేస్తున్నారని అన్నారు. ఎత్తు తగ్గింపులో ప్రాజెక్టుకు తీవ్ర నష్టం జరుగుతుంటే కూటమి ప్రభుత్వానికి రాష్ట్ర ప్రయోజనాల కంటే మోడీ ప్రయోజనాలే మిన్నగా మారాయన్నారు. ప్రాజెక్టు నిర్మాణంలో ఫేజ్-1, 2 వద్దని, డిపిఆర్ ప్రకారం 45.7 మీటర్ల ఎత్తుకు ప్రాజెక్టు నిర్మాణం చేపట్టాలని, పోలవరంపై ఈ నెల 28న సమీక్ష చేయనున్న ప్రధాని మోడీకి డిమాండ్ చేస్తున్నట్లు పేర్కొన్నారు.

## కాల్వల నిర్వహణను పట్టించుకోని వైకాపా: నిమ్మల

పశ్చిమగోదావరి జిల్లా పాలకొల్లులో పలు అభివృద్ధి పనులకు ఆయన శంకుస్థాపన చేశారు. పంట కాల్వలు, డ్రెయిన్ల మరమ్మతులకు కూటమి ప్రభుత్వం రూ.344 కోట్లు కేటాయించినట్లు- చెప్పారు. కాల్వల నుంచి మట్టి, తూడు, గుర్రపుడెక్క తొలగింపు పనులు చేపట్టామని, ఈ నెలాఖరులోగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించినట్లు- తెలిపారు. కాల్వల వెంబడి గ్రావెల్ రోడ్లు, కాంక్రీట్ గోడలు నిర్మిస్తున్నట్లు చెప్పారు. కూటమి ప్రభుత్వం ఎప్పుడూ రైతుల గురించే ఆలోచిస్తుందని అన్నారు. రైతుల సంక్షేమానికి కట్టుబడి ఉన్నామని అన్నారు.

సూర్య
విజయవాడ
ఆదివారం 18
మే 2025



# బద్వేల్ పట్టణంలో స్వర్ణాంధ్ర- స్వచ్ఛ ఆంధ్ర

సూర్య - పోరుమామిళ్ల

ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వ జిల్లా కలెక్టర్ వారి ఆదేశాల మేరకు స్వర్ణాంధ్ర -స్వచ్ఛంధ్ర కార్యక్రమం ప్రతి నెల మూడవ శనివారం నిర్వహించడం జరుగుతుంది. అందులో భాగంగా బద్వేల్ మున్సిపాలిటీలో రెవెన్యూ అధికారి చంద్రమోహన్, బద్వేల్ మున్సిపల్ కమీషనర్ నరసింహా రెడ్డి.పట్టణ సర్కిల్ ఇన్స్పెక్టర్ రాజగోపాల్, ఎక్సైజ్ ఇన్స్పెక్టర్ సీతారామిరెడ్డి, ఆర్టీసీ డిపో మేనేజర్ నిరంజన్,సబ్ ఇన్స్పెక్టర్ సత్యనారాయణ,మున్సిపల్ సిబ్బంది, ఆర్టీసీ సిబ్బంది స్వచ్ఛంధ్ర - స్వర్ణాంధ్ర కార్యక్రమంలో పాల్గొని ర్యాలీ నిర్వహించారు.వేడి ప్రభావాలను తగ్గించడానికి. ప్రజలలో అవగాహన కొరకు మరియు పట్టణ స్థితిస్థాపకతను మెరుగుపరచడానికి తదితర అంశాలపై అవగాహన కల్పించారు. వేడి వలన కలిగే నష్టాల గురించి ముందస్తు హెచ్చరిక వ్యవస్థలను రూపొందించడం బహిరంగ ప్రదేశాల్లో నీటి పంపిణీ కార్యక్రమాలు నీటి ఏటీఎంలు ఏర్పాటు.పట్టణ అడవులు, పచ్చని ప్రదేశాలు - చల్లని కాలిబాటలు రూఫ్ టాప్ గార్డెనింగ్ ద్వారా కూల్ రూఫ్‌లను ప్రోత్సహించడం షేడ్ నెట్స్ ట్రాఫిక్ జంక్షన్ల వద్ద ఏర్పాటు చేయడం.బలహీనమైన వయస్సు సమూహాల కోసం ప్రత్యేక ప్రచారాలు చేయడం పునరుత్పాదక శక్తి, హరిత భవనాలను ప్రోత్సహించడం జరిగింది.అనంతరం బస్ స్టాండ్ పరిసరాలలో శ్రమదానం చేశారు.

# వేంపల్లె పారిశుధ్యం పై దృష్టి పెట్టండి.ప్రజలను రోగాల బారి నుండి కాపాడండి

## - డాక్టర్ నర్రెడ్డి తులసి రెడ్డి, ధ్రువ కుమార్ రెడ్డి

సూర్య - వేంపల్లి

వేంపల్లి మేజర్ గ్రామ పంచాయతీ పారిశుధ్యం పై దృష్టి పెట్టండి,ప్రజలను రోగాల బారి నుండి కాపాడండి అని రాజ్య సభ మాజీ సభ్యులు, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ముఖ్య అధికార ప్రతినిధి డాక్టర్ ఎన్ తులసి రెడ్డి,పులివెందుల అసెంబ్లీ నియోజక వర్గ కాంగ్రెస్ పార్టీ సమన్వయ కర్త ధ్రువ కుమార్ రెడ్డి వేంపల్లి గ్రామ పంచాయతీ పాలక మండలికీ, పంచాయితీ రాజ్ అధికారులకు,పంచాయితీరాజ్ శాఖ మంత్రి పవన్ కళ్యాణ కు,ముఖ్య మంత్రి కి విజ్ఞప్తి చేశారు. పులివెందుల నియోజకవర్గం లో వున్న వేంపల్లి గ్రామ పంచాయతీ మేజర్ పంచాయితీ.దాదాపు 50 వేల జనాభా వుంటుంది.గత కొంత కాలంగా వేంపల్లి లో పారిశుధ్యం పడకేసింది.అధ్వాన్నంగా తయారైంది. కాంట్రాక్టు పారిశుధ్య సిబ్బంది 78 మంది వున్నారు.వీరికి 5 నెలలుగా జీతాలు యివ్వడం లేదు.అందువల్ల పారిశుధ్య సిబ్బంది తమ విధులు సక్రమంగా నిర్వర్తించడం లేదు. జీతాలు యివ్వని కారణంగా పంచాయితీ పాలక మండలి కీ,అధికారులకు పారిశుధ్యసిబ్బంధి చేత విధులు నిర్వహింపచేసే నైతిక అర్హత కోల్పోయారు. మలేరియా,డెంగ్యూ, అతిసార,టైఫాయిడ్ తదితర అంటు వ్యాధులు విజృంభించాయి. పంచాయితీకి ప్రధాన ఆదాయ వనరు మార్కెట్ టెండర్.మార్చి 31 కి టెండర్ గడువు ముగిసింది.మళ్ళీ టెండర్ వేయలేదు. అపరిశుభ్ర వాతావరణంలో దుమ్ము,దూలి తో మార్కెట్ ప్రాంతం వుంది.రు1.40 కోట్ల తో నిర్మించిన రైతు బజార్ శాఖల మధ్య సమన్వయం లేక ప్రారంభానికి నోచుకోలేదు. సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకు పోయి పరిష్కరించాలన్న ఉద్దేశంతో శ నివారం కాంగ్రెస్ నాయకులు స్వచ్ఛంద పారిశుధ్య కార్యక్రమం చేపట్టారు.పార,పరక చేత పట్టారు. గతం లో ఎప్పుడూ ఇంత అద్వాన్నంగా లేదని తులసి రెడ్డి అన్నారు. ముఖ్య మంత్రి చంద్ర



బాబు,పంచాయితీ రాజ్ శాఖ మంత్రి పవన్ కళ్యాణ్ స్వచ్చాంధ్ర,స్వర్ణాంధ్ర అని గొప్పలు చెప్పడమే తప్ప ఆచరణలో శూన్యం అని ధ్వజమెత్తారు.వెంటనే కాంట్రాక్ట్ పారిశుధ్య సిబ్బంది కి జీతాలు చెల్లించాలని,వారి చేత విధులు సక్రమంగా నిర్వర్తింప చేయాలని తులసి రెడ్డి,ధ్రువ కుమార్ రెడ్డి ప్రభుత్వానికి సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షుడు డాక్టర్ సుబ్రమణ్యం,వేంపల్లి మండల శాఖ అధ్యక్షుడు రామ కృష్ణ,చక్రాయపేట మండల శాఖ అధ్యక్షుడు రామాంజనేయ రెడ్డి,వేముల మండల శాఖ అధ్యక్షుడు వెంకటేష్, పెండ్లి మర్రి మండల శాఖ అధ్యక్షుడు మహబూబ్ బాషా, అమర్ నాథ్ రెడ్డి,ఉత్తన్న,బద్రి,వేమయ్య,వేమా రాజా, నాగరాజు, రమణ, వినయ్,రవి,సాయి, తదితరులు పాల్గొన్నారు.

# కమిటీ కి వ్యతిరేకంగా కోర్టుకు వెళ్లారు...

- కన్య కాపరామేశ్వరి ఆలయము ఎదుట దీక్ష చేపట్టడం సమాజానికి విరుద్ధం
- కక్ష సాధింపులు ఏమీ లేవు... కమిటీ ని ధిక్కరించారు
- అమ్మవారి శాలలో నియంత పాలన ఏమీ లేదు - ఆర్యవైశ్య సంఘం

సూర్య - పోరుమామిళ్ల



పట్టణంలోని అమ్మవారి శాలలో నియంత పాలన వ్యవహరిస్తున్నారని. తప్పులు అడిగితే కక్ష సాధింపులతో బహిష్కరణ చేస్తున్నారని గోర్ల మందల సత్యనారాయణ కన్యకాపర మేశ్వరి ఆలయం ఎదుట నిరసన దీక్ష చేపట్టిన విషయం పాఠకులకు విధితమే. ఈ నేపథ్యంలో శుక్రవారం అమ్మవారి శాలలో ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఆర్యవైశ్య సంఘం ప్రెసిడెంట్ విశ్వనాథ ప్రసాద్. సెక్రెటరీ యాదాల సుబ్రమణ్యం క్యాషియర్ మిట్ట సుధాకర్‌లు మాట్లాడుతూ గొర్ల మందల సత్యనారాయణ అమ్మవారి శాల దగ్గర దీక్ష చేపట్టడం సరైన పద్ధతి కాదని వారు ఖండించారు. అమ్మవారి శాల దేవస్థానం అభివృద్ధి చెందడం తప్ప అని వారు ప్రశ్నించారు. జనవరి 22వ తేదీన సర్వసభ సమావేశాన్ని జరగనివ్వకుండా అడ్డంకులు చేశారని వారు ఆరోపించారు. ప్రతి ఇంటికి లక్ష రూపాయలు అమ్మవారికి ఇవ్వాలని చెప్పడము మా కమిటీకి ఎటువంటి సంబంధం లేదన్నారు. సర్వసభ్య సమావేశంలో కమిటీకి వ్యతిరేకంగా గణేష్ అనే వ్యక్తి గొడవ కు దిగితే వారికి సత్యనారాయణ మద్దతు పలికారని వారు ఆరోపించారు. అమ్మవారి అభివృద్ధికి విషయంలో ప్రతిసారి ఇబ్బందులు పెడుతున్నారని వారుఆరోపించారు.అదేవిధంగా కమిటీ కి తెలియకుండా సభ్యులతో కలిసి మినిట్ కు సంబంధించిన పేపర్ ను తీసుకువెళ్లి కోర్టులో వేశారని. కమిటి వారిపై కూడా కేసు పెట్టారని వారు ఆరోపించారు దీనికి మన స్థానానికి గురైన సత్యనారాయణ ఆత్మహత్య యత్నాని పాలపడ్డాడని ఈ విషయంలో కమిటీకి ఎటువంటి సంబంధం లేదని వారుతెలిపారు. ఇప్పటికైనా గొర్ల మందల సత్యనారాయణ అమ్మవారి దగ్గర తప్పులు ఒప్పుకొని మినిట్ బుక్ లో సంతకం చేస్తే యధా ప్రకారం అమ్మవారి పూజలు జరిగేందుకు కమిటీ తీర్మానిస్తుందని వారు పేర్కొన్నారు.

## పారిశుధ్యం పై ప్రతిజ్ఞ చేసిన అధికారులు

సూర్య - సుండుపల్లి



మండల కేంద్రం లోని పురవీధులలో అధికారులు పారిశుధ్యం పనులు చేపట్టడంతో పాటు పరిసరాల శుభ్రత పై తీసుకోవాల్సిన చర్యల గురించి పంచాయతీ సిబ్బందికి సూచించారు. శనివారం ఉదయం అధికారులు వినాయక నగర్, బస్ స్టాండ్, పలు వీధుల్లో పర్యటించి పరిశుభ్రత పాటించాలని, చెత్తాచెదారాన్ని చెత్త బండ్లలో మాత్రమే వేయాలని తెలియజేశారు. అలాగే బస్ షెల్టర్ వద్ద ఏర్పాటుచేసిన చలివేంద్రాన్ని వారు పరిశీలించారు. అనంతరం అధికారులు ప్రజా ప్రతినిధులు కలిసి బస్టాండ్ లో స్వర్ణ ఆంధ్ర - స్వచ్ఛభారత్ అంటూ నినాదాలు చేసి ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో ఆర్డబ్ల్యూఎస్ డీఈ శ్రీనివాసులు డిప్యూటీ ఎంపీడీవో సురేష్ బాబు ఏవో మహబూబ్ బాషా కార్యదర్శులు రామచంద్ర రామ్మోహన్ పవన్ బిజెపి నాయకులు జగదీష్ స్వామి తెలుగుదేశం నాయకుడు శివరాం నాయుడు సురేష్ నాయుడు జనసేన పార్టీ నాయకులు రామ శ్రీనివాసులు ఒంటేరు రాజా చెన్నం శెట్టి వెంకటరమణ పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

## మొక్కలు నాటి పర్యావరణాన్ని కాపాడుదాం...

### - జిల్లా ఎస్పీ ఇ.జి అశోక్ కుమార్

సూర్య - కడప క్రైం



రాష్ట్ర ప్రభుత్వం ప్రతీ మూడవ శనివారం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన స్వర్ణాంధ్ర-స్వచ్చాంధ్ర కార్యక్రమాన్ని శనివారం జిల్లా పోలీస్ హెడ్ క్వార్టర్స్ లోని పోలీస్ సంక్షేమ ఆస్పత్రి ఆవరణలో నిర్వహించారు. ముఖ్య అతిధిగా హాజరైన జిల్లా ఎస్.పి ఇ.జి అశోక్ కుమార్ మొక్కను నాటారు. భూమిపై కాలుష్యాన్ని తగ్గించేందుకు, ప్రాణవాయువు శాతాన్ని పెంచేందుకు, వర్షాలు పడేందుకు చెట్లు ఎంతగానో ఉపయోగపడ తాయని ఎస్పీ పేర్కొన్నారు. పర్యావరణాన్ని పరిరక్షించడం సామాజిక బాధ్యతగా భావించి అందరూ సమష్టిగా కృషి చేయాలని, సమాజ అభివృద్ధికి ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని జిల్లా ఎస్పి పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పి కె.ప్రకాష్ బాబు , ఆర్.ఐ లు టైటస్, వీరేష్, శ్రీశైల రెడ్డి, యూనిట్ డాక్టర్ మేరీ సుజాత, ఆర్.ఎస్.ఐ వెంకటేశ్వర్లు, పోలీస్ అధికారుల సంఘం జిల్లా అధ్యక్షుడు దూలం సురేష్, తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధ్యాయుల సమస్యలపై నిర్లక్ష్యం తగదు

సూర్య - కడప రూరల్

విద్యారంగ ఉపాధ్యాయుల సమస్యలపై నిర్లక్ష్యం తగదని ఆర్జేయూపీ రాష్ట్ర అధ్యక్షుడు డా.గునిశెట్టి శ్రీనివాసులు అన్నారు. స్థానిక యూటిఫ్ భవన్ లో జరిగిన ఉపాధ్యాయ సంఘాల ఐక్య వేదిక సమన్వయ సమావేశంలో ఆర్జేయూపీ పక్షాన ఆయన ఎంతో మాట్లాడుతూ ఉపాధ్యాయ సంఘాల విజ్ఞప్తులు పరిగణలోకి తీసుకోకుండా రాష్ట్ర విద్యాశాఖ ఉన్నతాధికారులు విద్యారంగ తిరోగమనం దిశగా చర్యలు తీసుకొంటూ, ఉపాధ్యాయులను అయోమయంలోకి నెట్టడం సబబు కాదన్నారు. ఎక్కడ సమస్యలు అక్కడే అన్న రీతిలో ఉన్నాయని, రేషనలైజేషన్ పేరుతో ఉపాధ్యాయుల పోస్టులను కుదించారన్నారు. 117 జీవోకు ప్రత్యామ్నాయం అనే పేరుతో 9 రకాల బడులను రూపొందించడం తీవ్ర అయోమయంనకు గురి చేస్తోందన్నారు. ఇప్పటికైనా తగు దిద్దుబాటు చర్యలు చేపట్టాలని అన్నారు. సమావేశంలో వివిధ సంఘాల నాయకులు పాల్గొన్నారు. ఉపాధ్యాయ సంఘాల ఐక్యవేదిక ఆధ్వర్యంలో జరగబోయే ధర్నా కార్యక్రమంను ఉపాధ్యాయులందరూ పాల్గొని విజయవంతం చేయాలని అధికార ప్రతినిధి ముత్తోజు వీరబ్రహ్మం, అధ్యక్షులు గునిశెట్టి శ్రీనివాసులు, ప్రధాన కార్యదర్శి షరీఫ్, గౌరవాధ్యక్షులు గోపాల్ లు ఒక సంయుక్త ప్రకటనలో కోరారు.



# పోరుమామిళ్ల పట్టణంలో ట్రాఫిక్ జామ్

## - ఇబ్బందులు పడుతున్న వాహనాదారులు, ప్రజలు - పట్టించుకోని పోలీసులు

సూర్య - మండల



కేంద్రమైన పోరుమామిళ్ల పట్టణంలో ని ఆర్టిసి బస్టాండు దగ్గర ట్రాఫిక్ జామ్ కావడంతో ఒకవైపున వాహనా దారులు. మరోవైపున ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. మైదుకూరు వయా అమరావతికి వెళ్లే హైవే ప్రధాన రహదారి కావడంతో ఆర్టీసీ బస్సులే కాక ప్రైవేటు బస్సులు. లారీలు తదితర వాహనాలు రద్దీగా వస్తుంటాయి. దీంతో ఆర్టీసీ బస్టాండ్ దగ్గర వాహనాల తో ట్రాఫిక్ జామ్ అవుతున్నాయి. బస్టాండ్ సమీపంలో పోలీసులు లేకపోవడంతో నే ట్రాఫిక్ జామ్ అవుతుందని. అందువల్ల ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని ప్రజల ఆరోపిస్తున్నారు. కాశి నాయన. కలసపాడు. బి కోడూరు మండలాలకు సంబంధించిన గ్రామీణ ప్రాంతాల నుండి వాహనదారులు. ప్రజలు తదితర అవసరాల నిమిత్తం పోరుమామిళ్ల పట్టణానికి వస్తుంటారు. దీంతో వాహనా దారులు వారి ఇష్టానుసారంగా తిరుగుతుంటారు. బస్టాండ్ దగ్గర ట్రాఫిక్ పోలీసులు అందుబాటులో లేకపోవడంతో ట్రాఫిక్ వల్ల సమయానకూలంగా ప్రయాణకులు తమ గమ్యానికి చేరలేకపోతున్నారని. అందువల్ల అవస్థలు పడుతున్నారని ప్రజలు ఆరోపిస్తున్నారు. ఏది ఏమైనా ఆర్టీసీ బస్టాండ్ దగ్గర ట్రాఫిక్ పోలీసుల ను ఏర్పాటుచేసి ప్రయాణికులకు. ప్రజలకు ఇబ్బందులు లేకుండా చూడవలసిన బాధ్యత ఎంతైనా ఉంది.

# ప్రజలు వడదెబ్బపై అప్రమత్తంగా ఉండాలి

## - మండల అభివృద్ధి అధికారి ఆర్. రమణారెడ్డి

సూర్య- పోరుమామిళ్ల



ఉపాధి పనులు ఇతర వ్యవసాయ పనులు వద్ద ఉండే కూలీలు వడదెబ్బ తగలకుండా అప్రమత్తంగా ఉండాలని మండల అభివృద్ధి ఆర్ రమణారెడ్డి పేర్కొన్నారు. శనివారం స్వచ్ఛ్ ఆంధ్ర స్వర్ణాంధ్రలో భాగంగా రంగసముద్రం పంచాయతీలో పలు కార్యక్రమాలు నిర్వహించారు. ముఖ్య అతిథులుగా పంచాయతీ సర్పంచ్ చిత్తా రవి ప్రకాష్ రెడ్డి. జడ్పిటిసి ముత్యాల ప్రసాద్.ఉప మండల అధ్యక్షులు సి భాష.చెన్ను రాజశేఖర్.తహసిల్దార్ చంద్రశేఖర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మండల అభివృద్ధి అధికారి ఆర్. రమణారెడ్డి మాట్లాడుతూ కూలీలు వడదెబ్బ తగలకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలను తీసుకోవాలన్నారు. ఎండ వేడి నుంచి రక్షణ పొందేందుకు తీసుకోవాల్సిన జాగ్రత్తలను స్లోగన్ రూపంలో పేర్కొంటూ ర్యాలీ నిర్వహించారు. పంచాయతీ పరిధిలో చలివేంద్రం ఏర్పాటు చేశారు. మండలంలోని అన్ని పంచాయతీల్లో స్వచ్ఛ ఆంధ్ర- స్వర్ణాంధ్ర కార్యక్రమం నిర్వహించారు. ఉపాధి కూలీలకి వడదెబ్బ.ఎండ వేడిమి తదితర అంశాలపై పంచాయతీ కార్యదర్శి. రాజీవ్ రెడ్డి ఉపాధి సిబ్బందికి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ చంద్రశేఖర్ రెడ్డి. పంచాయతీ కార్యదర్శి రాజీవ్ రెడ్డి.ఎంపీటీసీ కల్వకూరి రమణ. తదితర శాఖల అధికారులు. ప్రజా ప్రతినిధులు,తదితరులు పాల్గొన్నారు.

# విద్యారంగాన్ని తిరోగమనంలో తీసుకెళ్ళవద్దు!

## - కడప జిల్లా ఉపాధ్యాయ ఐక్య వేదిక కన్వీనర్ ఇలియాస్ బాషా!

సూర్య - కడప



విద్యారంగాన్ని తిరోగమనంలో తీసుకెళ్ళ వద్దని ప్రభుత్వానికి కడప జిల్లా ఉపాధ్యాయ సంఘాల ఐక్య వేదిక సూచించింది. శనివారం కడప నగరంలోని యు.టీ ఎఫ్ భవనంలో సమావేశం అయిన ఉపాధ్యాయ సంఘాల ప్రధాన భాద్యుల సమావేశం ఎస్.టి.యు.ఏపీ కడప జిల్లా అధ్యక్షుడు ఇలియాస్ బాషా అధ్యక్షతన జరిగింది.ఈ సమావేశంలో ఇలియాస్ బాషా మాట్లాడుతూ గత ఆరు నెలలుగా విద్యాశాఖ చర్చల పేరుతో ఉపాధ్యాయ సంఘాలను మభ్యపెట్టిందని చర్చించేది ఒకటి, అదేశాలు మరొకలా ఉన్నాయని పేర్కొన్నారు. 117 రద్దు చేయమన్నాము కానీ మరలా తరగతుల విలీనం కోరలేదని, ప్రభుత్వం ప్రకటించిన 9 రకాల పాఠశాలలు మాకు అంగీకారం కాదని అలాగే ఉన్నత పాఠశాలల్లో తరగతికి 40 మంది విద్యార్థుల చొప్పున ఉపాధ్యాయులను కేటాయించడం శాస్త్రీయత అని తరగతికి 53 మందిని అంగీకరించే ప్రసక్తే లేదని ఉపాధ్యాయ ఐక్యవేదిక కన్వీనర్ ఇలియాస్ బాషా పేర్కొన్నారు, తెలుగు మాధ్యమంతో సమాంతర మీడియంను కొనసాగించి రెండు మూడుసార్లు రేషన్లైజేషన్ కు గురి అయ్యే వారికి బదిలీలలో వారికి తగిన ప్రాధాన్యత ఇవ్వాలన్నారు, మోడల్ ప్రైమరీ లలో ఎస్.జి.టి లకు పదోన్నతులు కల్పించి పీఎస్. హెచ్.ఎం లుగా నియమించాలని 24 సంవత్సరాలు సర్వీసు ఉన్నా ఎస్.జి.టి లకు పదోన్నతి లేకపోవడంపై పాలకులు ఆలోచించాలని కోరారు. అధికారులతో ఇకపై చర్చించము అని పరిస్థితి అర్థం చేసుకుని విద్యాశాఖ మంత్రిగారు నేరుగా సమయం కేటాయించి సంఘాలతో చర్చించాలని డిమాండ్ చేశారు.ఈ సమావేశంలో వివిధ సంఘాల నాయకులు పి.మహేష్, (యు.టి.ఎఫ్) పి.ఖాదర్ బాషా,(ఏపీటీఎఫ్ 257), ఆర్.అబ్దుల్లా (ఏపీటీఎఫ్ 1938) వెంకటరామిరెడ్డి,(అపస్) ఎం.వి సుబ్బారెడ్డి, (ప్రధానోపాధ్యాయ సంఘం)సయ్యద్ ఇక్బాల్ (రూటా) ఎస్.రమణారెడ్డి, (వై.ఎస్.ఆర్ టి ఏ) జీ.శ్రీనివాసులు (ఆర్జేయుపి)ఎం.ప్రవీణ్ కుమార్, (ఎస్ ఏ పీ ఈ అసోసియేషన్), ఎం శివార్జున (ఎస్.సి ఎస్టి యు ఎస్), హరి కొండయ్య (బి.టి.ఏ) ఎస్ నజీర్ భాష (ఐటా),సి వి ప్రసాద్ (ఎపిటిఎఫ్ అమరావతి) రాష్ట్ర నాయకులు కే.సురేష్ బాబు, బి లక్ష్మీరాజా, కే.బాల గంగిరెడ్డి,జి తిరుపాల్, బి. రమణమూర్తి, గంగరాజు, అబ్దుల్ రజాక్, సిరాజుద్దీన్, మహబూబ్ బాషా తదితరులు పాల్గొన్నారు.

## 13 మంది తహసీల్దార్లకు షోకాజ్ నోటీసులు

సూర్య -కడప అర్బన్

అసైన్డ్ భూముల ఫ్రీ హోల్డ్ విషయంలో నిబంధనలు అతిక్రమించారని జిల్లాలోని 13 మంది తహసీల్దార్లకు షోకాజ్ నోటీసులు జారీ అయ్యాయి. గతంలో 20 ఏళ్ల కాలపరిమితితో అసైన్డ్ భూముల పై రైతులకు యాజమాన్య హక్కులు కల్పిస్తూ చట్ట సవరణలు చేసిన విషయం తెలిసిందే. అసైన్డ్ భూములను ఫ్రీ హోల్డ్ చేయడంలో అవకతవకలు చోటుచేసుకున్నాయనే ఆరోపణలు రావడంతో జిల్లా రెవెన్యూ యంత్రాంగం విచారించింది. అప్పట్లో ఆయా మండలాల్లో పనిచేసిన తహసీల్దార్లకు షోకాజ్ నోటీసులు జారీ చేసింది. అప్పట్లో తహసీల్దార్లుగా పనిచేసిన అనూరాధ (మైదుకూరు), వి.గంగయ్య (పోరుమామిళ్ల) మధుసూదన్ రెడ్డి (బద్వేల్), విజయకుమారి (వీఎన్‌పల్లె), లక్ష్మీనారాయణ (లింగాల), మహబూబ్ బాషా (సింహాద్రిపురం), గుర్రప్ప (జమ్మ లమడుగు), ఉదయభాస్కర్ రాజు (పెండ్లిమర్రి), సువర్ణ (బి.మఠం), సరస్వతి (కమలాపురం) రామచంద్రుడు (కాశినాయన), వెంకటసుబ్బయ్య (వేముల), శంకర్రావు (వల్లూరు) లు షోకాజ్ నోటీసులు అందుకున్న వారిలో ఉన్నారు. ప్రధానంగా మైదుకూరు, లింగాల, బి.మఠం, జమ్మలమడుగు మండలాల్లో భారీగా అవకతవకలు జరిగినట్లు తెలిసింది.

## స్వర్ణ ఆంధ్ర - స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమం



సూర్య - ముద్దనూరు

మేజర్ గ్రామపం చాయతీ నందు మూడవ శనివా రం స్వచ్ఛ ఆంధ్ర - స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలోభాగంగా బీట్ ధి హీట్ కార్యక్రమంపై మీటింగ్ నిర్వహించడం జరిగింది. గ్రామపంచాయతీ కార్యాలయము నుండి ముద్దనూరు పాత బస్టాండ్ వరకు ర్యాలీ నిర్వహించి మానవహారం ఏర్పాటు చేయబడినది. ఈ కార్యక్రమంలో మండల పరిషత్ అభివృద్ధి అధికారి అలవలపాటి ముకుంద రెడ్డి ,పంచాయతీ కార్యదర్శి నరసిం హులు, మండల విస్తరణాధికారి వీరభద్రుడు, ఉపాధి హామీ సిబ్బంది, పొదుపు సంఘాల మహిళలు, హరిత రాయబారులు పాల్గొన్నారు.

## ప్రశాంతంగా ముగిసిన వేలంపాట

సూర్య - ముద్దనూరు



మేజర్ గ్రామపంచాయతీ లోని 2025-2026ఆర్థిక సంవత్సరమునకు సంబంధించిన బస్టాండ్, జంతువధశాల వేలంపాట గత నాలుగు పర్యాయములు వాయిదా పడడం జరిగి మరల శనివారం గ్రామపంచాయతీ కార్యాలయం లో నిర్వహించారు. బస్టాండ్ వేలమునకు ఊసొల్ల కల్పన ఆరులక్షల అరవై వేల రూపాయలకు, జంతు వధశాల వేలమునకు ఊసొల్ల లక్ష్మీదేవి ఒక్క లక్ష యాభై ఆరు వేల రూపాయలకు హెచ్చు పాట దారులుగా ఉన్నందున వేలం హక్కులను ఇవ్వడమైనది అని పంచాయతీ కార్యదర్శి నరసింహులు తెలిపారు.

## వేంకటేశ్వర స్వామికి పూజలు

సూర్య - సుండుపల్లె



మండల పరిధిలోని ముదుంపాడు పంచాయతి ఆరోగ్య పురం ఎన్ జె ఆర్ కాలనీ లో వెలసిన వెంకటేశ్వర స్వామి ఆలయంలో వేంకటేశ్వర స్వామికి ఆలయ పూజారి అము నాయక్ అభిషేక పూజలు చేశారు. శనివారం ఉదయం ఆలయాన్ని శుద్ధి చేసి పంచామృతాలతో స్వామి వారి మూల విరాట్‌కు అభిషేకం చేశారు .అనంతరం తులసి, పూల మాలలతో స్వామివారిని అలంకరించి పూజలు చేసి నైవేద్యం సమర్పించి హారతి ఇచ్చారు. మొక్కుబడిలో భాగంగా పలువురు తలనీలాలు సమర్పించుకున్నారు ఆలయానికి వచ్చిన భక్తులకు గోత్ర నామాలతో అర్చనలు చేయించారు.స్వామి వారి దర్శనం అనంతరం భక్తులకు పూజారి తీర్థ ప్రసాదాలు పంపిణీ చేశారు.ఆలయం ఎదురుగా వున్న గరుత్మంతుని కి ,ఆలయ ప్రాంగణంలో ఉన్న ఆంజనేయ స్వామి కి పూజలు ప్రత్యేక పూజలు నిర్వహించారు.

## గంధమహోత్సవ గోడ పత్రికల ఆవిష్కరణ-గోడపత్రికలు ఆవిష్కరిస్తున్న దర్గా కమిటీ ప్రతినిధులు

సూర్య – గూడూరు టౌన్

తిరుపతి జిల్లా గూడూరు పట్టణంలో వెలసి యున్న హజరత్ సయ్యద్ హాషిం హుస్సేని ఔలియా వారి గంధమహోత్సవం సందర్భంగా శనివారం సాయంత్రం దర్గా ఆవరణంలో దర్గా కమిటీ అధ్యక్షులు షేక్ రియాజ్ అహ్మద్ ఆధ్వర్యంలో కమిటీ ప్రతి నిధులతో కలిసి గోడ పత్రికల ఆవిష్కరణ చేశారు. ఈ సందర్భంగా రియాజ్ అహ్మద్ మాట్లాడుతూ.. ప్రతి సంవత్సరం ఉర్దూ నెల బక్రీద్ మాసంలో హజ్రత్ సయ్యద్ హాషిమ్ హుస్సేనీ ఔలియా వారి గంద మహోత్సవం జరుగుతుందని ముందుగా ఈ నెల 28వ తేదీ బుధవారం సాయంత్రం ఏడు గంటలకు నిషాన్ జెండా కార్యక్రమం జరగనుందని 31వ తేదీ శనివారం రాత్రి తొమ్మిది గంటలకు చందన సేవ కార్యక్రమం ఉంటుందని ముఖ్యంగా జూన్ రెండో తేదీ సోమవారం గంధ మహోత్సవం జరగనుందని తెలియజేశారు. భక్తుల సౌకర్యార్థం దర్గా ఆవరణంలో నిషాన్, గంధ మహోత్సవం రోజున దర్గా ఆవరణంలో అన్నదాన కార్యక్రమము ఉంటుందని గంధ మహోత్సవ సందర్భంగా ప్రముఖ దర్గాల నుండి మత గురువులు పీఠాధిపతులు విచ్చేయనున్నారని ప్రత్యేక ప్రార్థనలు జరుగుతాయని తెలియజేశారు. కావున భక్తులందరూ కూడా నిషాన్, గంధ మహోత్సవ కార్యక్రమాలలో పాల్గొనాలని కోరారు. ఈ కార్యక్రమంలో దర్గా కమిటీ సభ్యులు మొహమ్మద్ మగ్దూమ్, షేక్ షానవాజ్, మెహమ్మద్ అన్వర్, యస్దాని, షేక్ షబ్బీర్, సైదు, గోల్డెన్ గౌస్, షాకీర్, అబ్దుల్లా తదితరులు పాల్గొన్నారు...



సూర్య

## సంపాదకీయం

# బ్రహ్మోస్‌తో చైనాలో వణుకు




**భారత** సైన్యం ఇటీవల ఆపరేషన్ సిందూర్‌లో భాగంగా పాకిస్థాన్, పాక్ ఆక్రమిత కశ్మీర్‌లోని ఉగ్ర స్థావరాలను ధ్వంసం చేసింది. తర్వాత పాకిస్థాన్ ప్రయోగించిన తుర్కియే డ్రోన్లు, చైనా లాంఛర్లను కూడా మన ఎస్–400 తునాతునకలు చేసింది. దీంతో పాకిస్థాన్ అమెరికాను శరణు కోరింది. ఇదే సమయంలో భారత సైనిక శక్తిని చూసిన డ్రాగన్ దేశం చైనా ఉలిక్కిపడింది. దీంతో మన సైనిక రహస్యాలు తెలుసుకునేందుకు దొడ్డిగారిన ప్రయత్నిస్తోంది. ఈ క్రమంలో భారత జలాల సమీపంలో చైనాకు చెందిన గూఢచారి నౌక 'డా యాంగ్ యీ హావ్' కదలికలు అనేక అనుమానాలకు తావిచ్చాయి. ఈ నౌక హైడ్రోగ్రాఫిక్ సర్వేల పేరుతో భారత నౌకాదళ కదలికలను, జలాంతర్గాముల రాకపోకలను నిశితంగా గమనిస్తోందని, చైనా–పాకిస్థాన్ రాజకీయ సహకారాన్ని సూచిస్తోందని ప్రభుత్వ వర్గాలు అభిప్రాయపడ్డాయి. ఈ నౌక కదలికలు భారత్‌కు సవాల్‌గా మారడమే కాకుండా, హిందూ మహాసముద్రంలో చైనా యొక్క వ్యూహాత్మక ఆసక్తులను కూడా బయటపెడుతున్నాయి. డా యాంగ్ యీ హావ్ ఒక భౌగోళిక, భౌతిక సర్వే నౌకగా చైనా పేర్కొన్నప్పటికీ, దీనిని భారత్‌తో సహా అనేక దేశాలు గూఢచార నౌకగా పరిగణిస్తున్నాయి. ఈ నౌక అధునాతన సెన్సర్లు, హైడ్రోగ్రాఫిక్ పరికరాలతో సముద్ర గర్భంలోని భౌగోళిక నిర్మాణాలను మ్యాప్ చేయగలదు, జలాంతర్గాముల కదలికలను గుర్తించగలదు. మిసైల్ పరీక్షల సమాచారాన్ని సేకరించగలదు. ఆపరేషన్ సిందూర్ సమయంలో ఈ నౌక భారత జలాల సమీపంలో మలక్కా జలసంధి నుండి శ్రీలంక దక్షిణం వైపు కదలడం గమనార్హం. ఈ కదలికలు భారత నౌకాదళం యొక్క ప్రతిస్పందన సామర్థ్యాన్ని, ఐఎన్ఎస్ విక్రాంత్ వంటి యుద్ధ నౌకల కదలికలను పసిగట్టే ప్రయత్నంగా భావిస్తున్నారు. చైనా బెల్ట్ అండ్ రోడ్ ఇనిషియేటివ్ లో భాగమైన చైనా–పాకిస్థాన్ ఎకనామిక్ కారిడార్ పాక్ ఆక్రమిత కశ్మీర్ మీదుగా నిర్మాణంలో ఉంది. ఈ ప్రాజెక్టుపై భారత్ తీవ్ర అభ్యంతరాలు వ్యక్తం చేస్తోంది. ఇది భారత సార్వభౌమత్వాన్ని ఉల్లంఘిస్తుందని భావిస్తోంది. సీపీఈసీ విజయవంతంగా అమలు కావాలంటే, పాకిస్థాన్‌లో రాజకీయ స్థిరత్వం, ఆర్థిక బలం అవసరం, ఇది చైనాకు కీలకం. డా యాంగ్ యీ హావ్ కదలికలు ఈ ప్రాజెక్టు భద్రత కోసం సమాచార సేకరణలో భాగంగా ఉండవచ్చని నిపుణులు అంచనా వేస్తున్నారు. ఈ నౌక సేకరించిన సమాచారం పాకిస్థాన్‌లోని జివానీ, గ్వాదర్ లేదా జిబౌటీ వంటి ప్రాంతాల్లో చైనా నిర్మించాలనుకుంటున్న సైనిక లాజిస్టిక్స్ బేస్‌కు ఉపయోగపడవచ్చు. ఆపరేషన్ సిందూర్ తర్వాత, భారత నౌకాదళం అరేబియా సముద్రం, హిందూ మహాసముద్రంలో అత్యంత అప్రమత్తంగా ఉంది. ఐఎన్ఎస్ విక్రాంత్, బ్రహ్మోస్ క్షిపణులతో సమాయత్తమైన యుద్ధ నౌకలు, జలాంతర్గాములు మోహరించబడ్డాయి. ఈ సందర్భంలో చైనా గూఢచారి నౌక కదలికలు భారత నౌకాదళ కమ్యూనికేషన్‌లను అడ్డుకోవడానికి, జలాంతర్గాముల రాకపోకలను ట్రాక్ చేయడానికి ఉపయోగపడవచ్చని ఆందోళనలు వ్యక్తమవుతున్నాయి. భారత నౌకాదళం ఈ కదలికలను నిశితంగా గమనిస్తూ, ఏదైనా దాడిని తిప్పికొట్టేందుకు సిద్ధంగా ఉంది. చైనా హిందూ మహాసముద్రంలో తన సైనిక, ఆర్థిక ప్రాబల్యాన్ని పెంచేందుకు నిరంతరం ప్రయత్నిస్తోంది. డా యాంగ్ యీ హావ్ వంటి నౌకలు సముద్ర గర్భంలోని ఖనిజ వనరులను, సముద్ర జలాల స్వభావాన్ని అధ్యయనం చేస్తూ, చైనా నౌకాదళం జలాంతర్గామి యుద్ధ సామర్థ్యాన్ని మెరుగుపరచడానికి సమాచారం సేకరిస్తున్నాయి. ఇవి భారత్‌తోపాటు ఇతర దేశాల సైనిక కదలికలను గమనించడంలో కీలక పాత్ర పోషిస్తాయి. ఆపరేషన్ సింధూర్‌పై భారత్‌కు వ్యతిరేకంగా , పాకిస్తాన్‌కు అనుకూలంగా తప్పుడు ప్రచారం చేశాయి టర్కీ, చైనా మీడియా సంస్థలు. అందుకే భారత్ కఠిన చర్యలు తీసుకుంది. పేర్లను మార్చేందుకు గతంలోనూ చైనా ప్రయత్నాలు చేసింది. 2017 నుంచి ఇప్పటికి నాలుగు సార్లు ఇలా కొన్ని ప్రాంతాల పేర్లు మార్చుతూ వచ్చింది. అరుణాచల్ ప్రదేశ్ ఎప్పటికీ భారత్‌లో భాగమే అంటూ మరోసారి స్పష్టం చేసిన కేంద్రం.. ఇలా భారత భూభాగాల పేర్లు, మ్యాప్‌లు మార్చే హక్కు చైనాకు లేదని కౌంటర్ ఇచ్చింది. అంతర్గత భద్రతపై సమావేశంలో చైనా గ్లోబల్ టైమ్స్‌పై కూడా నిషేధం విధించినట్టు అమిత్‌షా ప్రకటించారు. అధునాతన టెక్నాలజీని ఉపయోగించడం తోనే ఆపరేషన్ సింధూర్ విజయవంతమయ్యిందన్నారు కేంద్ర మంత్రి అశ్విని వైష్ణవ్. 10 శాటిలైట్ల సాయంతో ఆపరేషన్ సింధూర్ పూర్తి చేశారు. దీంతో ప్రపంచానికి భారత్ సత్తా తెలిసిందన్నారు అశ్విని వైష్ణవ్. యూపీ లోని జేవర్‌లో సెమీ కండక్టర్ యూనిట్ ఏర్పాటుకు కేబినెట్ ఆమోదం తెలిపిందన్నారు. యూపీలో తొలి సెమీ కండక్టర్ యూనిట్ కాగా దేశంలో ఇది ఆరో యూనిట్ అని తెలిపారు. మరోవైపు భారత్ అమ్ముల పొది మరో అస్త్రం చేరింది. యాంటీ డ్రోన్ సిస్టమ్ భార్గవాస్త్రను విజయవంతంగా ప్రయోగించారు. ఒడిశా లోని గోపాలపురం తీరంలో ఈ ప్రయోగం జరిగింది. గాలి లోనే డ్రోన్లను ధ్వంసం చేసే వ్యవస్థను సోలార్ డిఫెన్స్ సిస్టమ్ తయారు చేసింది. మరోవైపు పాకిస్తాన్ ఎయిర్ డిఫెన్స్ సిస్టమ్‌ను భారత్ జామ్ చేసింది. 23 నిముషాల పాటు పాక్‌కు చైనా ఇచ్చిన ఎయిర్ డిఫెన్స్ సిస్టమ్‌ను జామ్ చేసింది. 2024లో యువాన్ వాంగ్–6, జియాంగ్ యాంగ్ హాంగ్–03 వంటి ఇతర చైనా నౌకలు హిందూ మహాసముద్రంలో కదలికలను గమనిస్తే, చైనా ఈ వ్యూహం దీర్ఘకాలికమని స్పష్టమవుతుంది. చైనా గూఢచారి నౌక కదలికలు పాకిస్థాన్‌కు మద్దతుగా సంకేతాలను పంపేందుకు, భారత్ యొక్క సైనిక సన్నాహాలను ముందుగా గుర్తించేందుకు ఉద్దేశించినవిగా భావిస్తున్నారు. ముఖ్యంగా, కరాచీ లేదా గ్వాదర్ వంటి పాకిస్థాన్ యొక్క వ్యూహాత్మక ప్రాంతాలపై భారత్ దాడి చేసే అవకాశం ఉంటే, ఈ నౌక సేకరించిన సమాచారం పాకిస్థాన్‌కు హెచ్చరికగా ఉపయోగపడవచ్చు. ఇది చైనా–పాకిస్థాన్ సైనిక సహకారాన్ని మరింత బలోపేతం చేసే అంశంగా కనిపిస్తుంది. మరో వైపు పహల్గాంలో ఏప్రిల్ 22వ తేదీన జరిగిన దాడిలో ఉగ్రవాదులు 26 మంది పర్యాటకుల ప్రాణాలు తీశారు. దీంతో ఒక్కసారిగా ఉలిక్కిపడ్డ భారత్.. ఈ దాడి చేసింది పాకిస్థాన్‌కు చెందిన ఉగ్రవాదులేనని గుర్తించింది. దీంతో అటు దౌత్యపరంగా ఇటు సైనిక పరంగా చర్యలు చేపట్టింది. ముఖ్యంగా సింధూ నదీ జలాల ఒప్పందాన్ని రద్దు చేసుకుంటున్నట్లు ప్రకటించింది. ఇక అప్పటి నుంచి పాకిస్థాన్‌కు నీళ్లు వెళ్లకుండా చేస్తోంది. అయితే ఈ ఒప్పందం రద్దు తర్వాత పాకిస్థాన్ మంత్రులంతా భారత్‌పై తీవ్ర విమర్శలు చేశారు. ముఖ్యంగా పాక్ రక్షణ మంత్రి ఖవాజా ఆసిఫ్ మాట్లాడుతూ.. భారత్ నీళ్లను ఆపేస్తే తామేమీ ఊరుకోమని, యుద్ధం చేస్తామని హెచ్చరించారు. అలాగే ఈ నదిపై నిర్మాణాన్ని అయినా బాంబులు పెట్టి పేల్చేస్తామని అన్నారు. పీపీపీ చైర్మన్ బిలావల్ భుట్టో ఏమన్నారంటే.. సింధు నదిలో పాకిస్థాన్ నీళ్లైనా పారాలి లేదా భారతీయుల రక్తమైనా పారాలంటూ తీవ్ర వ్యాఖ్యలు చేశారు. ఇలా ఒక్కొక్కరూ ఒక్కో విధంగా భారత్‌ను భయపెట్టే ప్రయత్నం చేశారు.



కన్నెగంటి సజ్జనరావు
ఎడిటర్,
సూర్యదినపత్రిక విజయవాడ
9948036048
ఏపీ అండ్ తెలంగాణ

# కంపుతో కేవీబీపురానికి స్వాగతం

- దుర్గంధం వెదజల్లుతున్న మండల కేంద్రం
- ఏళ్ళ తరబడి ఇదే పరిస్థితి, పట్టించుకుంటే ఒట్టు
- కోళ్లు,చేపల వ్యర్థలతో భ్రష్టు పట్టిన కేవీబీపురం ప్రవేశం



సూర్య –కేవీబీపురం

కొన్నేళ్ల క్రితం వరకు అత్యంత సుందరం గా,పచ్చని పైరు పంటల అందాలతొ ఒక వెలుగు వెలిగిన కాళహస్తి టూ కేవీబీపు రం ప్రధాన ప్రవేశం ప్రస్తుతం స్థానిక వ్యా పారస్థుల నిర్లక్ష్యం కారణంగా దుర్గంధం వెదజల్ళుతుంది.స్థానికంగా చికెన్ మరియూ చేపల వ్యాపారం చేసే వారు, ఫాస్ట్ ఫుడ్ సెంటర్ల వారు ఆయా వ్యర్థాలను మండల కేంద్ర ప్రవేశం వద్ద విచ్చలవిడిగా పడేయడంతో పాటు కోళ్ల కలేభారాలు, కుళ్ళిపోయిన కోడి గుడ్లు వంటి దుర్గంద వ్యర్థ్యాలను కూడా అక్కడే పడేయడంతొ భరించలేని దుర్వాసన వెదజల్లుతుం ది.ఈ దుర్వాసన భరించలేక స్థానిక ప్రజలు ముక్కులు మూసుకుంటున్నా రు.ప్రయాణికులు ఆ ప్రాంతంకి అర కిలో మీటర్ ముందే ముక్కులు మూసుకుని ప్రయాణించాల్సిన పరిస్థితి ఉంది.ఇదే విషయమై వ్యాపారస్తులు కోళ్ల,చేపల వ్యర్థ్యాలను అక్కడ పడేయకుండా చర్య లు తీసుకోవాలని కోరుతూ స్థానికులు పలుమార్లు మండల,పంచాయతీ అధికా రుల వద్ద మొరపెట్టుకున్నారు.అయినా అధికారులు దృష్టి సారించక పోవడంతొ ఆ ప్రదేశం పూర్తిగా డంపింగ్ యార్డులా మారింది.ఇదే మార్గంలో మండల అధికా రులు ప్రభుత్వ కార్యాలయాలకు రాక పోకలు సాగిస్తుంటారు.వారు సైతం ముక్కులు మూసుకుని వెళ్తున్నారేతప్ప సమస్యవైపు చూడడం లేదని స్థానికులు అసహనం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా సంభందిత అధికారులు తక్షణమే చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

# మండల వైసిపి నాయకులతో నేదురుమల్లి భేటీ



సూర్య – వాకాడు

తిరుపతి జిల్లా వాకాడు మండలం స్వగ్రామమైన వాకాడులోని నేదురుమల్లి నివాసంలో వెంకటగిరి నియోజకవర్గ వైఎస్ఆర్సిపి సమన్వయకర్త నేదురుమల్లి రామ్ కుమార్ రెడ్డిని శనివారం వాకాడు, చిట్టమూరు, కోట మండలాలకు చెందిన వైఎస్ఆర్సిపి నాయకులు, కార్యకర్తలు, మర్యాద పూర్వకంగా కలిశారు. నేదురుమల్లి మాట్లాడుతూ.. వైయస్సార్సీపి పార్టీ బలోపేతానికి మండల నాయకులు సమిష్టిగా కృషి చేసి పార్టీని బలోపేతం చేయాలని పిలుపునిచ్చారు. తరువాత భారతదేశ వ్యూహాత్మక సత్తాను ఆపరేషన్ సిందూర్ ప్రపంచానికి చాటి చెప్పిందని తెలిపారు. పాకిస్తాన్ తో జరిగిన యుద్ధం విజయవంతానికి ప్రధానమంత్రి మోదీ దృఢ సంకల్పం, కచ్చితమైన, సకాలంలో అందిన ఇంటెలిజెన్స్ సమాచారం, భారత సాయుధ బలగాల సత్తా కారణాలని ప్రశంసించారు. ఆపరేషన్ సింధూర్ విజయవంతంలో ముఖ్య పాత్ర పోషించిన ఇండియన్ ఆర్మీకి సెల్యూట్ తెలియజేశారు. 2027 జెమిలి ఎన్నికలు రావడం తధ్యమని, ఆ ఎన్నికలకు వైఎస్ఆర్సి మద్దతు ఇస్తుందని చెప్పారు. ముఖ్యంగా వాకాడు మండలంలో వైయస్సార్సీపి పార్టీని నమ్ముకున్న ప్రజలకు, సమస్యలకు పరిష్కార మార్గంగా నాయకులు నిలబడడం లేదని ప్రజల నుంచి పలు ఆరోపణలు వస్తున్నాయి. అధికారం లేకపోయినా సరే గతంలో ప్రతి పక్షంలో ప్రజలను వెంట బెట్టుకొని ప్రజా సమస్యల పైన గళం విప్పినందువలనే ప్రజా తీర్పులు నాయకులకు ఫలితాలను వెళ్లడయ్యాయి అని ప్రజలు చెబుతున్నారు. నేటి రాజకీయాలు అందుకు భిన్నంగా పూర్తిగా మారిపోయాయని విశ్లేషకులు చెబుతున్నారు. నేటి రాజకీయాలు తమ మనుగడను కాపాడుకునేందుకు రాజకీయాలు చేస్తున్నారు తప్ప ప్రజల మధ్యలోకి వెళ్లి ప్రజా సమస్యలను తెలుసుకుని వారి యందు నిలబడే నాయకులు కరువయ్యారని ప్రజలు చెబుతున్నారు. అధికారం ఎవ్వరికి శాశ్వతం కాదని ప్రజల తీర్పును ఎవరు అడ్డుకోలేరని ప్రతి నాయకులు ఈ విషయం గమనించి ప్రజల మధ్యలో నిలబడి ప్రజా సమస్యల మీద పోరాడితే ఫలితం తమ వైపు కచ్చితంగా మారుతుందని రాజకీయ నిపుణులు వెల్లడిస్తున్నారు. మరి రాబోయే రోజులలో ప్రస్తుతం ఉన్నటువంటి ప్రభుత్వ వ్యతిరేకతను వైయస్సార్సీపి నాయకులు ఏ విధంగా మలుచుకుంటారనేది ప్రజలు ఎదురుచూస్తున్నారు...

# ప్రభుత్వం ద్వారా ఆగస్టు 15 నుండి మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం


సూర్య – కోట



ఈ ఏడాది ఆగస్టు 15వ తేదీ స్వాతంత్ర దినోత్సవం నుండి నవ్యాంధ్రలోని మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యాన్ని ప్రారంభిస్తున్నామని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రకటించారని తిరుపతి జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యదర్శి తూపిలి రాధాకృష్ణారెడ్డి తెలిపారు. కోటలో పత్రికా ప్రకటన ద్వారా మాట్లాడుతూ.. ఎన్నికలకు ముందు హామీ ఇచ్చిన విధంగా సూపర్ సిక్స్ పథకాలలో ఒకటైన ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యాన్ని ప్రారంభించడం ద్వారా నాలుగవ సూపర్ సిక్స్ పథకాన్ని అమలు చేసినట్లు అవుతుందన్నారు. గత ఏడాది దీపావళి సందర్భంగా మహిళలకు మూడు గ్యాస్ సిలిండర్లు ఉచిత పథకాన్ని ప్రారంభించినందున, వచ్చే జూన్ 12వ తేదీన రైతన్నలకు అన్నదాత సుఖీభవ పథకం, రాష్ట్రంలో ఎంత మంది పిల్లలు చదువుకుంటున్నా వారందరికీ 15 వేల రూపాయల ఇచ్చే తల్లికి వందనం పథకాలు ప్రారంభం కాబోతున్నందున ఆగస్టు 15వ తేదీ ప్రారంభించబోయే ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యంతో కలిపి సూపర్ సిక్స్ పథకాలలో నాలుగు హామీలు అమలు చేసినట్లు అవుతుందన్నారు. ఈ ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం ద్వారా రాష్ట్రంలో 25 లక్షల మంది మహిళలు ప్రతి రోజు ప్రయాణం చేసే అవకాశం ఉందని రాష్ట్ర ప్రభుత్వం అంచనాకి వచ్చిందని ఆ మేరకు అదనపు బస్సులు అందుబాటులో ఉంచేందుకు కూడా చర్యలు తీసుకోబోతుందన్నారు. ఈ ఉచిత బస్సు ప్రయాణ పథకాన్ని గతంలో ప్రారంభించిన తెలంగాణ కర్ణాటకలో రాష్ట్ర ప్రభుత్వ ప్రతినిధులు పర్యటించి అక్కడి పథకం అమలు తీరుతెన్నులను గమనించి పథకం అమలులో అక్కడ ఎదురైన ఇబ్బందులు ఎదురుకాకుండా ముందు జాగ్రత్త తీసుకుంటూ ప్రణాళికాబద్ధంగా కూటమి ప్రభుత్వ అధినేత నారా చంద్రబాబు నాయుడు ఆలోచనల మేరకు పథకం ప్రారంభం కాబోతుందన్నారు. గత వైకాపా ప్రభుత్వం ద్వారా లక్ష మంది మహిళలకు నిలిపివేయబడిన వితంతు ఒంటరి మహిళ పింఛన్లను కూడా జూన్ 12వ తేదీన రాష్ట్ర ప్రభుత్వం అందించబోతుందన్నారు. రాష్ట్రంలో గత వైకాపా ప్రభుత్వం విధ్వంసకర, అవినీతి, అరాచక, అక్రమ పాలనతో పాటు పది లక్షల కోట్లకు పైగా అప్పులు చేసినందున ఆ అప్పులకు వడ్డీ కట్టడమే పెను భారంగా మారిన నేపథ్యంలో అనుభవజ్ఞుడు, దూరదృష్టి కలిగిన అభివృద్ధి ప్రదాత, సంక్షేమ దాత, నారా చంద్రబాబు నాయుడు నేతృత్వంలో తెలుగుదేశం కూటమి ప్రభుత్వం దశల వారీగా సూపర్ సిక్స్ పథకాలతో పాటు మరిన్ని అభివృద్ధి సంక్షేమ పథకాలను అందించబోతున్నందున ప్రభుత్వాన్ని, ప్రభుత్వాధినేత నారా చంద్రబాబు నాయుడుని రాష్ట్ర ప్రజలందరూ ఆశీర్వదించాలని రాధాకృష్ణారెడ్డి విజ్ఞప్తి చేశారు...

# శ్రీనివాసులురెడ్డి, తేజస్విని, నిఖిల్ రెడ్డి, కావ్య ఉభయ దాతలుగా అన్నదాన కార్యక్రమం





సూర్య – కోట

తిరుపతి జిల్లా కోట పట్టణంలో వెలసియున్న శ్రీశ్రీ కోటమ్మ తల్లి అమ్మవారి ఆలయానికి భక్తులు అధిక సంఖ్యలో హాజరైయ్యారు. ఆలయ ధర్మకర్త నల్లపరెడ్డి జగన్మోహన్ రెడ్డి – లక్ష్మీ కవితమ్మ దంపతుల ఆధ్వర్యంలో అమ్మ వారికి ప్రత్యేకంగా అలంకరణ చేపట్టారు. దాతల దాతృత్వంతో ప్రతీ శుక్రవారం నిర్వహిస్తున్న ఈ అన్నప్రసాద వినియోగ కార్యక్రమంలో భాగంగా ఈ శుక్రవారం వాకాడు మండలం, గంగన్నపాళెం గ్రామానికి చెందిన తిరుమూరు శ్రీనివాసులురెడ్డి, తేజస్విని, నిఖిల్ రెడ్డి, కావ్య ఉభయదాతలుగా వ్యవహరించారు. అమ్మవారి దర్శనార్థం ఆలయానికి వచ్చిన వందలాది మంది భక్తులు ఈ అన్నప్రసాదాన్ని సద్వినియోగం చేసుకున్నారు. 2021 నుంచి దాతల దాతృత్వంతో జరుగుతున్న ఈ అన్నప్రసాద వినియోగ కార్యక్రమానికి సహకరిస్తున్న దాతలకు శ్రీ షిరిడీ సాయి అక్షయ సేవా సమితి అధ్యక్షులు అల్లం రమణయ్య కృతజ్ఞతలు తెలియజేస్తున్నట్లుగా గంగిరెడ్డి వెంకటరామిరెడ్డి తెలిపారు. అనంతరం ఆలయ సాంప్రదాయం ప్రకారం ఉభదాతలకు అమ్మవారి సారె, చీర, పసుపు, కుంకుమను అందించిన నల్లపరెడ్డి జగన్మోహన్ రెడ్డి కుమార్తె నీతికారెడ్డి, ఆలయ సత్కారాన్ని అందించింది. ఈ కార్యక్రమంలో గాది భాస్కర్, శరవణన్, బాలు, బల్లవోలు సుధాకర్ స్వామి, ఆలయ కమిటీ సిబ్బంది వెంకట కృష్ణయ్య, కుమార్, సాయి, సుధీర్ , సందీప్, సుబ్రహ్మణ్యం, వెంకయ్య, ఇప్పలపల్లి కిష్టయ్య, రామయ్య, కోటేశ్వరరావు, ఆలయ పూజారి కుమార్ తదితరులు పాల్గొన్నారు...

# స్వర్ణాంధ్ర - స్వచ్ఛ్ ఆంధ్ర




సూర్య – వాకాడు

తిరుపతి జిల్లా వాకాడు మండలంలో కేంద్ర ప్రభుత్వ, రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు ఈ రోజు మండల ప్రజా పరిషత్ ప్రాంగణంలో ఎంపీడీవో సి.శ్రీనివాసులు, ప్రతి పనిలో చురుకుగా ఉంటూ పేద వారికి సహాయం చేయాలి అనే చిన్నప్పటి నుండి ఉండే ఆశయంతో మండల డిప్యూటీ తాసిల్దార్ సందీప్ కుమార్ ఆధ్వర్యంలో ఎమ్మార్వో, ఎంపీడీవో ఆఫీసు సిబ్బంది మొత్తము మండల ప్రజా పరిషత్ ప్రాంగణం లోని చెత్తను శుభ్రపరిచారు. ఎంపీడీవో సి.శ్రీనివాసులు తాను ఒక మండల అధికారి అని కూడా చూడకుండా మానవతా దృక్పథంతో శ్రమ చేసేదానికి ఈ రోజు కంకణం కట్టారు. స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా ప్రతి పనిలో మండలంలో యాక్టివ్ గా ఉన్న పంచాయతీ సెక్రటరీ ప్రవళిక సిబ్బంది ద్వారా ప్రాంగణంలోని చెత్తను ట్రాక్టర్ కు ఎత్తిపించి పరిశుభ్రపరిచారు. తరువాత ఎంపీడీవో, డిప్యూటీ తాసిల్దార్ చెట్లను నాటారు...

# కూటమి ప్రభుత్వంతోనే పంచాయితీల అభివృద్ధి




సూర్య – తిరుపతి రూరల్

తిరుపతి రూరల్ మండలము తుమ్మలగుంట పంచాయతీలో ఆంధ్రప్రదేశ్ కూటమి ప్రభుత్వం ఆధ్వర్యంలో శనివారం స్వచ్ఛ భారత్ మిషన్ లక్ష్యాలను సాధించడానికి చురుకుగా పని చేస్తోందని తుమ్మలగుంట తెలుగుదేశం పార్టీ గ్రామ కమిటీ అధ్యక్షులు, రాష్ట్ర వాణిజ్య విభాగం ఆర్గనైజింగ్ సెక్రటరీ నాయకులు బిరుదాల భాస్కర్ రెడ్డి పంచాయతీ అధికారులు, కూటమి నాయకులు, కార్యకర్తలు, గ్రామ ప్రజలతో కలసి స్వేచ్ఛ స్వేచ్ఛతా హి సేవ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాస్కర్ రెడ్డి మాట్లాడుతూ.. కూటమి ప్రభుత్వం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నాని ఆధ్వర్యంలో పంచాయతీ మరింత అభివృద్ధి చెందుతుందని తద్వార మరుగు దొడ్ల నిర్మాణం, ఘన, ద్రవ వ్యర్థాల నిర్వహణ పరిశుభ్రత, పారిశుధ్యాన్ని ప్రోత్సహించడం కొరకు ముందుగా గ్రామ ప్రజలు, పంచాయతీ సిబ్బంది, కూటమి నాయకులతో ప్రతిజ్ఞ చేయించారు, తర్వాత వీధులను శుభ్రం చేసి, గ్రామ ప్రజలకు ఇలాంటి కార్యక్రమాల ద్వారా గ్రామాలు, రాష్ట్రం గణనీయమైన పురోగతిని సాధిస్తుందని ఆశాభావం వ్యక్తం చేస్తున్నానని అన్నారు. స్వచ్ఛ స్వచ్ఛతా హి సేవ 2025 ప్రచారంలో పాల్గొనడం ద్వారా ఆంధ్రప్రదేశ్‌ను పరిశుభ్రమైన, ఆరోగ్యకరమైన రాష్ట్రంగా మార్చడానికి దోహద పడవచ్చునని చివరికి స్వచ్ఛమైన స్వర్ణ ఆంధ్రప్రదేశ్ అనే దార్శనికతను సాధించవచ్చు అని భాస్కర్ రెడ్డి తెలిపారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు దూర దృష్టి కలిగిన వ్యక్తి అని ఆయన గతంలోనూ జన్మభూమి కార్యక్రమం నిర్వహించి పరిశుభ్రత పై విద్యార్థి దశ నుంచి ప్రతి ఒక్కరిలో శుభ్రత గురించి అవగాహన కల్పించిన వ్యక్తి అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి పి వెంకటేశ్వర్లు, సర్పంచ్ సుబ్బరామిరెడ్డి, ఎంపిటిసి బుజ్జమ్మ, యోగానంద రెడ్డి, ఓ. కేశవులు శెట్టి, జి .సుబ్రహ్మణ్యం, రాణి, రమణమ్మ, పి.జయచంద్రరెడ్డి, ఎస్ వెంకటేష్ నాయుడు, పి.మనోహర్, లక్ష్మీనారాయణ, రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు...




# ఇంకుడు గుంతలతో భూగర్భ జలాల వృద్ధి : కమిషనర్ కేతన్ గార్గ్

సూర్య - రాజమండ్రి

వర్షపు నీటి సంరక్షణతో భూగర్భ జలాలు పెరుగుతాయని కమిషనర్ కేతన్ గార్గ్ తెలిపారు. నగరపాలక సంస్థ కార్యాలయంలో ఏర్పాటు చేస్తున్న ఇంకుడు గుంతలను అధికారులతో కలిసి శనివారం ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ.. మారుతున్న వాతావరణ పరిస్థితుల దృష్ట్యా నీటి ప్రాధాన్యతను ప్రతిఒక్కరు గుర్తించాలన్నారు. ఆహార భద్రతకు భరోసా కల్పించడంలో భూగర్భ జలాలది కీలకపాత్ర అని పేర్కొన్నారు. కనుక వర్షపు నీటి సంరక్షణపై ప్రతిఒక్కరూ అవగాహన పెంపొందించుకోవాల్సిన అవసరం ఉందన్నారు. ఎక్కడైతే వర్షపు నీరు నిల్వ ఉండే అవకాశముందో ఆయా ప్రాంతాలను ముందుగానే గుర్తించి.. సమీపంలో ఇంకుడు గుంతలను ఏర్పాటు చేసుకోవాలన్నారు. రాజమహేంద్రవరం నగరంతో పాటు చుట్టూ ఉన్న మరో 10 పంచాయతీలు కలుపుకుని మొత్తం 6,560 ఇంకుడు గుంతలను ఇప్పటికే నిర్మించుకున్నట్లు కమిషనర్ చెప్పారు. కనుక జలం పరంగా భవిష్యత్తులో ఎటువంటి ముప్పు రాకుండా ఉండాలంటే ప్రతిఒక్కరూ సామాజిక బాధ్యతగా వాననీటి సంరక్షణలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. తద్వారా భవిష్యత్ తరాలకు మంచి వాతావరణం అందించినవారవుతామని తెలియజేశారు. కార్యక్రమంలో మేనేజర్ ఎండి అబ్దుల్ మాలిక్, సూపరిటెండింగ్ ఇంజనీర్ ఎం.సీహెచ్.కోటేశ్వరరావు, ఈఈ మాధవి, ఇతర అధికారులు పాల్గొన్నారు.

# ఏమి సాధించారని వేడుకలు పండగలు

## ఆపరేషన్ సింధూర్ పై శ్వేత పత్రం విడుదల చేయాలి

## రాష్ట్ర యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి గోళ్ళ పవన్ కుమార్

నూజివీడు- సూర్య



ఏమి సాధించారని ఆపరేషన్ సింధూర్ ను మోదీ నిలిపివేశారో, దేశ ప్రజలు పండుగలు ఎందుకు జరుపుకోవాలో సమాధానం చెప్పాలని రాష్ట్ర యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి గోళ్ళ పవన్ కుమార్ ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. కేవలం ట్రంప్ చెప్పారనే సాకుతో యుద్ధం నిలిపివేయటం ఎంతవరకు సబబు అని ప్రశ్నించారు. ఆపరేషన్ సింధూర్ లో ఎంతమంది భారతీయ సైనికులు దేశం కోసం ప్రాణాలు అర్పించారో మోడీకి తెలుసా అని ఎద్దేవా చేశారు. మృతి చెందిన ఒక్క భారతీయ సైనికుడికి మోడీ నివాళులు అర్పించిన దాఖలాలు లేవని,ఒక్క కుటుంబాన్ని కూడా పరామర్శించిన దాఖలాలు లేవని పేర్కొన్నారు.నాటి ప్రధాని ఇందిరాగాంధీ కి ఉన్న తెగువ మోడీలో లేదని విమర్శించారు.ఉగ్రవాదుల పేరుతో జరిగిన ఆపరేషన్ సింధూర్ యుద్ధంలో ఎంత మంది పాకిస్తానీ ఉగ్రవాదులను హత మార్చారో చెప్పాలని డిమాండ్ చేశారు. కేవలం ట్రంపు చెప్పారనే పేరుతో యుద్ధం ముగించడం సబబు కాదని అన్నారు.మనం స్వతంత్ర భారత దేశంలో బతుకుతున్నామా లేక అమెరికా తొత్తుల లాగా వ్యవహరిస్తున్నామా అనే ప్రశ్నకు సమాధానం చెప్పాలన్నారు. దేశవ్యాప్తంగా ప్రజలు ఎందుకు పండగలు విజయోత్సవ ర్యాలీలు ఎందుకు జరుపుకోవాలో సమాధానం చెప్పాలన్నారు. ఆపరేషన్ సింధూర్ పై పెట్టిన ఖర్చు,వినియోగించిన ఆయుధాలు, మృతిచెందిన సైనికులు ,హతమార్చిన ఉగ్రవాదుల సంఖ్యపై శ్వేత పత్రం విడుదల చేయాలని పవన్ కుమార్ డిమాండ్ చేశారు.

# శ్రీ అభయాంజనేయ స్వామి దేవస్థానం వద్ద ఘనంగా హనుమజ్జయంతి ఉత్సవాలు ప్రారంభం

సూర్య -హనుమాన్ జంక్షన్



శ్రీ అభయాంజనేయ స్వామి వారి దేవస్థానంలో శనివారం ఉదయం 24 హనుమజ్జయంతి ఉత్సవాలను దెందులూరు శాసనసభ్యులు చింతమనేని ప్రభాకర్ సతీమణి రాధమ్మ రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ముందుగా ఆమె 1008 మల్లెపూలతో అభయాంజనేయస్వామికి ప్రధాన అర్చకులు మారేపల్లి సీతారామచార్యులు ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. దేవాలయ ఈఓ పితాని తారకేశ్వరరావు దేవాలయ సాంప్రదాయం ప్రకారం నూతన వస్త్రాలు బహూకరించారు. ఈ కార్యక్రమంలో దెందులూరు మార్కెట్ కమిటీ ఛైర్పర్సన్ గారపాటి రామసీత, వేమూరి శ్రీనివాసరావు, పావులూరి రామారావు, వడ్డి వాసవి, గరికపాటి నాగేశ్వరరావు, మట్టా శ్రీనివాసరావు, మరీదు మాధవీలత, మరడాని రవి, లయన్ తాడి రంగారావు, మేడేపూడి రామమోహనరావు, కలిపిండి అప్పారావు, గ్రామ పెద్దలు అర్చకులు పాల్గొన్నారు. రేమల్లె కు చెందిన దాసాంజనేయ బజన సమాజం ఆధ్వర్యంలో 108 సార్లు హనుమాన్ చాలీసా పారాయణము గానం చేశారు. సాయంత్రం మందలపు సులోచన పర్యవేక్షణలో త్రిమూర్తులు గురూజీ ఆధ్వర్యంలో జై హనుమాన్ కోలాట బృందం మహిళలు కోలాట నృత్యం ఆకర్షణీయంగా చేశారు.ఈ సందర్భంగా దేవాలయాన్ని పూలతో ప్రత్యేక అలంకరణ చేశారు. వెండి బంగారు పుష్పాలతో ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించి నక్షత్ర హారతి వైభవంగా నిర్వహించారు.

## హనుమాన్ జంక్షన్ ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో

# ఆరు రోజులపాటు భక్తులకు మజ్జిగ పంపిణి

సూర్య -హనుమాన్ జంక్షన్



హనుమాన్ జంక్షన్ లోని ప్రసిద్ధ శ్రీ అభయాంజనేయ స్వామి దేవస్థానం వద్ద ఉత్సవాలు ప్రారంభం సందర్భంగా శనివారం హనుమాన్ జంక్షన్ ఆర్య వైశ్యసంఘం ఆధ్వర్యంలో భక్తులకు మజ్జిగ పంపిణి కార్యక్రమం చేపట్టారు.ఈ కార్యక్రమాన్ని వేమూరి శ్రీనివాసరావు ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో దేవాలయ ఈఓ పితాని తారకేశ్వరరావు,ఆర్యవైశ్య ప్రముఖులు పైడి సుధాకర్, లయన్స్ క్లబ్ ఆఫ్ హనుమాన్ జంక్షన్ గ్లోబల్ ప్రెసిడెంట్ తాడి రంగారావు, హనుమాన్ దేవాలయ పాలకమండలి మాజీ సభ్యులు మేడేపూడి రామమోహనరావు,స్థానిక ఆర్య వైశ్య నాయకులు కొనకళ్ళ రాజశేఖర్, బొమ్మిశెట్టి రామారావు, తవ్వా పూర్ణ చంద్రరావు చామర్తి లోకినాథ్,గార్లపాటి కాళీ,రామకృష్ణ, నారికమిల్లి ప్రసాద్, మిట్టపల్లి లలిత, బగవతి తదితరులు పాల్గొన్నారు. 22 వరకు ఉత్సవాల చివరిరోజు వరకు ఆర్యవైశ్య సంగం ఆధ్వర్యం ప్రతిరోజు మజ్జిగ పంపిణి చేస్తామని ఆర్య వైశ్య సంగం నాయకులు తెలిపారు.

# ప్రతి ఇంటిలో మొక్కలు పెంచాలి

## వడదెబ్బ తగలకుండా జాగ్రత్తలు తీసుకోవాలి : బాపట్ల ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర..

సూర్య- బాపట్ల...



నేటి సమాజంలో ప్రతి ఒక్కరూ స్వచ్ఛత, పచ్చదనం, పరిసరాల పరిశుభ్రతను జీవనశైలిలో ఒక భాగంగా అలవర్చుకునే దిశగా అవగాహన పెంచుకోవాలని ఇళ్లు, పరిసర ప్రాంతాలలో మొక్కలు పెంచుట ద్వారా వాతావరణ ఉష్ణోగ్రతలు తగ్గించుటకు కృషిచేయాలని స్థానిక ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ పిలుపునిచ్చారు. రాష్ట్రవ్యాప్తంగా ప్రతి నెలా మూడవ శనివారం నిర్వహించే స్వర్ణ ఆంధ్ర - స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమాన్ని ఈ నెలలో బీట్ ది హీట్ నినాదంతో నిర్వహించారు. శనివారం స్వర్ణ ఆంధ్ర- స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా పట్టణం మూర్తి నగరం లో నిర్వహించిన కార్యక్రమంలో ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ, అఖండ ఫౌండేషన్ అధ్యక్షులు బాపట్ల జనసేన నాయకులు విన్నకోట సురేష్, డిఆర్ఓ గంగాధర్ గౌడ్ తో ప్రారంభించి మొక్కలు నాటారు.. ఈ సంధర్బంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ స్వర్ణాంధ్ర, స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమం లో భాగంగా మే నెలలో వేడిని తగ్గించండి ఇతివృత్తానికి అనుగుణంగా విస్తృతంగా కార్య క్రమాలు నిర్వహించాలన్నారు. స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర దివాస్ కార్యక్రమంలో భాగం గా పర్యావరణ స్థిరత్వం, సమాజ వాతావరణం స్థితిస్థాపనను ప్రోత్స హించే దిశగా కార్యక్రమాలను చేపడుతున్నామన్నారు.. ఈ మూడవ శనివారం వేడి ప్రభావాలను తగ్గించడానికి ప్రజల్లో అవ గాహన పెం చేందుకు మొక్కలను నాటాలని ఆయన అన్నారు. మే నెల ఉష్ణోగ్రతలు ఎక్కువగా ఉన్నట్లు వాతావరణ శాఖ తెలుపుతుందని వృద్ధులు, పిల్లలు, కార్మికులు, బహిరంగ కార్మి కుల కోసం ఆరోగ్య శిబిరాలు ఏర్పాటు చేయాలన్నారు. ఉపాధి హామీ పనులు జరుగుతున్న పని ప్రదేశాలు, ఇండ్ల కాలనీలో ఇతర నిర్మాణ పనులు జరుగుతున్న ఆయా ప్రాంతాలలో డ్వామా సంబంధిత శాఖల అధి కారులు చలి వేంద్రాలు, షెడ్ నెట్లు ఏర్పాటు, వైద్య శిబిరాలను నిర్వహించారన్నారు.. ఈ కార్యక్రమంలో ఆర్డీవో గ్లోరియా, బాపట్ల తాహశీల్దార్ సలీమా, మున్సిపల్ కమిషనర్ జి రఘునాథరెడ్డి, కూటమి నాయకులు తదితర అధికారులు పాల్గొన్నారు..

# కిలోకు రూ.500 ధరకు కోకో గింజల కొనుగోళ్లు

## కోకో రైతులను ప్రభుత్వం పరంగా అన్ని విధాలుగా ఆదుకుంటామని హామీ:- మంత్రి

సూర్య - నిడదవోలు



ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఆదేశాల మేరకు కోకో గింజలను కిలోకు రూ.500 ధరకు కొనుగోలు చేసేందుకు మాండలీజ్ సంస్థ అంగీకరించిందని మంత్రి కందుల దుర్గేష్ స్పష్టం చేశారు. ఈ సందర్భంగా తాము పండించిన కోకో పంట ఉత్పత్తులకు ధర లేకపోవడంతో ఆందోళనకు దిగిన రైతులకు భరోసానిస్తూ శనివారం నిడదవోలులోని క్యాంపు కార్యాలయంలో ఈ మేరకు మంత్రి కందుల దుర్గేష్ అధికారులు, ట్రేడర్లు, రైతులతో కోకో కొనుగోళ్లు,గిట్టుబాటు ధరలపై చర్చించారు. రైతులు అహర్నిశలు శ్రమించి పండించిన కోకో గింజలకు గిట్టుబాటు ధర కల్పించాలని ఆదేశాలు జారీ చేశారు. రైతులకు, కంపెనీలకు మధ్య అనుకూల వాతావరణం ఉండాలని, కంపెనీలు రైతు పక్షపాతిగా వ్యవహరించాలని సూచించారు. కోకో రైతులు సాగు చేసిన చివరి గింజ వరకు కొనుగోలు జరపాలని ఈ సందర్భంగా ఆదేశించారు.కూటమి ప్రభుత్వం కోకో రైతులకు అండగా ఉంటుందని హామీ ఇచ్చారు. కోకో రైతులను ప్రభుత్వం పరంగా ఆదుకుంటామని హామీ ఇచ్చారు. మంత్రి దుర్గేష్ హామీతో కోకో రైతులు ఆందోళన విరమించారు.అధికారులు వివరాలు తెలియ చేస్తూ జిల్లాలో 2520 హెక్టార్ల దిగుబడి విస్తీర్ణం 2353 మంది రైతులు సుమారు 2000 మెట్రిక్ టన్నులు దిగుబడి సాధించడం జరిగిందన్నారు. అందులో సుమారు 1000 మెట్రిక్ టన్నులు (60% మార్కెట్ వాటా) కొనుగోళ్లు పూర్తి చెయ్యడం జరిగిందనీ కంపెనీ ప్రతినిధులు తెలిపారు. ప్రభుత్వం నిర్దేశించిన మార్గదర్శకాలను అనుసరించి రైతుల నుంచి కొనుగోళ్లు చెయ్యడం జరుగుతుందని వెల్లడించారు. కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ ఎస్. చిన్న రాముడు, ఆర్డీవో రాణి సుస్మిత, ఏపీ ఎంఐపీ పిడి ఏ. దుర్గేష్, హార్టికల్చర్ అధికారి బి సుజాత, మాండలీజ్ కంపెనీ అసిస్టెంట్ మేనేజర్ జె.విజయ్ కుమార్, టెక్నికల్ ఎగ్జిక్యూటివ్ లు కేపీ సాయి స్వరూప్, కె నవీన్, కోకో రైతులు బొల్లా వెంకట సుబ్బారావు (కొమ్ముగూడెం), ఉప్పల కాసి (కోరుమామిడి), ఏడుపుగంటి శ్రీనివాస్ (చిన్నాయగూడెం), పాతూరి నాగేశ్వరరావు (కోరుమామిడి), ?యలమటి భాస్కర్ -(కురుకూరు) తదితరులు పాల్గొన్నారు.

# "స్వచ్ఛ ఆంధ్ర - స్వర్ణ ఆంధ్ర" కార్యక్రమాన్ని నిర్వహించిన జిల్లా ఎస్పీ

## స్వయంగా పాల్గొని పరిసరాలను పరిశుభ్రం చేసిన జిల్లా ఎస్పీ

సూర్య - బాపట్ల



భావితరాల ఆరోగ్యకరమైన వాతావరణమే లక్ష్యంగా పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని జిల్లా ఎస్పీ తుషార్ డూడి తెలిపారు. జిల్లా ఎస్పీ ఆదేశాల మేరాకు శనివారం జిల్లాలోని అన్ని పోలీస్ స్టేషన్ లు, కార్యాలయాలలో "స్వచ్ఛ ఆంధ్ర - స్వర్ణ ఆంధ్ర" కార్యక్రమం జిల్లా పోలీసులు నిర్వహించారు. జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయ ఆవరణలో జరిగిన కార్యక్రమంలో పోలీస్ అధికారులు, సిబ్బందితో పాటు జిల్లా ఎస్పీ స్వయంగా పాల్గొని చెత్త, వ్యర్ధాలను తొలగించి పరిసరాలు పరిశుభ్రం చేశారు. గుణపం, పారలు, చీపురులు చేతబట్టి పిచ్చి మొక్కలు తొలగించారు. చెట్లకు పాదులు తీసి నీరు పోశారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ "స్వచ్ఛ ఆంధ్ర - స్వర్ణ ఆంధ్ర" కార్యక్రమం రాష్ట్రవ్యాప్తంగా ప్రతి నెలలో 3వ శనివారం నిర్వహించబడుతుందన్నారు. స్వచ్ఛత అంటే కేవలం శుభ్రత మాత్రమే కాదు - అది మన అభివృద్ధికి పునాదని, శుభ్రమైన పరిసరాలు మన ఆరోగ్యాన్ని కాపాడతాయన్నారు. పోలీస్ స్టేషన్/కార్యాలయాల పరిసరాలు శుభ్రంగా ఉండాలన్నారు. పరిశుభ్రమైన పర్యావరణం మానసిక ప్రశాంతతను పెంచుతుందన్నారు. ఇది పోలీస్ సిబ్బంది పనితీరుపై కూడా సానుకూల ప్రభావం చూపుతుందన్నారు. భూమిపై కాలుష్యాన్ని తగ్గించేందుకు, వర్షాలు పడేందుకు చెట్లు ఎంతగానో ఉపయోగపడతాయన్నారు. మనం ఇప్పుడు నాటే చెట్లు భావితరాలకు ఆరోగ్యకరమైన వాతావరణాన్ని ఇస్తాయన్నారు. పర్యావరణాన్ని పరిరక్షించడం సామాజిక బాధ్యతగా భావించి అందరూ సమష్టిగా కృషి చేయాలన్నారు. సమాజ అభివృద్ధికి ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని జిల్లా ఎస్పి పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ టి.పి.విఠలేశ్వర్, ఎఆర్ డిఎస్పీ పి.విజయసారది, ఎస్బి ఇన్స్పెక్టర్ నారాయణ, ఆర్.ఐ మౌలుద్దీన్ ఇతర పోలీస్ అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

# పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకుంటూ ఆరోగ్యాన్ని కాపాడుకోవాలి : మంత్రి కొలుసు పార్థసారథి

సూర్య - బాపట్ల




పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకుంటూ ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని రాష్ట్ర సమాచార శాఖ, గృహ నిర్మాణాల శాఖ మంత్రి జిల్లా ఇన్చార్జి మంత్రి కొలుసు పార్థసారథి అన్నారు. శనివారం వేమూరులో స్వర్ణ ఆంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమాన్ని నిర్వహించారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రతినెల మూడవ శనివారం స్వర్ణ ఆంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమాన్ని నిర్వహిస్తుందని రాష్ట్ర సమాచార శాఖ,గృహ నిర్మాణాల శాఖ మంత్రి జిల్లా ఇన్చార్జి మంత్రి కొలుసు పార్థసారథి అన్నారు. ఈనెల ఎండ తీవ్రతను తగ్గించుటకు తీసుకోవాల్సిన చర్యలు అనే అంశంపై నిర్వహించుకుంటున్నామని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా తొలుత వేమూరులోని నందమూరి బసవ తారక రామా బస్ షెల్టర్ లోని ఎన్టీఆర్ విగ్రహానికి జిల్లా ఇన్చార్జి మంత్రి వేమూరు శాసనసభ్యులు పూలమాలవేసి నివాళులర్పించారు. బస్సు షెల్టర్ నుండి ఆపరేషన్ సింధూర్ తిరంగా యాత్ర ర్యాలీ ప్రారంభించారు. ఈ ర్యాలీ బస్సు షెల్టర్ నుండి రైల్వే గేట్ సెంటర్ వరకు జరిగింది. రైల్వే గేట్ సెంటర్లో పొట్టి శ్రీరాములు విగ్రహానికి జిల్లా ఇన్చార్జి మంత్రి వేమూరు శాసనసభ్యులు పూలమాలవేసి నివాళులర్పించారు. ఆ సెంటర్లో ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని ప్రారంభించారు. అక్కడ నుండి స్వర్ణ ఆంధ్ర స్వచ్ఛ ఆంధ్ర ర్యాలీని ప్రారంభించారు. మానవహారం ఏర్పాటు చేసిన సిబ్బంది, జిల్లా అధికారులు పట్టణ ప్రజలతో ఆయన స్వచ్ఛ ఆంధ్ర ప్రతిజ్ఞ చేయించారు. అనంతరం ఎన్టీఆర్ కళావేదికలో ఏర్పాటు చేసిన బహిరంగ సభలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర సమాచార శాఖ, గృహ నిర్మాణ శాఖ మంత్రి జిల్లా ఇన్చార్జి మంత్రి కొలుసు పార్థసారథి మాట్లాడుతూ, ఈరోజు స్వర్ణ ఆంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా రెండు కార్యక్రమాలు నిర్వహించుకుంటున్నామని ఆయన అన్నారు. దేశ సరిహద్దులలో ఆపరేషన్ సింధూర్లో పాల్గొని ప్రాణత్యాగం చేసిన అమరవీరులకు,ప్రాణాలకు తెగించి పోరాడిన త్రివిధ దళాలకు అండగా ఉన్నామంటూ తిరంగా ర్యాలీ నిర్వహించడమైనదని ఆయన అన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జె. వెంకట మురళి మాట్లాడుతూ, పెహల్గాం లో ఉగ్రవాదుల దాడిలో మరణించిన పర్యాటకులకు ఆయన నివాళులు అర్పిస్తూ, వారి కుటుంబాలకు సానుభూతి తెలిపారు. మన దేశ జవానులు శత్రుదేశానికి గుక్క తిప్పుకోకుండా వారిని పూర్తిస్థాయిలో మెడలు వంచి చాలా బలమైన జవాబు ఇచ్చిందని ఆయన అన్నారు.గతంలో యుద్ధాలలో రక్తపాతం అధికంగా ఉండి సైనికులు ఎక్కువగా చనిపోయే పరిస్థితి ఉండేదని ఆయన అన్నారు. ఆధునిక సాంకేతిక యంత్రాల సహాయంతో శత్రువుల ఆత్మవిశ్వాసాన్ని దెబ్బతీయడం జరిగిందన్నారు. శత్రు దేశాల ఉగ్రవాదులను మట్టు పెట్టడంలో మన దేశ రక్షణ రంగం వారి అమ్ముల పొదలో ఉన్నటువంటి విలువైన సాంకేతిక పరికరాలతో ఉగ్రవాద చర్యలను తిప్పికొట్టడం జరిగినదని ఆయన అన్నారు. గృహిణులు ఈ చెత్తను సిబ్బందికి అందజేయాలే తప్ప ఎక్కడ పడితే అక్కడ పార వేయకూడదని అన్నారు. ఎక్కడ పడితే అక్కడ పారవేసిన ఎడల అపరిశుభ్రత ఏర్పడుతుందని దాని ద్వారా చాలా ఇబ్బందులు కలుగుతాయని అన్నారు. ఈ కార్యక్రమంలో వారితోపాటు బాపుడా ఛైర్మన్ శలగల రాజశేఖర్ బాబు, జిల్లా అధికారులు, ఎంపీడీవోలు, ఏఎన్ఎంలు తదితరులు పాల్గొన్నారు.

# భారత సైన్యానికి మద్ధత్తుగా ర్యాలీ



సూర్య - సత్యవేడు: భారత దేశంను కాపాడుతూ యుద్ధంలో శక్తి వంచన లేకుండా పోరాడిన భారత సైన్యానికి మద్ధత్తుగా నిలుస్తూ టిడిపి నాయకులు శనివారం జాతీయ జెండాలతో సత్యవేడులోని గడియారం స్తంభం వద్ద కూడలి ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా చంద్రశేఖర్ నాయుడు మాట్లాడుతూ పాకిస్థాన్ ముష్కరులు చేతిలో ప్రాణాలను కోల్పోయిన అమాయక భారత పౌరులకు నివాళులను అర్పిస్తూ, ప్రతికార చర్యగా ఆపరేషన్ సింధూర్ ద్వారా ఉగ్రవాదాన్ని, ముష్కరులను హతం చేసిన భారత వీర జవాన్ల కృషిని, భారత సత్తా చాటిన జవాన్ల వీరోచిత పోరాటం దేశం గర్వించదగినదని పేర్కొన్నారు. ఎన్డీఏ కూటమి ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలు దేశ భవిష్యత్ కు శ్రేయస్కరమన్నారు. ఈ కార్యక్రమంలో తేదేపా మండల అధ్యక్షుడు ప్రవీణ్ కుమార్ రెడ్డి, టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం




సూర్య - కడప అర్బన్

నగరం మరియాపురం సెయింట్ జోసెఫ్ 1977-1978 సంవత్సరం లోచదివిన పూర్వ విద్యార్థులు కలిసి ఐఎంఎ హాల్లో ఆత్మీయ సమ్మేళనం ఘనంగా జరుపుకొన్నారు. ఈ కార్యక్రమాన్ని అప్పటి పాఠశాల ఎస్ పి ఎల్గా కోనేటి వెంకటసుబ్బయ్య ఆధ్వర్యంలో జరుపుకోవడం జరిగిందన్నారు. ఈ సంధర్భంగా తమకు విద్యా బుద్దులు నేర్పించిన గురువులైన ఆ నాటి ప్రధానోపాధ్యాయులు కె. జోజి రెడ్డి, వ్యాయమ ఉపాధ్యాయుడు ఇలియాస్ రెడ్డి లను ఘనంగా సత్కరించారు. ఈ సంధ్బంగా కె.జోజి రెడ్డి మాట్లాడుతూ తమ విద్యార్థులు ఉన్నత స్థాయి లో స్థిరపడడం తనకు ఎంతో సంతోషంగా ఉందన్నారు. అనంతరం ఇలియాస్ రెడ్డి మాట్లాడుతూ క్రమశిక్షణ మెలిగితే జీవితంలో పైకి వచ్చిన విధానాన్ని చూసి తమ విద్యార్థులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సమ్మేళనమునకు అధ్యక్షత వహించిన ఆనాటి పాఠశాల ఎస్ పి ఎల్ కోనేటి వెంకట సుబ్బయ్య మాట్లాడుతూ ఈ సమ్మేళనం కొరకు సుమారు దూర ప్రాంతాల నుంచి వచ్చిన 50 మంది పూర్వపు విద్యార్థులు హాజరై చిన్ననాటి జ్ఞాపకాలు నెమరు వేసుకొని ఒకరినొకరు శుభాకాంక్షలు తెలిపారు. అదే విధంగా ఈ సమ్మేళనం ఇంత విజయవంతంగా జరుగుటకు సహకరించిన మిత్రులు బి.రమణ గుప్త, ఆర్.శివ మోహన్, యం.నాగేంద్ర ప్రసాద్, వి.రవీంద్ర ప్రసాద్,రాజు శేఖర్ రాజులకు అభినందనలు తెలిపారు.

6
సూర్య
విజయవాడ
ఆదివారం 18
మే 2025

# దారా వారి ఇంట వివాహ సందడి



సూర్య - విజయవాడ

సీనియర్ జర్నలిస్ట్ ఎడ్ల సునీల్ మేనల్లుడు....ఆర్టీసీ కార్మిక సంఘ అగ్రనేత, జర్నలిస్ట్ దారా సూర్యప్రకాశరావు - వై ఎస్ ప్రసూన దంపతుల ప్రథమ కుమారుడుడు చి. ప్రిన్స్ రాజశేఖర్ ......విశాఖ వాస్తవ్యులు కుమిలి అచ్చయ్య ఆనందబాబు - స్వర్ణలత దంపతుల ఏకైక పుత్రిక చి.ల. సౌ. డా.నీలిమ ల వివాహం శుక్రవారం రాత్రి గుంటూరు సెయింట్ మాథ్యూస్ సెంచనరీ లూథరన్ చర్చ్ (వెస్ట్ పారిస్) లో ఘనంగా జరిగింది. పలు రంగాల ప్రముఖులు, బంధుమిత్రులు పెద్ద సంఖ్యలో హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు.

# ఆపరేషన్ సింధూర్ విజయానికి సంఘీభావంగా ఘనంగా తిరంగా ర్యాలీ







సూర్య విశాఖపట్నం

పహల్గాం ఉగ్రదాడికి ప్రతీకారంగా భారత సైన్యం విజయవంతంగా నిర్వహించిన ఆపరేషన్ సింధూర్ విజయాన్ని పురస్కరించుకొని అల్లూరి సీతారామరాజు జిల్లా పాడేరు ఎన్డీఏ కూటమి నాయకుల ఆధ్వర్యంలో ఈ రోజు పాడేరు హెడ్ క్వార్టర్ లో ఘనంగా తిరంగా ర్యాలీ నిర్వహించ డం జరిగింది... భారత దేశ ప్రధాని నరేంద్ర మోడీజీ, ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు నారా చంద్రబాబు నాయుడు, జనసేన పార్టీ అధ్యక్షులు, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి వర్యులు కొణిదెల.పవన్ కళ్యాణ్ ఆదేశాల మేరకు ఆపరేషన్ సిందూర్ విజయవంతమైన సందర్భంగా జాతీయ జెండాలతో తిరంగా ర్యాలీ నిర్వహించి అమరులైన వారికి నివాళులర్పించడం జరిగింది.. దేశ సార్వభౌమత్వాన్ని కాపాడడానికి భారత దేశ ప్రజలందరూ ఐకమత్యంగా కలిసి మన దేశం కోసం పోరాడాలని పిలుపునిచ్చారు.. దేశం మొత్తం సైన్యానికి మద్దతుగా ఉందని వివరణ ఇచ్చారు..పాడేరు పురవీధుల్లో భారత్ మతాకి జై, మాతరం మాతరం వందేమాతరం,అని నినాదాలతో దేశభక్తిని తెలియజేశారు ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ పాడేరు అసెంబ్లీ మరియు అరకు పార్లమెంట్ ఇంచార్జ్ డా. వంపూరు గంగులయ్య, బీజేపీ జిల్లా అధ్యక్షులు శ్రీమతి మఠం.శాంతకుమారి, పాడేరు టీడీపీ ఇంచార్జ్ శ్రీమతి గిడ్డి ఈశ్వరి, కూడా కృష్ణారావు ట్రైకర్ డైరెక్టర్, బీజేపీ నాయకులు పాంగి.రాజారావు, కురసా.ఉమామహేశ్వర్ రావు, పాడేరు జనసేన పార్టీ అధికార ప్రతినిధి శ్రీమతి బొంకుల. దివ్యలత, జనసేన పార్టీ ఐటీ టీమ్ కో-ఆర్డినేటర్ సీ.హెచ్.అనిల్ కుమార్, పాడేరు మండల అధ్యక్షులు నందోలి.మురళీకృష్ణ, ఉపాధ్యక్షులు సీసాల. భూపాల్, పాడేరు పట్టణ అధ్యక్షులు మజ్జి.నగేష్, జనసేన సీనియర్ నాయకులు పాంగి.శివాజీ, మజ్జి.సంతోష్ తల్లే. త్రిమూర్తులు, పాడేరు మండల నాయకులు మజ్జి.సత్యనారాయణ, కుంచె.దేవేంద్ర ప్రసాద్, లంకెల.పవన్,చరణ్, చందు, అప్పలరాజు, బీజేపీ యూత్ వింగ్ గోపాల్ పాత్రుడు అనేక మంది కూటమి నాయకులు కార్యకర్తలు కూటమి శ్రేణులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు

# సేంద్రియ ఎరువుల గుంతలతో బహుళ ప్రయోజనం

- ప్రజల్లో సేంద్రియ ఎరువుల గుంతలపై అవగాహన కల్పించండి
- జిల్లాలో తొలివిడత 17 వేల గుంతల నిర్మాణం పూర్తికావాలి - జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ

సూర్య - విజయవాడ



పారిశుద్ధ్యం సమస్యకు చెక్ పెట్టి పరిశుభ్రతతో పాటు బహుళ ప్రయోజనాలున్న సేంద్రియ ఎరువుల గుంతల నిర్మాణ పనులను వెంటనే చేపట్టాలని జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ అధికారులను ఆదేశించారు. మన పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుతూ ఆరోగ్యాన్ని కాపాడుకునేందుకు దోహదం చేసే సేంద్రియ ఎరువుల గుంతల(కంపోస్ట్ పిట్)పై పెద్దఎత్తున ప్రజలకు అవగాహన కల్పించాలని, జిల్లాలో తొలివిడత లక్ష్యమైన 17 వేల గుంతలకు అంచనాలు రూపొందించి, వారం రోజుల్లో పనులు ప్రారంభమయ్యేలా చూడాలని కలెక్టర్ లక్ష్మీశ అధికారులను ఆదేశించారు. శనివారం జి.కొండూరులో సేంద్రియ ఎరువుల గుంతల తవ్వకం కార్యక్రమాన్ని కలెక్టర్ లక్ష్మీశ అధికారులతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఉపాధి హామీ పథకం అనుసంధానంతో సేంద్రియ ఎరువుల గుంతలను ప్రజలు ఎలాంటి ఖర్చు లేకుండా ఏర్పాటు చేసుకోవచ్చని, ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. రెండు రకాల గుంతలు అందుబాటులో ఉన్నాయని.. టైప్-2లో మీటరు వ్యాసంతో 3 అడుగుల లోతుగల గుంతలను రెండింటిని వాటికి తవ్వినమట్టిని ఒక అడుగు వదిలి చుట్టూ గుట్టగా వేయాలి. దీనికి రెండు పనిదినాలు కల్పిస్తారు. ఇంటివద్ద వంట గది వ్యర్థాలతో ఇతర ఇంటి వ్యర్థాలతో వీటిని నింపి ఒక గుంత నిండిన తరువాత రెండో గుంత ఉపయోగించడం జరుగుతుంది. టైప్ 1 కంపోస్టు పిట్ పశువులు కలిగిన ఇళ్లు లేదా పశువుల షెడ్ల వద్ద ఏర్పాటు చేసుకోవచ్చని.. 1.5 మీ. పొడవు, 1.5 మీటర్ల వెడల్పు, 3 అడుగుల ఒకటి లేదా రెండు గుంతలను పశువులు కలిగిన ఇళ్ల వద్ద/పశువుల షెడ్ల వద్ద ఏర్పాటు చేసుకుంటారు వ్యర్థాలను సేంద్రియ ఎరువుగా మార్చేందుకు నిర్మాణం చేయడం జరుగుతుందని, ఒక గుంత నిర్మాణానికి మూడు పనిదినాలు చొప్పున రెండింటికీ ఆరు పనిదినాలు కల్పిస్తారు. ఈ గుంతల ద్వారా పశు వ్యర్థాలను, పశువుల పేడ వంటివాటిని ఇందులో వేసి కంపోస్టుగా మార్చవచ్చు. దీనివల్ల పారిశుద్ధ్యం మెరుగుపడటంతో పాటు దోమలు వ్యాప్తి చెందకుండా ఉంటుందన్నారు. కంపోస్టు పిట్‌లతో సరైన విధానంలో వివిధ వ్యర్థాలు పూర్తిస్థాయి సేంద్రియ ఎరువుగా మారుతుందని, వీటిని మనం రసాయన ఎరువుల జోలికి పోకుండా ఆరోగ్యకరంగా ఎరువును పొలాలకు ఉపయోగించుకోవచ్చని కలెక్టర్ లక్ష్మీశ వివరించారు. స్వయం సహాయక సంఘాల మహిళలను ప్రోత్సహించడం జరుగుతోందని, మిగిలిన వారికీ అవగాహన కల్పించాలని కలెక్టర్ లక్ష్మీశ ఆదేశించారు. కార్యక్రమంలో డ్వామా పీడీ ఎ.రాము, డీఆర్‌డీఏ పీడీ ఏఎన్‌వీ నాంచారరావు, డీపీవో పి.లావణ్యకుమారి తదితరులు పాల్గొన్నారు.

# యోగా, ధ్యానం, మానసిక ప్రశాంతతకు దోహదాం

## మానసిక ప్రశాంతతో రక్తపోటును అధిగమిద్దాం : జిల్లా కలెక్టర్ డా. జి. లక్ష్మీశ

సూర్య - విజయవాడ



మానసిక ప్రశాంతతకు దోహదమైన యోగాసనాలు, ధ్యానం ద్వారా ఒత్తిడినిక తట్టుకుని రక్తపోటుని నివారించుకోవాలని జిల్లా కలెక్టర్ డా. జి. లక్ష్మీశ అన్నారు. ప్రపంచ రక్తపోటు దినోత్సవాన్ని పురస్కరించుకుని జిల్లా వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో శనివారం కలెక్టరేట్‌లో నిర్వహించిన రక్తపోటు శిభిరాన్ని కలెక్టర్ లక్ష్మీశ ప్రారంభించి రక్తపోటు పరీక్షలను చేయించుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జీవనశ్కెలిలో మార్పులు, ఆహార అలవాట్లు నియంత్రణ, శారీరక వ్యాయామం, మానసిక ప్రశాంతత చేకుర్చే యెగాసనాలు, ధ్యానం చేయడం ద్వారా రక్తపోటును నియంత్రించుకోవాల్సిన అవసరం ఉందన్నారు. రక్తపోటు అనేక అనారోగ్య సమస్యలకు దారి తీస్తుందన్నారు. ప్రతి ఒక్కరూ క్రమం తప్పకుండా ఆరోగ్య పరీక్షలు నిర్వహించుకుని రక్తపోటు బారిన పడకుండా స్వీయ నియంత్రణ పద్ధతులను పాటిస్తే ఆరోగ్య వంతమైన జీవనాన్ని గడపవచ్చునన్నారు. ముఖ్యంగా ప్రభుత్వ ఉద్యోగులు ఒకవైపు విధినిర్వహణ మరో వైపు కుటుంబ భాధ్యతల కారణంగా అనారోగ్యానికి గురి అవుతారన్నారు. నిత్య జీవితంలో యోగా, ధ్యానం ఒక భాగంగా కావాలన్నారు. కొంత సమయం యోగాసనాలనకు కేటాయిస్తే మానసిక ప్రశాంతత పొంది రక్తపోటు వంటి వ్యాధుల బారిన పడే అవకాశం ఉండదని కలెక్టర్ లక్ష్మీశ తెలిపారు. కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి ఎం లక్ష్మీనరసింహం, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారిణి డా. యం. సుహాసిని, కలెక్టరేట్ పరిపాలనాధికారి శ్రీనివాసరెడ్డి, వివిధ విభాగాల పర్యవేక్షకులు సిబ్బంది పాల్గొన్నారు.

# నూజివీడు ప్రభుత్వ ఆసుపత్రిలో చలివేంద్రం ప్రారంభం

- స్వర్ణ ఆంధ్ర - స్వచ్ఛ ఆంధ్ర పాటిస్తూ అమలు చేసేందుకు ప్రతిజ్ఞ
- ఏరియా ప్రభుత్వ ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ ఆర్ నరేంద్ర సింగ్

నూజివీడు సూర్య-



పట్టణంలోని ప్రభుత్వ ఏరియా ఆసుపత్రి ఆవరణములో శనివారం చలివేంద్రం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఏరియా ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ ఆర్ నరేంద్ర సింగ్ మాట్లాడుతూ ఆసుపత్రికి వచ్చి సేవలు పొందేవారు, వారితో వచ్చే అందరి కోసం దాహార్తిని తీర్చేందుకు చలివేంద్రాలు ఏర్పాటు చేసినట్లు చెప్పారు. స్వర్ణ ఆంధ్ర - స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో భాగంగానే చలివేంద్రాల ఏర్పాటు చేస్తున్నామన్నారు. ప్రతి నెల మూడవ శనివారం ఆసుపత్రి ఆవరణములో వైద్యులు, వైద్య ఆరోగ్య సిబ్బంది ఐకమత్యంగా స్వర్ణ ఆంధ్ర - స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమం విధిగా నిర్వహిస్తున్నట్లు చెప్పారు. ప్రతిరోజు కొంత సమయం స్వర్ణ ఆంధ్ర - స్వచ్ఛ ఆంధ్ర కోసం కేటాయిస్తున్నట్లు తెలిపారు. వేసవిలో మండుటెండల నేపథ్యంలో మన చుట్టూ ఉండే పక్షులు... మూగ ప్రాణులకు తాగునీటిని అందించటం ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా నిర్వహించాలన్నారు. నిత్యం వ్యక్తిగత పరిశుభ్రత, పరిసరాల పరిశుభ్రత చేపట్టాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన స్వర్ణ ఆంధ్ర - స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలన్నారు. ప్రతి ఒక్కరూ వారి వారి పుట్టినరోజు, వారి ఇళ్లలో, సన్నిహితుల వద్ద నిర్వహించే వేడుకల సందర్భంలోనూ, ఇంటి పెద్దల పేరిట పచ్చని మొక్కలను నాటి వాటిని సంరక్షించాల్సిన బాధ్యత చేపట్టాలన్నారు. పచ్చదనం పరిమళిస్తేనే 100% స్వచ్ఛమైన ప్రాణవాయువు వ్యాప్తి చెందుతుందన్నారు. అభివృద్ధి చెందుతున్న ఆధునిక సమాజంలో చెట్ల శాతం తగ్గిపోవడం మంచిది కాదన్నారు. మొక్కలను నాటి పెంచడం ద్వారా మాత్రమే ప్రాణవాయువును సంరక్షించగలమన్నారు. మన పెద్దలతరం మన కోసం మహా వృక్షాలను, గొప్ప అడవులను ఎలా అందించారో.... అలాగే మన తరవాత తరానికి కూడా మనం అంతే గొప్ప సంపదను అందించాలన్నారు. అప్పుడే మానవ మనుగడ సాధ్యమవుతుందని సోదాహరణంగా వివరించారు. స్వర్ణ ఆంధ్ర - స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా ప్రతి నెల ఒక్కొక్క అంశాన్ని స్వీకరించి.... ఆ ప్రాధాన్యత ప్రకారం నిర్వహించటం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమం నిరంతరాయంగా కొనసాగుతుందని వివరించారు. స్వర్ణ ఆంధ్ర - స్వచ్ఛ ఆంధ్ర అనే కార్యక్రమం నిరంతరం కొనసాగిస్తామని, ఇందుకోసం ప్రతిరోజు సమయం కేటాయిస్తామని ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో ఆర్ఎంఓ డాక్టర్ వి శ్రీనివాస్, ఫిజీషియన్ డాక్టర్ పి శ్రీనివాస్, అనస్తీసియా డాక్టర్ పద్మజా రాణి, ఆర్థోసర్జన్ డాక్టర్ గోపీనాథ్, ఈ ఎన్ టి స్పెషలిస్ట్ డాక్టర్ అజయ్, డాక్టర్ కీర్త నాయక్ డెంటల్ సర్జన్ డాక్టర్ దినేష్, నర్సింగ్ సిబ్బంది పాల్గొన్నారు.

# పరిశుభ్రత ప్రతీ ఒక్కరి జీవితంలో ప్రధాన భాగం కావాలి : కలెక్టర్ వెట్రిసెల్వి

ఏలూరు సూర్య




పరిశుభ్రత ప్రతీ ఒక్కరి జీవితంలో ప్రధానమైన భాగం కావాలని జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి పిలుపునిచ్చారు. స్వఛ్ఆంధ్ర -స్వర్ణాంధ్ర కార్యక్రమంలో భాగంగా ద్వారకాతిరుమల మండలం గుణ్ణంపల్లిలో శనివారం పలు కార్యక్రమాలలో కలెక్టర్ పాల్గొన్నారు. ముందుగా బీట్ ది హీట్ కార్యక్రమంలో భాగంలో గ్రామంలో చలివేంద్రాన్ని ప్రారంభించారు. గ్రామంలో ఏర్పాటుచేసిన వైద్య శిబిరాన్ని సందర్శించారు. అనంతరం పశు వైద్యానికి సంబంధించి ఏర్పాటుచేసిన శిబిరాన్ని పరిశీలించి పశువులకు సంబందించిన మందులను పశుపోషకులు అందజేశారు. ఈ సందర్భంగా స్వచ్ఛంద్ర కాపాల్గొన్నారుకలెక్టర్ పాల్గొని చెత్త నుండి సంపద సృష్టి కేంద్రాన్ని సందర్శించారు. క్లాప్ మిత్రాలు , గ్రీన్ అంబాసిడర్ లను సన్మానించారు. ఈ సందర్భంగా కలెక్టర్ వెట్రిసెల్వి మాట్లాడుతూ వ్యక్తిగత పరిశుభ్రతతో పాటు పరిసరాల పరిశుభ్రత కూడా ప్రతీ ఒక్కరి జీవితంలో భాగం కావాలన్నారు. పరిసరాలు పరిశుభ్రంగా ఉంటే అనారోగ్య పరిస్థితులు దరి చేరవనున్నారు. ప్రతీ ఒక్కరు తడి, పొడి చెత్తలను వేరుచేసి, ఇంటింటికి వచ్చి చెత్త సేకరించే వారికి అందించాలన్నారు. తడిచెత్త నుండి సేంద్రియ ఎరువుల తయారీ ని చేపట్టి చెత్త నుండి సంపద సృష్టించాలన్నారు. రోడ్లపై ఎక్కడా చెత్త లేకుండా పంచాయతీ సిబ్బంది చర్యలు తీసుకోవాలన్నారు. గాంధీజీ కన్న గ్రామ స్వరాజ్యం సంపూర్ణ పారిశుధ్యం నుండే ప్రారంభమవుతుందన్నారు. ప్రజారోగ్యానికి పారిశుధ్య కార్మికులు చేస్తున్న కృషి మరువలేనిదన్నారు. పారిశుద్ధ్య కార్మికులు ప్రతీ రోజు ఇంటింటికి వెళ్లి చెత్త సేకరించి, కంపోస్ట్ యార్డ్ కు తరలించాలని, గ్రామంలో ఎక్కడా రోడ్లపై చెత్త లేకుండా చూడాలన్నారు. స్వచ్ఛ దివస్ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం ఈ శనివారాన్ని 'బీట్ ది హీట్" థీమ్ తో మనం వేసవి వేడిమి నుండి ఇలాంటి కార్యక్రమంను చేపట్టడం జరుగుతోందన్నారు. ఆ మేరకు స్వచ్ఛత వైపు ఒక ముందడుగు వేద్దామన్నారు. వేసవి వేడిమి నుండి ఉపశమనం ఎలా పొందాలి అనే అంశానికి సంబందించి ప్రతి ఒక్కరూ అవగాహన పెంచుకోవాలన్నారు. ఈ సందర్భంగా క్లాప్ మిత్రాలు కె. మహాలక్ష్మణుడు, కె. అనుగ్రహం, బి. బసవయ్య, గ్రీన్ అంబాసిడర్ కె. శామ్యూల్ , పంచాయతీ కార్యదర్శి జి. రామలక్ష్మి లను కలెక్టర్ పూలమాల, దుశ్శాలువాలతో సత్కరించారు. కార్యక్రమంలో జంగారెడ్డిగూడెం ఆర్డీఓ ఎం. వి. రమణ, జిల్లా పంచాయతీ అధికారి కె. అనురాధ, ఎంపిడిఓ పి .వి.వి., ప్రకాష్, తహసీల్దార్ సుబ్బారావు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు

## బాణాసంచా దుకాణం సీజ్

సూర్య - సుండుపల్లి



మండల పరిధిలోని వెంగమ రాజుగారి పల్లి పడమటి భాగాన ఉన్న ఆర్ఆర్ బాణ సంచా దుకాణాన్ని రెవెన్యూ అధికారులు సీజ్ చేసినట్లు తెలిపారు బానసంచా దుకాణానికి ఎటువంటి అనుమతులు లేవని తాసిల్దార్ దైవాదినం దృష్టికి వెళ్లడంతో శనివారం అధికారులు బాణాసంచా దుకాణాన్ని పరిశీలించి ఎటువంటి రికార్డులు లేకపోవడంతో అక్రమంగా టపాసులు నిల్వ ఉంచడంతో అనుమతులు లేవని దుకాణాన్ని సీజ్ చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐ శ్రీనివాసులు నాయక్ వీఆర్వో వెంకటరమణ వీఆర్ఏ లు పాల్గొన్నారు.

## పడమట పోతురాజును పరామర్శించిన కూటమి నాయకులు



సూర్య ప్రతినిధి కృత్తివెన్ను మండలంలో గల చిన్న పాండ్రాక తెలుగు దేశం పార్టీ సీనియర్ నాయకుడు మరియు పాండ్రాక హాస్పిటల్ మాజీ చైర్మన్ పడమ ట పోతురాజును మండల తెలుగుదేశం పార్టీ మరియు కూటమి నాయకులు శనివారం నాడు పరామర్శించారు గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్న పోతురాజును పరామర్శించి ఆరోగ్యం గురించి మరియు యోగక్షేమాల గురించి అడిగి తెలుసుకుని ధైర్యం చెప్పారు ఆయన పూర్తి ఆరోగ్యంతో కోరుకోవాలని ఆకాంక్షించారు. తనను పరామర్శించి ధైర్యం చెప్పిన కూటమి నాయకులకు పోతురాజు ధన్యవాదాలు తెలిపారు

## జనసేన పార్టీ జెండా ఆవిష్కరణ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి..

### -బాపట్ల జనసేన నాయకులు విన్నకోట సురేష్..

సూర్య -బాపట్ల



బాపట్ల పట్టణంలో ఆదివారం నాడు పలుచోట్ల జనసేన పార్టీ జెండా ఆవిష్కరణ కార్యక్రమం ఉంటుందని ఈ కార్యక్రమానికి, జనసేన నాయకులు కార్యకర్తలు వీర మహిళలు అందరూ పాల్గొని జనసేన పార్టీ జెండా దిమ్మె ప్రారంభోత్సవ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని చేయాలని ఆయన కోరారు.. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జనసేన పార్టీ ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు గాదె వెంకటేశ్వరరావు చేతుల మీదగా జనసేన పార్టీ జెండా ఆవిష్కరణ కార్యక్రమం ఆదివారం గుంటూరు ఫ్లైఓవర్ వద్ద ఉదయం 8 గం" లకు ప్రారంభం అవుతుందని ఈ కార్యక్రమానికి అధిక సంఖ్యలో ఎన్డీఏ కూటమి నాయకులు వీర మహిళలు మీడియా మిత్రులు అభిమానులు అందరూ పాల్గొని విజయోత్సవం చేయాలని బాపట్ల జనసేన పార్టీ నాయకులు విన్నకోట సురేష్ ఒక ప్రకటనలో తెలిపారు...

## నూతన దంపతులను ఆశీర్వదించిన మంత్రి రాంప్రసాద్ రెడ్డి

సూర్య - రాజంపేట



రాష్ట్ర రవాణా, క్రీడా, యువజన సర్వీసుల శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి శనివారం రాజంపేట పట్టణంలోని రామచంద్రపురంలో సీనియర్ పాత్రికేయులు ఆంధ్రజ్యోతి రీజనల్ ఇన్‌ఛార్జి ముదాం రామచంద్రయ్య కుమార్తె అనుపమ, వినయ్ దంపతులను రాజంపేటలోని వారి స్వగృహంలో కుటుంబ సభ్యుల సమక్షంలో ఆశీర్వదించారు. ఈ సందర్భంగా సీనియర్ పాత్రికేయులు ముదాం రామచంద్రయ్య మంత్రికి పూల బొకేలతో ఘనస్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో పలువు టిడిపి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## పోరుమామిళ్ల మేజర్ పంచాయతీలో స్వచ్ఛ ఆంధ్ర- స్వర్ణాంధ్ర...

సూర్య - పోరుమామిళ్ల



మండల కేంద్రమైన పోరుమామిళ్ల మేజర్ గ్రామపంచాయతీలో సర్పంచ్ యనమల సుధాకర్ ఆధ్వర్యంలో స్వచ్ఛ ఆంధ్ర స్వర్ణాంధ్ర స్వచ్ఛ దివాస్" థీమ్ బీట్ ది హీట్. కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచ్ యనమల సుధాకర్ మాట్లాడుతూ వడదెబ్బ తగలకుండా జాగ్రత్తలు తీసుకోవాలని ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో పోరుమామిళ్ల మేజర్ పంచాయతీ పంచాయతీ ఈవో పి రవిశంకర్ రెడ్డి. వార్డు మెంబర్లు, సచివాలయం సిబ్బంది. తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో ఇరువురు మృతి

సూర్య - కలసపాడు



మండలంలోని కలసపాడు ఐటిఐ కాలేజ్ దగ్గర శనివారం ఎక్సెల్ బైకు బొల్లోరా వాహనం ఢీకొని ఎక్సెల్ బైక్ లో ఉన్న ఇద్దరు మృతి చెందారు. వివరాల్లోకి వెళితే కలసపాడు మండలం సింగరాయపల్లి గ్రామానికి చెందిన తలారి జస్వంత్ (14) అతని అవ్వ ఎంబడి సౌరమ్మ(45) ఇరువురు కలసపాడు నుంచి సింగరాయపల్లెకు వెళుతుండగా ఐటిఐ కాలేజ్ దగ్గర ఎక్సెల్ బైకు బొలెరో వాహనం ఢీకొని అక్కడికక్కడే మృతి చెందారు సింగరాయపల్లిలో జరిగే తిరుణాలకు సరుకుల నిమిత్తం కలసపాడు నుంచి ఇంటికి వెళుతుండగా మరోవైపు బొలెరో వాహనం చెన్నుపల్లి నుంచి గొర్రెలు తీసుకొని సంతకు వెళుతుండగా ఐటిఐ కాలేజ్ దగ్గర ప్రమాదం జరిగిందని పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకొని కేసు దర్యాప్తు చేసి విచారిస్తున్నట్లు కలసపాడు ఎస్సై ఎల్ తిమోతి తెలిపారు.



## భువనగిరి శ్రీలక్ష్మి నరసింహ స్వామిని దర్శించుకున్న - ఎంపీ మేడా రఘునాథ రెడ్డి

### - కుంభం,మేళతాళలతో ఆహ్వానం పలికిన ఆలయ కమిటీ మెంబర్స్

సూర్య – రాజంపేట టౌన్

రాజంపేట మండలం, భువనగిరి ఆలయ కమిటీ సభ్యుల ఆహ్వానం మేరకు యం.పి రాజ్యసభ సభ్యులు మేడా రఘునాథ రెడ్డి, రాజంపేట నియోజకవర్గం నాయకులు అకేపాటి అనిల్ కుమార్ రెడ్డి రాజంపేట మున్సిపల్ చైర్మన్ పోలా. శ్రీనివాస్ రెడ్డి మరియు యోగీశ్వర్ రెడ్డి భువనగిరి శ్రీ లక్ష్మి నరసింహ స్వామినిదర్శించుకుని ప్రత్యేక పూజ కార్యక్రమాల్లో పాల్గొన్నారు. అనంతరం స్వామి వారి తీర్థప్రసాదాలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో కంబాయిగారి నరసింహులు, ఆలయ ధర్మకర్తలు అయిన పూల హరిప్రసాద్, కావేరి గారి వెంకటరమణ, టైల్స్ నరసింహ, నామాల రాజశేఖర్, మన్నేరు లక్ష్మీ నరసయ్య, కొమ్మూరు సుబ్బ నరసయ్య లు మరియు గ్రామ ప్రజలు కంబాయిగారి లక్ష్మయ్య కంబాయిగారి సుబ్రహ్మణ్యం మన్నేరు నాగ నరసింహులు, ముక్కయ్య గారి జయరాం, నరసింహ కొరివి హేమంత్ ముత్యాల తేజ, కె.లోకేష్ తదితరులు పాల్గొన్నారు.

# కన్నుల పండుగగా వెంకటేశ్వర స్వామి రథోత్సవం

- గోవింద నామస్మరణతో మార్మోగిన జమ్మలమడుగు
- వెల్లి విరిసిన మతసామరస్యం
- వేలాదిమంది భక్తులతో కిక్కిరిసిన జమ్మలమడుగు రథోత్సవం

సూర్య – జమ్మలమడుగు

జమ్మలమడుగు పట్టణంలోని నారాపుర వెంకటేశ్వర స్వామి తిరుణాల సందర్భంగా ఈరోజు పట్టణంలోని వెంకటేశ్వర స్వామి దేవాలయం వద్ద రాష్ట్ర విప్ జమ్మలమడుగు శాసన సభ్యులు ఆది నారాయణ రెడ్డి మరియు బిజెపి నాయకులు శివ నారాయణ రెడ్డి,నియోజక వర్గ టిడిపి ఇన్ ఛార్జి చడిపిరాళ్ల భూపేష్ రెడ్డి, వేలాది మంది భక్తుల సమక్షంలో స్వామి వారి రథానికి ప్రత్యేక పూజలు చేసి టెంకాయ కొట్టి రథోత్సవం ప్రారంభించారు. ఈ సందర్భంగా వేలాది మంది భక్తుల నడుమ వేంకటేశ్వర స్వామి రథోత్సవం బయలు దేరింది. ఈ రథోత్సవంలో వేలాదిమంది యువకులు, భక్తులు, మహిళలు, చిన్నారులు గోవింద నామ స్మరణతో స్వామివారి రథాన్ని లాగుతూ కన్నుల పండుగగా స్వామి వారి రథోత్సవం నిర్వహించారు. ఈ రథోత్సవం వెంట భక్తులకు ఏలాంటి అసౌకర్యాలు కలుగకుండా జమ్మలమడుగు డిఎస్పి వెంకటేశ్వర రావు, అర్బన్ సీఐ లింగప్పలు ఇంకా పలువులు సిఐలు, ఎస్ఐలు, పోలీసు సిబ్బందితో ప్రత్యేకంగా భద్రతా వలయంగా ఏర్పడి ఏలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా ప్రశాంతంగా రథోత్సవం నిర్వహించేలా



పర్యవేక్షించారు. రథోత్సవం వెంట భక్తులకు చల్లటి త్రాగునీరు, మజ్జిగ పానీయాలు అందజేశారు.

**మతసామరస్యం వెల్లి విరిసిన వేళ ...**

జమ్మలమడుగు పట్టణంలోని నారాపుర వెంకటేశ్వర స్వామి రథోత్సవంలో పట్టణంలోని ఆయా మసీదుల, ముస్లిం మదరసాల పీఠాధిపతులు, వందలాది మంది ముస్లిం సోదరులు కలిసి రథోత్సవంలో పాల్గొన్నారు. స్థానిక పాత బస్టాండ్ లో ప్రత్యేక షెల్టర్ ఏర్పాటు చేసి ఈరథోత్సవంలో పాల్గొన్న భక్తులకు చల్లని త్రాగునీరు, మజ్జిగ, మిఠాయి, స్వీట్లు పంపిణీ చేశారు. రథోత్సవంలో పాల్గొన్న భక్తులకు గులాబీ పూలు అందించి వారిపై గులాబీ పువ్వులు చల్లుతూ రథోత్సవంలో కొనసాగారు. అంటూ నినాదాలు చేస్తూ రథోత్సవంలో పాల్గొన్నారు. ప్రస్తుతం భారత్, పాకిస్తాన్ మధ్య జరుగుతున్న వ్యతిరేక చర్యలకు దీటుగా జమ్మలమడుగు పట్టణంలో హిందువులు ముస్లింలు వేరువేరు కాదని కుల మతాలకతీతంగా ప్రతి ఒక్కరూ కలిసి మెలిసి అన్నదమ్ముల లాగా జీవిస్తున్నారని తెలిపారు. అనంతరం మున్సిపల్ కమిషనర్ వెంకటరామిరెడ్డి, కొండాపురం మండల బిజెపి నాయకులు శివ నారాయణ రెడ్డి, పలువురు అధికారులకు, నాయకులకు ముస్లిం మైనార్టీ నాయకులు శాలువాలతో సన్మానం చేసి స్వీట్లు అందజేశారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ ముల్లా జానీ, ముస్లిం మైనారిటీ నాయకులు షేక్ మక్బూల్ భాష, షేక్ ఉస్మాన్ భాష, పఠాన్ సర్దార్ ఖాన్, వందల సంఖ్యలో ముస్లిం మైనార్టీ సోదరులు వేలాది సంఖ్యలో హిందువులు భక్తులు పాల్గొన్నారు.

# కనుమరుగవుతున్న వ్యవసాయ బావులు...!!

సూర్య – జమ్మలమడుగు



వేసవికాలం వచ్చింది అంటే సరదాగా ఈత కొట్టడం ఈత నేర్చుకోవడం గ్రామీణ ప్రాంతాల్లో ఎక్కువగా కనిపిస్తుంది. వ్యవసాయ బావులు కూడా గ్రామీణ ప్రాంతాల్లో ఎక్కువగా కనిపిస్తూ ఉంటాయి. అనేకమంది తమ పిల్లలకు వ్యవసాయ బావిలో ఈత నేర్పించడం పరిపాటిగా సాగుతుంది. ఇటీవల కాలంలో వ్యవసాయ బావుల్లో ప్రమాదవశాత్తు పడిపోయి లేక ఈత రాకపోయినా బావుల్లోకి దిగి చనిపోతున్న సంఘటనలు అనేకం చోటుచేసు కుంటున్నాయి.. ఇటీవల కాలంలో వర్షాభావ పరిస్థితుల కారణంగా వ్యవసాయ బావుల్లో నీరు సక్రమంగా లేకపోవడం వ్యవసాయ సాగుకు సరిపడా నీరు అందించకపోవడంతో అనేకమంది రైతులు తమ పంట పొలాల్లో బోర్లు వేసుకుంటున్నారు. వందలకొద్దీ అడుగుల లోతులో బోర్లు వేస్తూ తమ పంట పొలాలను సాగు చేసుకుంటు న్నారు. ఈ క్రమంలో అనేకమంది రైతులు వ్యవసాయ బావుల గురించి పట్టించుకోవటం మర్చిపోయారు. గతంలో రైతులు వ్యవసాయ బావులకు ప్రతి సంవత్సరం మరమ్మత్తులు చేయటం రక్షణ ఏర్పాట్లు చేసుకునే వారు. బావిలోకి దిగటానికి మెట్ల సౌకర్యం ఏర్పాటు చేసుకునేవారు. ప్రస్తుతం ఆ పరిస్థితులు కనిపించడం లేదు. బావుల చుట్టూ చెత్తాచెదారం కంపచెట్లు పెరిగి ఉండటం దిగటానికి కూడా అవకాశం లేకుండా ప్రస్తుత బావులు ఉన్నాయి. గతంలో మెట్ల సౌకర్యం వల్ల బావిలోకి దిగి నీరు తెచ్చుకునేవారు. ప్రస్తుతం వ్యవసాయ బావులకు ఆ పరిస్థితులు లేవు. అనేక ప్రాంతాల్లో వ్యవసాయ బావులు శిథిలావస్థకు చేరుకొని ఉన్నాయి. తెలిసి తెలియక బావిలోకి దిగే ప్రయత్నం చేస్తున్న నేపథ్యంలో అనేకమంది జారీ పడిపోయి ప్రాణాలు పోగొట్టుకుంటు న్నారు. ఈత సరదా వల్ల అనేకమంది. మరణిస్తున్నారు. వేసవిలో పశువులు సైతం నీటి కోసం బావి దగ్గరికి వెళ్లి అందులో పడిపోయి మరణిస్తున్న సంఘటనలు అనేకముగా జరుగుతున్నాయి. తల్లిదండ్రులు జాగ్రత్తలు తీసుకోవాలి అంటున్న నిపుణులు వేసవికాలం రోజుల్లో వ్యవసాయ పొలాల వద్ద ఎవరు ఉండరు. వ్యవసాయ పనులు పూర్తయిన నేపథ్యంలో వ్యవసాయ బావుల వద్ద కూడా ఎవరు కనిపించరు. ఈ నేపథ్యంలో తల్లిదండ్రులు పిల్లలను వ్యవసాయ బావుల వద్దకు ఒంటరిగా పంపటం శ్రేయస్కరం కాదు. ఈత వచ్చినప్పటికీ బావిలోకి దిగి తిరిగి పైకి రావడం సాధ్యమ య్యే పని కాదు. వ్యవసాయ బావి ఒడ్డులు కూడా సక్రమంగా ఉండవు. ఈ నేపథ్యంలో ప్రమాదాలు జరిగే అవకాశాలు ఎక్కువగా ఉంటాయి. పాత బావులు చాలా ప్రమాదకరంగా ఉన్న పరిస్థితులు కనిపిస్తున్నాయి. అదేవిధంగా వ్యవసాయ బావుల వద్ద విద్యుత్ మోటర్లు కూడా ఉంటాయి. విద్యుత్ షాక్ తగిలే అవకాశం కూడా ఉంటుంది. తల్లిదండ్రులు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని పలువురు అభిప్రాయపడుతున్నారు.

# అర్హులైన ప్రతి జర్నలిస్టుకు అక్రిడిటేషన్ మంజూరు చేయాలి

### - ఎపి జర్నలిస్ట్స్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు జాలే వాసు దేవనాయుడు

సూర్య – కడప అర్బన్



రాష్ట్రంలో అర్హులైన ప్రతి జర్నలిస్టుకు అక్రిడిటేషన్ కార్డు అందజేయాలని ఆంధ్రప్రదేశ్ జర్నలిస్ట్స్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు జాలే వాసుదేవ నాయుడు పేర్కొన్నారు. ఆంధ్రప్రదేశ్ జర్నలిస్ట్స్ యూనియన్ ఫర్ ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా , ఆల్ ఇండియా న్యూస్ పేపర్ ఎంప్లాయిస్ ఫెడరేషన్ (న్యూఢిల్లీ) అఫిలియేటెడ్ యూనియన్ ఆధ్వర్యంలో శనివారం కడపలో జిల్లా అడ్హాక్ కమిటీ సమావేశం నిర్వహించబడింది. ఈ సమావేశంలో ఏపీజేయూ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ జాలే వాసుదేవ నాయుడు, కడప జిల్లా పూర్వ అధ్యక్షుడు, ప్రస్తుత అడ్హాక్ కమిటీ కన్వీనర్ అల్లం రంగనాయకులు, రాష్ట్ర నాయ కులు జె. భరత్ కృష్ణ, ఏ. భాస్కర్, కె. పృథ్వీ, టి. పవన్ తదితర నాయకులు, సభ్యులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం మీడియా అక్రిడిటేషన్ 2025 నిబంధనల రూపకల్పన కోసం హౌసింగ్ , సమాచార శాఖ మంత్రి కొలుసు పార్థసారధి, టూరిజం, సినిమా, ఫోటోగ్రఫీ శాఖ మంత్రి కందుల దుర్గేశ్, ఫైనాన్స్, ప్లానింగ్, లెజిస్లేటివ్ శాఖ మంత్రి పయ్యావుల కేశవ్ లతో త్రిసభ్య మంత్రి కమిటీని నియమించిన నేపథ్యంలో ఈ నిర్ణయాన్ని ఏపీజేయూ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ జాలే వాసుదేవ నాయుడు, ప్రధాన కార్యదర్శి చలాది పూర్ణచంద్రరావు స్వాగతించారు. మీడియా అక్రిడిటేషన్ జి.ఓ రూపకల్పన సమయంలో జర్నలిజం విలువలు పరిరక్షించేందుకు అవసరమైన నిబంధనలను రూపొందించాలని, నూతనంగా వస్తున్న మీడియా వేదికల పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని, పాత జి.ఓలను రిఫరెన్స్‌గా కాకుండా, ఆధునిక అవసరాలకు అనుగుణంగా కొత్త జి.ఓను రూపొందించాలని వారు ప్రభుత్వాన్ని కోరారు. అలాగే మండల, జిల్లా, రాష్ట్ర స్థాయిలో పనిచేస్తున్న అర్హత కలిగిన విలేకర్లందరికీ అక్రిడిటేషన్లు జారీ చేసేలా స్పష్టమైన మార్గదర్శకాలను రూపొందించాలని సూచించారు. ఈసమావేశంలో కడప ,అన్నమయ్య జిల్లాల్లో నెల రోజుల వ్యవధిలో పూర్తిస్థాయి జిల్లా కమిటీలను ఏర్పాటు చేయాలని రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ వాసుదేవ నాయుడు ఇందుకోసం ఏర్పాటు చేసిన అడ్హాక్ కమిటీ కన్వీనర్ అల్లం రంగనాయకులును ప్రత్యేకంగా ఆదేశించారు. ఈ సందర్భంలో రాష్ట్ర అధ్యక్షుడు వాసుదేవ నాయుడు, రాష్ట్ర కార్యదర్శి పూర్ణచంద్రరావు కలిసి ఈ నిర్ణయం తీసుకున్నట్లు సమావేశంలో ప్రకటించారు. అదే విధంగా ఉమ్మడి రాష్ట్రంలో రెండవ యూనియన్‌గా గుర్తింపు పొందిన ఏపీజేయూ తన 35వ వార్షికోత్సవాన్ని ఇటీవల కూచిపూ డిలో ఘనంగా నిర్వహించిందని, త్వరలో తిరుపతిలో ప్రాంతీయ సభ, అనంతరం అరకులో 35వ మహాసభ నిర్వహణకు ఏర్పాట్లు జరుగుతున్నాయని తెలిపారు.

# బ్రహ్మంగారిమఠంలో స్వచ్ఛ ఆంధ్ర - స్వర్ణ ఆంధ్ర పై అవగాహన ర్యాలీ

### - మే మాసం థీమ్ బీట్ ద హీట్

సూర్య – బ్రహ్మంగారిమఠం




ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన స్వచ్ఛ ఆంధ్ర – స్వర్ణాంధ్ర అవగాహన ర్యాలీ కార్యక్రమంను శనివారం బ్రహ్మంగారిమఠం లోని నాలుగు రోడ్ల కూడలిలో ఉత్సాహభరితంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజా ప్రతినిధులు, ప్రభుత్వ అధికారులు, నాయకులు ,స్థానికులు పాల్గొన్నారు. ఈ క్రమంలో స్వచ్ఛతపై చైతన్యాన్ని కలిగించే ర్యాలీ నిర్వహించారు. అలాగే నినాదాలు, బానర్లతో సాగిన ఈ ర్యాలీ స్థానిక ప్రజలలో స్ఫూర్తిని నింపింది. అనంతరం నాలుగు రోడ్ల కూడలిలో ఏర్పాటు చేసిన స్వచ్ఛ ఆంధ్ర – స్వర్ణాంధ్ర సాధనకు సంబంధించి ప్రతిజ్ఞ చేపట్టారు. ఈ విధంగా వారు నేను, నా పరిసరాల పరిశుభ్రత కొరకు ప్రతిరోజు కొంత సమయం కేటాయిస్తానాన్ని తన వంతు కృషిగా స్వచ్ఛత కార్యక్రమాల కొరకు శ్రమదానం చేసి పరిశుభ్ర ఆంధ్ర ప్రదేశ్ సాధించే సంకల్పానికి కట్టుబడి ఉంటానని ఈరోజు పరిశుభ్రత గురించి నేను వేసిన ఈ ముందడుగు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని శుభ్రపరచడంలో సహాయం చేస్తుందని నమ్ముతూ ఈ రోజు నుండి నాతోటి వారికి కూడా "స్వచ్ఛతపై మరియు పచ్చదనం పెంపొందించుటకు అలాగే గ్రీన్ ఎనర్జీ" పై అవగాహన కల్పించే దిశగా ప్రయత్నిస్తానని మన ఆంధ్రప్రదేశ్ ను స్వచ్ఛ ఆంధ్ర ప్రదేశ్ గా తీర్చిదిద్దేటట్లుగా నా వంతు కృషి చేస్తానని ప్రమాణం చేస్తున్నానని ప్రతిజ్ఞ చేశారు. ఈ సందర్భంగా డాక్టర్ సంపత్ కుమార్ మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రతినెల మూడవ శనివారం నాడు స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమాన్ని నిర్వహిస్తుంది దీనిలో భాగంగా ఈ మాసం థీమ్ "బీట్ ద హీట్" పై అవగాహన కల్పిస్తూ ఎండ వేడి నుంచి రక్షణ పొందేందుకు తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి వారు ఈ రూపంలో తెలియజేశారు. అలాగే టీడీపీ మండల అధ్యక్షులు చెన్నుపల్లి సుబ్బారెడ్డి, మండల నాయకులు ఎస్సార్ శ్రీనివాసులురెడ్డి మాట్లాడుతూ మన పరిసరాలను శుభ్రపరచడంలో అభివృద్ధిలో పరిశుభ్రతకు కీలక స్థానం ఉందని, ప్రతి ఒక్క ఇంటిలో పిల్లలకు చిన్నతనంలోనే పరిశుభ్రతపై అవగాహన కలిగించాలన్నారు. అలాగే ఏవో మల్లికార్జునరావు మాట్లాడుతూ స్వచ్ఛత కార్యక్రమాలు గ్రామ అభివృద్ధికి బలమైన పునాది అని ప్రతి ఒక్కరూ ఇందులో చురుకుగా పాల్గొనాలి అని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సోమిరెడ్డిపల్లి సర్పంచ్ సుదర్శన్ రెడ్డి, చిలమల నారాయణ, పూజ శివ యాదవ్, మండల టీడీపీ ఉపాధ్యక్షుడు శీలం నరసింహ గౌడ్, వైద్యాధికారి సంపత్ కుమార్, సోమిరెడ్డి పల్లె పంచాయతీ కార్యదర్శి ప్రభాకర్, జూనియర్ అసిస్టెంట్ సుజనేంద్ర, సచివాలయ ఉద్యోగులు, పంచాయతీరాజ్ సిబ్బంది, ఆర్డబ్ల్యూఎస్ సిబ్బంది, వెలుగు ఆఫీస్ సిబ్బంది, వైద్య సిబ్బంది, ఆశ వర్కర్లు ప్రజలు తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# ప్రథమ శ్రేణి గ్రంథాలయములో మ్యాజిక్ షో ప్రదర్శన

సూర్య – ప్రొద్దుటూరు




స్థానిక పట్టణం లోని ప్రథమ శ్రేణి శాఖ గ్రంథాలయం నందు వేసవిజ్ఞాన శిబిరం కార్యక్రమం లో భాగంగా మ్యాజిక్ షో ను మెజీషియన్ హరి రామ తో ఎస్ టి యు వైస్ ప్రెసిడెంట్ రషీదు స్కూల్ అసిస్టెంట్ సహకారంతో నిర్వహించారు. స్టేట్ టీచర్స్ ఫెడరేషన్ వైస్ ప్రెసిడెంట్ శ్రీ రషీద్ మాట్లాడుతూ జ్ఞానం – విజ్ఞానం –వినోదం –సృజనాత్మకత ఇవి మనిషిని ఎంతో గొప్ప స్థాయికి తీసుకెళ్తాయని విద్యార్థులకు తెలిపినారు అదేవిధంగా గుడ్డిగా దేనిని నమ్మకూడదు శాస్త్రీయ దృక్పథంతో ఆలోచించి ముందుకెళ్లాలి అని తెలిపారు. విజ్ఞానవంతుడు గొప్పవాడుగా కావడానికి ఎప్పుడు ప్రయత్నిస్తూనే ఉంటాడు విద్యార్థులుగా మీరు విజ్ఞానవంతులుగా ముందుకు పోవాలి అని పేర్కొన్నాడు నిమిషం చాలా చిన్నది అది నిన్ను విడిస్తే తిరిగిరాదు విజ్ఞానం ఎంతో పెద్దది పంచితే తరిగిపోదు అందుకు మీరు విజ్ఞానమును సంపాదించుకోండి అని విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడినాడు మ్యాజిక్ షో ను విద్యార్థులు ఎంతో ఆశ్చర్యంగా ఆసక్తిగా ఆనందంతో తిలకించారు. ముఖ్యంగా ఈ మ్యాజిక్ షో మూఢనమ్మకాలను నివృత్తి చేయడం దీని యొక్క ముఖ్య ఉద్దేశము స్టేట్ వైస్ ప్రెసిడెంట్ హాజరయ్యారు అనంతరము మ్యాజిక్ షో హరె రామ మెజీషియన్ కి స్టేట్ టీచర్స్ ఫెడరేషన్ వైస్ ప్రెసిడెంట్ రసీదు కి దృశ్యాలువతో సత్కరించడమైనది ఈ కార్యక్రమము తిరుపతమ్మ ప్రథమ శ్రేణి గ్రంథాలయ అధికారిని ఆధ్వర్యంలో నిర్వహించారు.

# మొక్కలు నాటండి - పర్యావరణాన్ని కాపాడండి

### - టిడిపి జిల్లా అధ్యక్షుడు శ్రీనివాస్ రెడ్డి

సూర్య – కడప అర్బన్



ప్రతి ఒక్కరు మొక్కలు నాటాలని తద్వారా పర్యావరణాన్ని కాపాడుకోవాలని పోలీట్ బ్యూరో సభ్యుడు టిడిపి జిల్లా అధ్యక్షుడు శ్రీనివాస్ రెడ్డి పిలుపు నిచ్చారు. నగరంలోని 47వ డివిజన్ సచివాలయం లో స్వర్ణఆంధ్ర 2024 లో భాగంగా నిర్వహించిన హెల్త్ క్యాంప్, "బీట్ ది హీట్" కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈకార్యక్రమంలో కమిషనర్ మనోజ్ కుమార్ రెడ్డి , అదనపు కమిషనర్ రాకేష్ పాల్గొని, ప్రజలకు ఆరోగ్య సేవలను అందిస్తూ వేసవిలో వేడి ప్రభావాన్ని తగ్గించడానికి అవగాహన కల్పించారు. వేసవిలో ఆరోగ్యాన్ని కాపాడుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత తగిన జాగ్రత్తలు పాటించడం ద్వారా ఆరోగ్య సమస్యలను నివారించవచ్చని శ్రీనివాసరెడ్డి పేర్కొన్నారు.

# వేసవి నుండి రక్షణపై అవగాహన సమావేశం..

సూర్య– పోరుమామిళ్ల




రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు విజన్ 2047 లో భాగంగా పోరుమామిళ్ల మండలం లోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో స్వర్ణాంధ్ర–స్వచ్ఛాంధ్ర కో ఆర్డినేటర్ ఆద్వర్యంలో వేసవి నుండి రక్షణ పై అవగాహన కార్యక్రమాన్ని ప్రిన్సిపాల్ డాక్టర్ టి. శ్యామ్యూల్ డేవిడ్ రాజ్ అధ్యక్షతన" బీట్ ద హిట్ " అనే విషయంపై అవగాహన సమావేశం నిర్వహించారు. ఈ అవగాహన సమావేశానికి ముఖ్య అతిథిగా టేకూరుపేట హెచ్ ఇ సరస్వతి పాల్గొని ఎండల తీవ్రత నుండి రక్షించకునే విషయాలను విధ్యార్థులకు తెలియజేశారు. అనంతరం ఈ విధ్యార్థులకు ఓఆర్యస్ ప్యాకెట్లు పంపిణీ చేసి. కళాశాల ప్రాంగణము నుండి ప్రధాన రహదారి వద్దకు ప్లకార్డులు ప్రదర్శిస్తు. నినదాలు చేస్తు ర్యాలి నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు డాక్టర్ సులోచన. డాక్టర్ వెంకట రావు. శ్రీధర మూర్తి. శివారెడ్డి. పర్వీన్. శోభన్ బాబు. కల్యాన్ కుమార్. డాక్టర్ హరిబాబు. సబిత. గురమ్మ. నరసింహా రెడ్డి. యంబడి ఈశ్వరయ్య. మరియు అధ్యాపకేతర సిబ్బంది పాల్గొన్నారు.

# లింగాల మండల కేంద్రంలో ఆధార్ సెంటర్ ప్రారంభించాలి

సూర్య – లింగాల



లింగాల మండల కేంద్రంలో లింగాల సచివాలయంలో గతంలో ఆధార్ సెంటర్ ఉండేది అయితే దాదాపు రెండు సంవత్సరాల నుండి ఆధార్ సెంటర్ పనిచేయడం లేదు లింగాల సచివాలయంలో డిజిటల్ అసిస్టెంట్ రాజీనామా చేయడంతో ఆ పదవిలో ఎవరు రాకపోవడంతో ఆధార్ సెంటర్ శాశ్వతంగా మూతవేశారు మండల వ్యాప్తంగా ప్రజలందరూ చాలా ఇబ్బందులు పడుతున్నారు ఇక్కడ ఆధార్ సెంటర్ ఉంటే మండల కేంద్రం కాబట్టి చుట్టుపక్కల దాదాపు 26 గ్రామాల ప్రజలకు మేలు జరుగుతుందని ప్రజలు కోరుకుంటున్నారు ఇప్పుడు కొత్త రేషన్ కార్డుల కోసం మరియు పాత వాటిని అప్డేట్ చేసుకోవడం కోసం ఈ కేవైసీ తప్పనిసరి అని అధికారులు చెబుతుండడంతో ప్రజలు ఆధార్ సెంటర్ లేక పులివెందులకు వెళ్లి ఇబ్బందులు గురవుతున్నారు కావున అధికారులు ఇప్పటికైనా స్పందించి ఆధార్ సెంటర్ ను ప్రారంభించవలసిందిగా ప్రజలు కోరుకుంటున్నారు అలాగే డిజిటల్ అసిస్టెంట్ పోస్టును కూడా భర్తీ చేయాలని కోరుకుంటున్నారు.

# ఘనంగా ఆది పరాశక్తి అమ్మకు పూజలు అభిషేకములు

సూర్య – సుండుపల్లి



మండల కేంద్రానికి సమీపంలోని ఎగువ ఈడిగపల్లి దక్షిణ బాగాన వెలసి ఉన్న ఆది పరాశక్తి అమ్మతిరుణాల ఉత్సవాల లో భాగంగా అమ్మవారికి ప్రత్యేక పూజలు అభిషేకం నిర్వహించారుఉదయం అమ్మవారికి పుట్ట బంగారు తెచ్చి పూజించడంతోపాటు పొంగు బాలు పెట్టుట కార్యక్రమాలు సాంప్రదాయవద్దంగా చేపట్టారు అనంతరం తొలి బాణం లో భాగంగా గంప సాంగము తీసుకొచ్చి సాంప్రదాయబద్ధంగా పూజలు చేశారు సాయంత్రం అమ్మవారి కథ కాలక్షేపంతో పాటు భజన కార్యక్రమాలు ఏర్పాటు చేశారు ఈ సందర్భంగా గ్రామంలోని ప్రజలందరూ పాల్గొని అమ్మవారిని దర్శించుకున్నారు.

# దానధర్మాలు చేయండి పుణ్య లోకాలు చేరండి

### - నూరుల ట్రస్ట్ అధినేత అబ్దుల్ సుహాన్

సూర్య – ఒంటిమిట్ట



పేదలకు సేవ చేయడమే నూరుల్లా ఇస్లామిక్ ట్రస్టు ముఖ్య ఉద్దేశమని ట్రస్ట్ అధ్యక్షుడు అబ్దుల్ సుభాన్ పేర్కొన్నారు. ఒంటిమిట్ట మండల పరిధిలోని మలకాటి పల్లి క్రాస్ వద్దగల మదరసా లో పెన్షన్ల పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. నిరుపేదలకు, ఇమాములకు, మౌజాములకు కుల మతాలకు అతీతంగా పెన్షన్ల పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. అలాగే నిత్యావసర వస్తువైన ఒట్టి మిరప కాయలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలందరూ ఆరోగ్యంగా ఉండేందుకే ఆయుర్వేద వైద్యశాల ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. ఆయుర్వేద వైద్యంతో ఎన్నో రకాల జబ్బులు నయం అవుతాయని ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. కార్యక్రమంలో ట్రస్ట్ సభ్యులు పాల్గొన్నారు.

సూర్య
విజయవాడ
ఆదివారం 18
మే 2025

# ప్రజా సమస్యల పరిష్కారాని కే ప్రభుత్వం అధిక ప్రాధాన్యత : రాష్ట్ర మంత్రి రాంప్రసాద్ రెడ్డి

సూర్య - చిన్నమండెం

రాష్ట్ర ప్రభుత్వం ప్రజా సమస్యల పరిష్కారానికి అధిక ప్రాధాన్యతనిస్తోందని అధికారులు ప్రజా సమస్యలను నిర్లక్ష్యం చేయకుండా ఎప్పటికప్పుడు పరిష్కరించాలని రాష్ట్ర రవాణా, క్రీడా, యువజన సర్వీసుల శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి పేర్కొన్నారు. శనివారం చిన్నమండెం మండలం, బోరెడ్డి గారిపల్లెలోని తమ నివాసంలో మంత్రి ప్రజా దర్బార్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.... జిల్లాలో పనిచేస్తున్న వివిధ శాఖల అధికారులు ప్రజా సమస్యల పరిష్కారానికి అధిక ప్రాధాన్యతని చ్చి వారి సమస్యలు పరిష్కరించాలన్నారు.సమస్యలు పరిష్కరించినప్పుడే ప్రజలకు అధికారులపై నమ్మకం ఏర్పడుతుందన్నారు. గత ప్రభుత్వ నిర్లక్ష్య కారణంగా ప్రజలు తమ సమస్యలు పరిష్కారానికి నోచుకోక ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొన్నారని కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత బాధితుల సమస్యలు అక్కడికక్కడే పరిష్కరించి వారికి న్యాయం చేయడం జరుగుతుందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఏ ఒక్కరు కూడా సమస్యలతో బాధపడకూడదనే ఉద్దేశంతో ముందుకు వెళుతుందని అధికారులందరూ ఈ విషయాన్ని దృష్టిలో ఉంచుకొని ప్రజల సమస్యలను నిర్లక్ష్యం చేయకుండా ఎప్పటికప్పుడు పరిష్కరించి వారికి న్యాయం చేయాలన్నారు. ఈ సందర్భంగా మంత్రి జిల్లా నలుమూలల నుంచి వచ్చిన బాధితుల అర్జీలు స్వీకరించి వారి సమస్యలు అక్కడికక్కడే పరిష్కరించారు.



# రాయచోటి ని చెత్త రహిత మున్సిపాలిటీగా తీర్చిదిద్దాలి

- పట్టణంలో పచ్చదనాన్ని పెంపొందించాలి
- "స్వచ్ఛ ఆంధ్ర - స్వర్ణాంధ్ర"లో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలి
- రాష్ట్ర మంత్రి రాంప్రసాద్ రెడ్డి, కలెక్టర్ శ్రీధర్







సూర్య బ్యూరో - రాయచోటి

రాయచోటి పట్టణాన్ని చెత్త రహిత మున్సిపాలిటీగా తీర్చిదిద్ది పట్టణంలో పచ్చదనాన్ని పెంపొందించాలని, స్వచ్ఛ ఆంధ్ర - స్వర్ణాంధ్ర"లో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని రాష్ట్ర రవాణా, క్రీడా, యువజన సర్వీసుల శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి, జిల్లా కలెక్టర్ శ్రీధర్ లు పేర్కొన్నారు. శనివారం రాయచోటి పట్టణంలోని ఎస్ఎన్ కాలనీ మోర్ మార్కెట్ సమీపంలో నిర్వహించిన "స్వచ్ఛ ఆంధ్ర - స్వర్ణాంధ్ర"కార్యక్రమంలో భాగంగా మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి, జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరితో కలిసి మొక్కలు నాటారు.ఈ సందర్భంగా రాష్ట్ర రవాణా, యువజన క్రీడ శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ... రాయచోటి పట్టణంలోని ప్రతి ఒక్కరూ మన ఇంటితో పాటు పరిసర ప్రాంతాలను పరిశుభ్రంగా ఉంచుకుంటూ పర్యావరణ పరిరక్షణలో భాగస్వాములు కావాలన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు ప్రతి నెల మూడవ శనివారం "స్వచ్ఛ ఆంధ్ర - స్వర్ణాంధ్ర"కార్యక్రమాన్ని రాష్ట్ర వ్యాప్తంగా గత 3, నెలల నుంచి అన్ని నివాసిత ప్రాంతాలు, గ్రామ పంచాయతీలు, మున్సిపాలిటీలు, పాఠశాలలు, ఆసుపత్రులు ,బస్ స్టాపులు, రైల్వే స్టేషన్ లు, పరిశ్రమలు తదితర ప్రభుత్వ, ప్రైవేటు కార్యాలయాల్లో పరిశుభ్రత కార్యక్రమాలను ముమ్మరంగా చేపట్టడం జరుగుతుందన్నారు. పర్యావరణ పరిరక్షణ అంశంలో భాగంగా పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడంతో పాటు ఇంటి పరిసర ప్రాంతాలలో మొక్కలు నాటి పట్టణంలో పచ్చదనాన్ని పెంపొందించాలన్నారు. హెల్తీ స్టేట్- హ్యాపీ స్టేట్ లో భాగంగా ప్రజలు ఎప్పుడు ఆరోగ్యంగా, ఆనందంగా, సంతోషంగా ఉండాలని మంత్రి ఆకాంక్షించారు. మున్సిపాలిటీ వారు ప్రతి ఇంటి నుండి సేకరించిన చెత్తను తడి, పొడి చెత్తగా విభజించి తడి చెత్త నుంచి కంపోస్ట్ తయారు చేసి సంపద సృష్టించే కార్యక్రమం చేపట్టాలన్నారు. "స్వచ్ఛ ఆంధ్ర - స్వర్ణాంధ్ర"కార్యక్రమంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములై ప్రభుత్వం సంకల్పించిన లక్ష్యానికి చేరుకోవాలని మంత్రి సూచించారు. ముఖ్యంగా పట్టణంలోని దుకాణదారులు వేస్ట్ మెటీరియల్ ను ఎక్కడ పడితే అక్కడ వేయకుండా చెత్తకుండీలలో మాత్రమే వేయాలన్నారు. అనంతరం కలెక్టర్ శ్రీధర్ మాట్లాడుతూ....దేశంలోనే అత్యంత పరిశుభ్ర రాష్ట్రంగా ఆంధ్రప్రదేశ్ ను తీర్చిదిద్దాలనే లక్ష్యంతో ప్రతి నెల మూడవ శనివారం "స్వచ్ఛత" కోసం ప్రభుత్వం ఇచ్చిన పిలుపు మేరకు ప్రతి నెల మూడవ శనివారం "స్వచ్ఛ ఆంధ్ర - స్వర్ణాంధ్ర" కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందన్నారు. జిల్లాలోని అన్ని శాఖల అధికారులు తమ కార్యాలయాలలో, అన్ని ప్రభుత్వ ప్రైవేటు పాఠశాలలలో పరిశుభ్రత కార్యక్రమాలు వేగవంతం చేయాలన్నారు.స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో ప్రజల భాగస్వామ్యం ఎంతో ముఖ్యమని, ప్రజలు ఉత్సాహంగా ఈ కార్యక్రమంలో పాల్గొనే విధంగా వారికి అవగాహన కల్పించారన్నారు. ప్రస్తుత వేసవి కాలంలో వృద్ధులు, మహిళలు ఎండ బారిన పడకుండా తగు జాగ్రత్తలు తీసుకునేందుకు గ్రామాలలో అవగాహన కార్యక్రమాలు ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. అదేవిధంగా వైద్య ఆరోగ్యశాఖ వారి ఆధ్వర్యంలో ఉచిత మెడికల్ క్యాంపులు ఏర్పాటు చేసి అవసరమైన వారికి మందులు పంపిణీ చేస్తున్నామన్నారు. వేసవిని దృష్టిలో ఉంచుకొని మనుషులతో పాటు జంతువుల కూడా సంతోషంగా జీవించే విధంగా జంతువుల సంరక్షణలో భాగంగా అడవి ప్రాంతాలలో ఉన్న జంతువులకు నీటితోట్లు ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. రాబోయే రోజులలో రాయచోటి పట్టణం పచ్చదనంతో నింపేందుకు ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి వాటిని సంరక్షించాలన్నారు. అనంతరం స్వచ్ఛ ఆంధ్ర స్వర్ణాంధ్ర కార్యక్రమంలో భాగంగా ప్రభుత్వ జూనియర్ కళాశాల గ్రౌండ్ నుంచి బంగ్లా సర్కిల్ వరకు ర్యాలీ నిర్వహించి బంగ్లా సర్కిల్ నందు అధికారులు, ప్రజా ప్రతినిధులు, ప్రజలతో స్వర్ణాంధ్ర స్వచ్ఛ్ ఆంధ్ర కార్యక్రమంపై ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ ఆదర్శ్ రాజేంద్రన్, మున్సిపల్ కమిషనర్ వాసు బాబు, పశుసంవర్ధక శాఖ అధికారి గుణశేఖర్ పిల్లై, తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధ్యాయ బదిలీలపై నెలకొన్న సందిగ్ధతను వెంటనే తొలగించాలి

-మంత్రి రాంప్రసాద్ రెడ్డి కి ఎన్.టి.ఏ రాష్ట్ర అధ్యక్షులు శ్రీనివాసరాజు వినతి



సూర్య - రాయచోటి టౌన్

బదిలీల చట్టం ద్వారా రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న ఉపాధ్యాయ పదోన్నతులు,బదిలీలకు కొరకు రాష్ట్రంలోని ఉపాధ్యాయ లోకం ఎంతో కాలంగా ఎదురు చూస్తున్న తరుణంలో ప్రస్తుతం నెలకొన్న సందిగ్ధతను వెంటనే తొలగించి,ఉపాధ్యాయ సంఘాలు లేవనెత్తిన సమస్యలను సత్వరం పరిష్కరించి బదిలీల షెడ్యూల్ ను విడుదల చేయాలని నోబెల్ టీచర్స్ అసోసియేషన్(ఎన్.టి.ఏ)రాష్ట్ర అధ్యక్షులు కొండూరు శ్రీనివాసరాజు మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి ద్వారా ప్రభుత్వాన్ని కోరారు.శనివారం ఆయన ఎన్.టి.ఏ నేతలతో కలిసి రాయచోటి పట్టణంలోని మంత్రి క్యాంప్ కార్యాలయంలో రాష్ట్ర రవాణా, క్రీడా, యువజన సర్వీసుల శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డిని కలసి వినతి పత్రం సమర్పించారు.ఇందుకు మంత్రి స్పందిస్తూ కూటమి ప్రభుత్వం ఎల్లప్పుడు ఉపాధ్యాయుల సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తుందని,విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ బాబు ఆధ్వర్యంలో రాష్ట్రంలో గాడి తప్పిన విద్యావ్యవస్థను సరైన గాడిలో పెట్టడానికి అనేక సంస్కరణలు తీసుకొస్తున్న దృష్ట్యా అటు విద్యా వ్యవస్థ గాని,ఇటు ఉపాధ్యాయుల సంక్షేమానికి గాని రెండింటికి ఇబ్బంది కలగకుండా అటు అధికారులతోనూ ఇటు ఉపాధ్యాయ సంఘాలతోనూ పలుదపాలుగా చర్చిస్తూ ఎవరికి ఇబ్బంది లేని విధంగా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని మంత్రి హామీ ఇచ్చారు.అదేవిధంగా ఉపాధ్యాయ సమస్యలపై ప్రస్తుతం ప్రభుత్వం చేపడుతున్న బదిలీలు,పదోన్నతులపై ప్రతిష్టంబన నెలకొన్న దృష్ట్యా ,ఉపాధ్యాయ సంఘాలు లేవనెత్తిన సమస్యలను పరిష్కరించాలని మంత్రిని కోరగా వెంటనే స్పందించిన మంత్రి సంబంధిత అధికారులతో చరవాణిలో మాట్లాడి ఉపాధ్యాయ,విద్యార్థి నిష్పత్తిని 53 నుండి 45 వరకు తగ్గించడానికి ,సమాంతర తెలుగు మీడియం కొనసాగింపు,రేషనలైజేషన్ సమస్యలు,మోడల్ ప్రాథమిక పాఠశాలల్లో ప్రధానోపాధ్యాయులుగా ఎస్ జి టి లకే పదోన్నతులు ఇవ్వడం,ఇతర సమస్యల పరిష్కారమునకు అధికారులు సత్వర చర్యలు తీసుకుంటారని, అవకాశం ఉన్నంతవరకు ఉపాధ్యాయ సంఘాలు లేవనెత్తిన సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం ప్రత్యేక చొరవ చూపి అందరి ఆమోదయోగ్యంతోనే బదిలీలు పదోన్నతుల షెడ్యూల్ ను త్వరలో ప్రభుత్వం విడుదల చేయనుందని,ఇంతటి పెద్ద విద్యా వ్యవస్థలో కొత్త సంస్కరణలు తెస్తున్నప్పుడు చిన్నచిన్న లోటుపాట్లు ఉండడం సహజమని,వాటిని సహృద్భావ వాతావరణంలో పరిష్కరించుకోవాలే కానీ ఆందోళనలు తగవన్నారు.ఇంకా అధికారుల స్థాయిలో పరిష్కారం కానీ సమస్యలు ఏవైనా ఉంటే విద్యాశాఖ మంత్రి లోకేష్ బాబుతో వ్యక్తిగతంగా మాట్లాడి పరిష్కారానికి కృషి చేస్తానని మంత్రి తనను కలసిన నోబెల్ టీచర్స్ అసోసియేషన్ ప్రతినిధులకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో నోబెల్ టీచర్స్ అసోసియేషన్ నాయకులు బచ్చల శ్రీనివాసులు,కులశేఖర్ రెడ్డి,గోవిందు నాగరాజు,పవన్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# వినయ్ కుమార్ సేవలు యువతకు స్ఫూర్తిదాయకం

- యూత్ ఐకాన్ వినయ్ కుమార్ జన్మదిన సందర్భంగా మెగా రక్తదాన శిబిరం లి పాల్గొన్న జిల్లా విద్యాశాఖ అధికారి సుబ్రమణ్యం,
- ఉప విద్యాశాఖ అధికారి శివ ప్రకాశ్ , హీరో భరత్



సూర్య - రాయచోటి

వినయ్ కుమార్ సేవలు యువతకు స్ఫూర్తిదాయకం అని జిల్లా విద్యాశాఖ అధికారి సుబ్రమణ్యం అన్నారు. శనివారం పట్నంలోని దీప బ్లడ్ బ్యాంక్ లో డాక్టర్ అబ్దుల్ కలాం యువ కెరటం ట్రస్ట్ డైరెక్టర్, యూత్ ఐకాన్ వినయ్ కుమార్ జన్మదిన సందర్భంగా ఘనంగా రక్తదాన శిబిరం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా పాల్గొన్న జిల్లా విద్యాశాఖ అధికారి సుబ్రమణ్యం , ఉప విద్యాశాఖ అధికారి శివ ప్రకాశ్ , హీరో భరత్ పాల్గొని ప్రారంభించారు. అనంతరం జిల్లా విద్యాశాఖ అధికారి సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ వినయ్ కుమార్ సేవలు విద్యార్థులకు యువతకు స్ఫూర్తిదాయకమని తెలిపారు. అయినా జన్మదిన వేడుకల సందర్భంగా రక్తదాన శిబిరం నిర్వహించడం చాలా సంతోషకరమైన విషయం అన్నారు. హీరో భరత్ మాట్లాడుతూ వినయ్ కుమార్ చేస్తున్న సేవలు అభినందనీయమని ఎంతమంది విద్యార్థుల కోసం దాదాపు ఆరు సంవత్సరాలుగా విద్యార్థులకుఎన్నో కార్యక్రమాలు వినయ్ కుమార్ నిర్వహించడం అభినందనీయమని అన్నారు. వినయ్ కుమార్ మాటకడుతూ నా జన్మదిన సందర్భంగా రక్తదాన శిబిరం ఏర్పాటు చేయడంచాలా సంతోషంగా ఉందని కార్యక్రమంలో పాల్గొని రక్తదానం చేసిన 20 మందికి ప్రత్యేకమైన ధన్యవాదాలు తెలిపారు. అనంతరం ఘనంగా కేక్ కట్ చేసి వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ సభ్యులు, రక్త దాతలు, బ్యాంక్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# సిద్ధవటం, ఒంటిమిట్ట మండలాల సమస్యలను పరిష్కరించండి

- కడప జిల్లా ఇన్ ఛార్జి మంత్రికి రాజంపేట పార్లమెంట్ టిడిపి అధ్యక్షులు చమర్తి వినతి
- సమస్యల పరిష్కారంపై సానుకూలంగా స్పందించిన మంత్రి



సూర్య - రాజంపేట

రాష్ట్ర బీసీ వెల్ఫేర్ శాఖ మంత్రి, కడప జిల్లా ఇన్ ఛార్జి మంత్రి సబితమ్మను రాజంపేట పార్లమెంట్ టిడిపి అధ్యక్షులు చమర్తి జగన్మోహన్ రాజుగా మర్యాదపూర్వకంగా కలిసి సిద్ధవటం, ఒంటిమిట్ట మండలాల సమస్యలను పరిష్కరించాలని విన్నవించారు. శనివారం పెనుగొండ తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర బీసీ వెల్ఫేర్, జౌళి శాఖ కడప జిల్లా ఇన్ ఛార్జి మంత్రి తో రాజంపేట నియోజకవర్గం ఒంటిమిట్ట సిద్ధవటం మండలాలకు సంబంధించిన టిడిపి నాయకులతో కలిసి రెండు మండలాలకు సంబంధించి పలు అభివృద్ధి విషయాలపై వారితో చర్చించారు. అనంతరం మంత్రి సబితమ్మకు పూల బొకే అందించి సన్మానించారు. ఈ సందర్భంగా చమర్తి మాట్లాడుతూ రాజంపేట నియోజకవర్గం లోని కడప జిల్లా పరిధిలో గల సిద్ధవటం ఒంటిమిట్ట మండలాలకు సంబంధించి అనేక సమస్యలను, అభివృద్ధి కార్యక్రమాలను మంత్రి దృష్టికి తీసుకెళ్ళగా మంత్రి వెంటనే స్పందిస్తూ సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేస్తూ మండలాల్లో ఉన్న సమస్యల పరిష్కారానికి ఆదేశాలు జారీ చేశారని ఆయన తెలియజేసారు.ఈ కార్యక్రమంలో ఆయన వెంట ఒంటిమిట్ట టిడిపి మండల అధ్యక్షులు నరసింహారెడ్డి, సిద్ధవటం అధ్యక్షుడు మోహన్ రెడ్డి, కాంట్రాక్టర్ కరెంట్ రమణ, బొబ్బిలి రాయుడు, మాజీ జెడ్పిటిసి చలమయ్య యాదవ్, క్లస్టర్ ఇన్ ఛార్జి దశరథ నాయుడు, శ్రీనివాసరాజు, ప్రతాప్ నాయుడు, రమణ, పలువురు టిడిపి ముఖ్య నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# పోలీస్ సిబ్బంది ఆరోగ్యంపై ప్రత్యేక దృష్టి సారించాలి...

- జిల్లా పోలీస్ సంక్షేమ ఆస్పత్రిలో అత్యాధునిక సెల్ కౌంట్ అనలైజర్ మిషన్ ప్రారంభం
- క్రమం తప్పకుండా వైద్య పరీక్షలు చేయించుకుని సంపూర్ణ ఆరోగ్యవంతులు కావాలి - జిల్లా ఎస్పి ఇ.జి అశోక్ కుమార్




సూర్య - కడప, క్రైం

పోలీస్ సిబ్బంది ఆరోగ్యంపై ప్రత్యేక దృష్టి సారించి క్రమం తప్పక వైద్య పరీక్షలు చేయించుకోవాలని, తగిన చికిత్స తీసుకుని సంపూర్ణ ఆరోగ్యవంతులు కావాలని జిల్లా ఎస్.పి ఇ.జి అశోక్ కుమార్ పేర్కొన్నారు. శనివారం నగరంలోని జిల్లా పోలీస్ సంక్షేమ ఆస్పత్రి లో రూ. 4.5 లక్షలతో పోలీస్ సంక్షేమంలో భాగంగా నూతనంగా ఏర్పాటు చేసిన అత్యాధునిక సెల్ కౌంట్ అనలైజర్ మిషన్( కంప్లీట్ బ్లడ్ పిక్చర్ మిషన్) ను జిల్లా ఎస్.పి ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మిషన్ పనితీరును యూనిట్ డాక్టర్ మేరీ సుజాత ను అడిగి తెలుసుకున్నారు. సెల్ కౌంట్ మిషన్ ద్వారా ఉచితంగా పోలీస్ సిబ్బందికి, వారి కుటుంబాలకు పలు రకాల ప్రాణాధార రక్త పరీక్షలు ఉచితంగా అందుబాటులో ఉంటాయన్నారు. హిమోగ్లోబిన్, బ్లడ్ ప్లేట్ లెట్స్, తెల్ల రక్త కణాలు, ఇతరత్రా రక్త పరీక్షలు చేయించుకుని, అవసరమైన చికిత్స తీసుకోవాలని సూచించారు. జిల్లా ఎస్పీ పోలీస్ సిబ్బంది ఆరోగ్యంపై ప్రత్యేక దృష్టి సారించి బయట ఖరీదైన రక్త పరీక్షలను నేటి నుండి పోలీస్ సిబ్బందికి వారి కుటుంబ సభ్యులకు అందుబాటులోకి తేవడం పట్ల పోలీస్ అధికారుల సంఘం జిల్లా అధ్యక్షుడు దూలం సురేష్ హర్షం వ్యక్తం చేశారు. పోలీస్ సిబ్బంది తరపున కృతజ్ఞతలు తెలిపారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఉచితంగా కార్యక్రమంలో అదనపు ఎస్పి కె.ప్రకాష్ బాబు , ఆర్.ఐ లు టైటస్, వీరేష్, శ్రీశైల రెడ్డి, యూనిట్ డాక్టర్ మేరీ సుజాత, ఆర్.ఎస్.ఐ వెంకటేశ్వర్లు, తదితరులు పాల్గొన్నారు.

# అనంతపురంలో విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ కు జన నీరాజనం

## -తపోవనం సర్కిల్‌లో మంత్రి లోకేష్‌కు ఘనస్వాగతం



సూర్య - అనంతపురం

విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ అనంతపురం జిల్లా పర్యటనలో భాగంగా శనివారం తపోవనం సర్కిల్ లో మంత్రి లోకేష్ కు ఘనస్వాగతం పలికి జన నీరాజనం పట్టారు. ఈ సందర్భంగా టీడీపీ ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు గజమాలతో స్వాగతం పలికారు. అంతకుముందు గుంతకల్లు నియోజకవర్గం యంగన్నపల్లిలో పార్టీ శ్రేణులు మంత్రి లోకేష్ కు ఘనస్వాగతం పలికారు. రెన్యూ ఇంటిగ్రేటెడ్ కాంప్లెక్స్ కు శంకుస్థాపన కార్యక్రమం తర్వాత అనంతపురం బయలుదేరిన మంత్రి లోకేష్ అనంతపురంలో ఎమ్మెల్యే సురేంద్ర బాబు కుమార్తె వివాహానికి హాజరయ్యారు.

# రామాలయంలో ధ్వజస్తంభాన్ని ఆవిష్కరించిన మంత్రి

సూర్య - లక్కిరెడ్డిపల్లె

రాష్ట్ర రవాణా, క్రీడా, యువజన సర్వీసుల శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి శనివారం లక్కిరెడ్డిపల్లి మండలం, పందిళ్ళపల్లె గ్రామం, జె.కొత్తపల్లిలోని రాములుగుడిలో నూతనంగా ఏర్పాటుచేసిన ధ్వజస్తంభాన్ని ఆవిష్కరించారు. అనంతరం మంత్రి భక్తిశ్రద్ధలతో ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ మండపానికి చేరుకున్న ముఖ్య అతిథులకు ఆలయ అర్చకులు వేదాశ్వీర్వచనం చేసి తీర్ధ ప్రసాదాలు అందజేశారు. ఈ సందర్భంగా జె కొత్తపల్లి గ్రామ ప్రజలు మంత్రి కి గజమాలతో ఘన స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో పలువురు టిడిపి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# జనహృదయ నేతకు అభిమాన నీరాజనం - అభిమాన సముద్రం

- అభిమానుల మధ్య ఘనంగా యల్లటూరు శ్రీనివాస రాజు జన్మదిన వేడుకలు



సూర్య - రాజంపేట అర్బన్

జనహృదయ నేత రాజంపేట పార్లమెంట్ జనసేన సమన్వయకర్త యల్లటూరు.శ్రీనివాస రాజు జన్మదిన వేడుకలు శనివారం అభిమాన సముద్రం నడుమ, అభిమాన నీరాజనంతో ఘనంగా నిర్వహించారు. రాజంపేట పట్టణం జనసేన పార్టీ కార్యాలయము (యల్లటూరు భవన్) లో శ్రీనివాస రాజు జన్మదినం సందర్భంగా జనసేన పార్టీ కార్యాలయము వారి ఆధ్వర్యంలో ఎంతో ఘనంగా ఈ వేడుకలను నిర్వహించారు.జనసేన నేత యల్లటూరు శ్రీనివాస రాజు పాల్గొన్న ఈ కార్యక్రమం జనసేన పార్టీ నాయకులు, జనసైనికులు వీరమహిళలు, ఎన్డీఏ కూటమి శ్రేణులు,బంధుమిత్రులు, శ్రేయోభిలాషులు, ప్రజానీకం మధ్య అంగరంగవైభవంగా జరిగాయి.భువనగిరి పల్లె గ్రామస్థుల ఆహ్వానం మేరకు శ్రీ లక్ష్మీ నరసింహస్వామిని దర్శించుకొని ప్రత్యేక పూజా కార్యక్రమంలో పాల్గొన్నారు.

# మనం సామాజిక సేవా సంస్థ సేవలు అమోఘం



సూర్య - రాయచోటి టౌన్

రాయచోటి పట్టణంలోని మనం సామాజిక సేవా సంస్థ వారు చేస్తున్న సేవలు అమోఘమని రాష్ట్ర రవాణా, క్రీడా,యువజన సర్వీసుల శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి పేర్కొన్నారు. శనివారం రాయచోటి పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రి సమీపంలో మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి మనం సేవ సంస్థ వారి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన 3, ఆక్సిజన్ అంబులెన్సులు, ఒక ఐసీయూ వెంటిలేటర్ అంబులెన్స్, 2, రథాలు, 8 ఫ్రీజర్ బాక్సులను ప్రారంభించారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ... గత కొన్ని సంవత్సరాలుగా మనం సామాజిక సేవా సంస్థ వారు రాయచోటి పట్టణంలో వివిధ సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ ప్రజలకు ఎనలేని సేవలు చేస్తున్నారన్నారు. రానున్న రోజులలో మనం సేవా సంస్థ వారు మరిన్ని కార్యక్రమాలు నిర్వహించి ప్రజలకు మరింత చేరువ కావాలన్నారు.



# ఐఫోన్ లోనూ ఎపి ఎస్పి డిసిఎల్ మొబైల్ యాప్ -ఎపి ఎస్పీ పిడిసిఎల్ సిఎండి కె. సంతోష రావు వెల్లడి

సూర్య – తిరుపతి నగరం

ఐఫోన్ వినియోగదారుల కోసం ఆంధ్రప్రదేశ్ దక్షిణ ప్రాంత విద్యుత్ పంపిణీ సంస్థ ఎపి ఎస్పి డీసీఎల్ మొబైల్ యాప్ ను అందుబాటులోకి తీసుకువచ్చినట్లు ఆ సంస్థ చైర్మన్, మేనేజింగ్ డైరెక్టర్ కె.సంతోష రావు శనివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. గతంలో ఆండ్రాయిడ్ మొబైల్స్ లో మాత్రమే ఎపి ఎస్పి డిసిఎల్ మొబైల్ యాప్ వినియోగదారులకు అందుబాటులో వుండేదన్నారు. అయితే యాపిల్ ఐఫోన్ వినియోగదారులకు కూడా యాప్ ను అందుబాటులోకి తీసుకువచ్చేందుకు సంస్థ ఐటి విభాగం ఆధ్వర్యంలో ఇన్వెన్సిస్ సహకారంతో యాపిల్ ఐఓఎస్ మొబైల్ యాప్ ను రూపొందించామని వివరించారు. ఈ యప్ ద్వారా ఇక పై యాపిల్ వినియోగదారులు కూడా ఎపి ఎస్పి డిసిఎల్ మొబైల్ యాప్ సేవలను పొందవచ్చని తెలిపారు. వినియోగదారులు ఈ యాప్ ను యాపిల్ స్టోర్ నుంచిగానీ లేదా ఎపి ఎస్పీ డీసీఎల్ వెబ్సైట్ నుంచి గానీ డౌన్లోడ్ చేసుకోవాలని సూచించారు. ఆండ్రాయిడ్ యాప్ తరహాలోనే ఐఓఎస్ మొబైల్ యాప్ లో కూడా సర్వీస్ సంబరు నమోదు తొలగింపు, విద్యుత్ బిల్లు చెల్లింపు, మొబైల్ నంబరు అనుసంధానం, చెల్లింపుల వివరాలు, వినియోగదారుని వివరాలు, బిల్లు గణింపు, వినియోగ వివరాలు తదితర సేవలను వినియోగించుకోవచ్చని ఆ ప్రకటనలో పేర్కొన్నారు...

## భారీగా తిరంగా ర్యాలీ నిర్వహించిన ఎమ్మెల్యే బొజ్జల సుధీర్ రెడ్డి, బిజెపి నేత కోలా ఆనంద్

సూర్య – శ్రీకాళహస్తి టౌన్





ఆపరేషన్ సింధూర్ లో పాల్గొని పాకిస్తాన్ నుంచి దేశాన్ని రక్షించడంలో అమరులైన వీర జవాన్లకు ఎమ్మెల్యే బొజ్జల సుధీర్ రెడ్డి, బిజెపి రాష్ట్ర కార్యదర్శి కోలా ఆనంద్ శ్రద్ధాంజలి ఘటించారు. మన జాతీయ పతాకానికి గౌరవం, ఆపరేషన్ సింధూరం విజయ వంతం, మన వీర జవాన్లకు సంఘీభావం, దేశ రక్షణలో ప్రజల భాగస్వామ్యం చిహ్నంగా వాడ వాడలా విజయోత్సవ తిరంగా ర్యాలీలను కోలాహలంగా నిర్వహించారు. బెరివారి మండపం కూడలి నుండి నాలుగు మాడా వీధుల గుండా త్రివిధ దళాల సైనికుల పరాక్రమాన్ని కీర్తిస్తూ భారీగా సాగిన తిరంగా విజయోత్సవ ర్యాలీ. ఇప్పుడు ప్రపంచంలో ఏ దేశానికి వెళ్లిన భారతీయుడు అని చెప్పుకోవడానికి గర్విస్తున్నామన్నారు. ఈ సందర్భంగా కూటమి నేతలు స్థానిక ఎమ్మెల్యే బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి మరియు బీజేపీ నేత కోలా ఆనంద్, జిల్లా అధ్యక్షులు సామంచి శ్రీనివాసులు సైనికుల నైపుణ్యాన్ని, దేశ సేవకుడిగా అహర్నిశలు కృషి చేసిన నరేంద్ర మోదీ సేవలను కొనియాడారు. కూటమి నాయకులు ర్యాలీలో దారి పొడవునా వందేమాతరం, భారత్ మాతాకీ జై అని నినదిస్తూ... జాతీయ జెండాలను చేతపట్టి ముందుకు సాగిన తిరంగా ర్యాలీ చూపరులకు కోలాహలంగా హెూరెత్తించారు. తిరంగా ర్యాలీలో పాల్గొని తమ దేశభక్తిని చాటుకున్న ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు స్థానిక ఎమ్మెల్యే బొజ్జల సుధీర్ రెడ్డి, బిజెపి రాష్ట్ర కార్యదర్శి కోలా ఆనంద్, సామంచి శ్రీనివాసులు, డాలర్ దివాకర్ రెడ్డి, చంద్రప్ప పాల్గొని దేశానికి శ్రేయస్కరంగా రక్షణ కవచంగా నిలిచిన సైనికులకు సంఘీభావం తెలిపారు. ఈ కార్యక్రమంలో కూటమి పార్టీలు భారతీయ జనతా పార్టీ, తెలుగుదేశం, జనసేనా పార్టీల నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, శ్రేయోభిలాషులు, ఆర్సెస్, విశ్వహిందూ పరిషత్తు, తెలుగు యువత, జనసైనికులు, పట్టణ ప్రముఖులు, వాణిజ్య వ్యాపారస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు...

# చిన్న చిన్న బ్రతుకులపై.. పెద్ద పెద్ద కేసులు

- జిల్లా అడిషనల్ ఎస్పీకి మొరపెట్టుకు న్న రాజుల కండ్రిగ దళితులు
- తమ ఫిర్యాదు తీసుకోకుండా తమ పైనే కేసులు పెట్టారని ఆవేదన
- విచారణకు ఆదేశించిన అడిషనల్ ఎస్పీ

సూర్య కేవీబీపురం



కూలీనాలి చేసుకునే చిన్న చిన్న కుటుం బాలపై కేవీబీపురం పోలీసులు పెద్ద పెద్ద కేసులు పెట్టి తమ వారిని జైలుపాలు చేసారని, తమకు న్యాయం చేయాలని కోరుతూ కేవీబీపురం మండలం, రాజుల కండ్రిగకు చెందిన దళితులు జిల్లా అడిష నల్ ఎస్పీ వద్ద శనివారం మొరపెట్టుకు న్నారు. అసలు ఏం జరిగింది. భాదిత మహిళలు మాట్లాడుతూ గత వారం రోజుల క్రితం తమ గ్రామంలో దళి తుల మధ్య గొడవలు జరిగాయాని,ఆ గొడవల్లో బాబు, అనీల్ కుమార్ అనే ఇద్ద రు వ్యక్తులకు రక్తగాయాలు కలిగాయి.ఈ గొడవలకు సంభందించి ఐదు మంది పై కేవీబీపురం పోలీసులు సెక్షన్ 307 (హ త్యాయత్నం కేసులు) నమోదు చేసి గిరి, బోసు, రాజుదొరై, సెల్వం, గోపి అనే వారిని బుధవారం రిమాండ్ కు పంపారు.అయి తే ఈ గొడవల్లో తీవ్రంగా గాయపడిన వెట్టి.అనీల్ కుమార్ అనే వ్యక్తి ప్రత్యర్థుల పై ఫిర్యాదు చేసినా కేవీబీపురం పోలీసు లు కనీసం తమ ఫిర్యాదును స్వీకరించ కుండా తమ వారిపై కక్షపూరితంగా కేసు లు నమోదు చేసారని వారు ఆవేదన వ్య క్తం చేసారు.ఈ విషయంలొ తమ గ్రామా నికి చెందిన టీడీపీ నాయకులు తమ మ ధ్య విద్వేషాలను పెంచి రాజకీయ లబ్ది పొందెందుకే స్థానిక పోలీసులపై రాజకీ య ఒత్తిడి తెచ్చి ఆ గొడవల్లో లేనివారిపై కూడా పెద్ద పెద్ద కేసులు పెట్టి రిమాండ్కు పంపారని కన్నీటి పర్యంతమయ్యారు. అనీల్ అనే వ్యక్తిపై దాడులు చేసితీవ్రంగా గాయ పరిచిన వారిపై ఎలాంటి చర్యలు తీసుకోక పోగా తమకు హై కమాండ్ నుండి తీవ్ర ఒత్తిడి ఉందని పోలీసులు చెప్పడం వెనుక ఆంతర్యం ఏమిటో విచా రించి తమకు న్యాయం చేయాలని కోరు తూ రిమాండ్లొ ఉన్న వారి కుటుంభ సభ్యులు అడిషనల్ ఎస్పీ రవి మనోహ రాచారి కి వినతిపత్రం అందించారు. భాధితుల గోడు విన్న ఆయన వెంటనే పుత్తూరు డిఎస్పీ రవికుమార్ ను ఫోన్లో వివరాలను అడిగి తెలుసుకున్నారు.ఈ కేసుకు సంభంధించి పూర్తి విచారణ చేయా లని,అనీల్ కుమార్ ఫిర్యాదుపై చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఇది ఇలా ఉంటే కేవీబీపురం పోలీస్ స్టేషన్ ఏర్పాటు చేసి న నాటి నుండి గత ఆగస్టు వరకు రెండు అంకెల సంఖ్యకె పరిమితం అయిన హ త్యాయత్నం కేసులు గత ఏడు నెలల కా లంలొ మూడు అంకెలు దాటడం గమనః ర్ధం. ఈ ఏడు నెలల కాలంలొ నమోదైన ఈ కేసులు కూడా దళితులపైనే అత్యధి కంగా ఉన్నాయ్.అధికారులు చట్టాలపై అవగాహన కల్పిస్తున్నప్పటికి పల్లె గ్రామా ల్లో అల్లర్లకు పాల్పడి,పెద్ద పెద్ద కేసుల భారీన పడి జైలుకు వెళ్తున్నారు.

## స్వర్ణాంధ్ర - స్వచ్ఛాంధ్రలో అందరూ భాగస్వాములు కావాలి : కమిషనర్ ఎన్.మౌర్య

సూర్య – తిరుపతి ప్రతినిధి



రాష్ట్ర ప్రభుత్వం ప్రతి మూడవ శనివారం నిర్వహిస్తున్న స్వర్ణాంధ్ర – స్వచ్ఛాంధ్రలో అందరూ భాగస్వాములు కావాలని నగర పాలక సంస్థ కమిషనర్ ఎన్.మౌర్య పిలుపు నిచ్చారు. మూడవ శనివారం స్వర్ణాంధ్ర – స్వచ్ఛాంధ్ర కార్యక్రమంలో భాగంగా బీట్ ధ హీట్ నినాదంతో నగర పాలక సంస్థ ఆధ్వర్యంలో ఎండ తీవ్రతలను తగ్గించేలా మొక్కలు నాటడం, చలి వేంద్రాలు ఏర్పాటు, పశు పక్ష్యా దుల కొరకు నీటి తొట్టెల ఏర్పాటు, పారిశుద్ధ్య కార్మికులకు ఓ ఆర్ ఎస్ ప్యాకెట్లు, టోపీలను అందజేశారు. ప్రజలు, ఉద్యోగులు అందరూ వడదెబ్బ బారిన పడకుండా జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ.. స్వర్ణాంధ్ర – స్వచ్ఛాంధ్రలో భాగంగా నాలుగు నెలల పాటు పలు కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని అన్నారు. అందులో భాగంగా ఈ నెల బీట్ ధ హీట్ నినాదంతో ఎండ వేడిమి నుండి ఉపశమనం కలిగేలా పాల కార్యక్రమాలు చేపట్టామని అన్నారు. వేడి పెరగకుండా మొక్కలు నాటడం, రూఫ్ టాప్ గార్డెనింగ్ తదితర కార్యక్రమాల పై ప్రజలకు అవగాహన కల్పిస్తున్నామని అన్నారు. శాప్ చైర్మన్ రవి నాయుడు, రాష్ట్ర యాదవ కార్పొరేషన్ చైర్మన్ నరసింహ యాదవ్, డిప్యూటీ మేయర్ మునికృష్ణ మాట్లాడుతూ.. స్వర్ణాంధ్ర – స్వచ్ఛాంధ్రలో భాగంగా నగరపాలక సంస్థ ఆధ్వర్యంలో మంచి కార్యక్రమాలు నిర్వహిస్తున్నారని అన్నారు. వాతావరణ సమతుల్యత దెబ్బ తినకుండా మొక్కలు నాటే కార్యక్రమం పెద్ద ఎత్తున చేపట్టాలని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఈ కార్యక్రమంలో అందరూ భాగస్వాములు కావాలని అన్నారు. ఈ కార్యక్రమంలో అర్బన్ డెవలప్మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ వూకా విజయకుమార్, కార్పొరేటర్లు అన్నా అనిత, రేవతి, ఎస్వీయూ రిజిస్ట్రార్ భూపతి నాయుడు, అదనపు కమిషనర్ చరణ్ తేజ్ రెడ్డి, డిప్యూటీ కమిషనర్ అమరయ్య, హెల్త్ ఆఫీసర్ డాక్టర్ యువ అన్వేష్, మునిసిపల్ ఇంజినీర్ తులసి కుమార్, శానిటరీ సూపర్ వైజర్ చెంచయ్య, తదితరులు పాల్గొన్నారు...

# సత్యవేడు అభివృద్ధి పై చర్చకు సిద్ధం

- వైకాపా హయాంలో అక్రమాలు అరాచకాలు తప్ప అభివృద్ధి లేదు
- కూటమి ప్రభుత్వం అధికారంలో వచ్చిన ఆరు నెలల్లోనే అభివృద్ధి

సూర్య – సత్యవేడు:



వైకాపా హయాంలో సత్యవేడు నియోజకవర్గంలో అభివృద్ధి నోచుకోలేదు, అభివృద్ధి పై చర్చించడానికి కూటమి ప్రభుత్వం సిద్ధంగా ఉందని తెదేపా నియోజకవర్గ పరిశీలకులు చంద్రశేఖర్ నాయుడు, సమన్వయకర్త డాక్టర్ శ్రీపతి బాబు అన్నారు. శనివారం శనివారం సత్యవేడు మండల టిడిపి కన్వీనర్ ప్రవీణ్ కుమార్ రెడ్డి నివాస గృహంలో విలేకరుల సమావేశంను టిడిపి నాయకులు నిర్వహించారు. ఈ సందర్భాంగా డాక్టర్ శ్రీపతి బాబు మాట్లాడుతూ సత్యవేడుని ఎవరు అభివృద్ధి చేశారో ఎవరు నాశనం చేశారో ప్రజలకు బాగా తెలుసు కాబ్బటే ప్రజలు ఎన్నికలలో సరైన తీర్పుని ఇవ్వడం జరిగినదన్నారు. అభివృద్ధి గురించి వైకాపా నియోజకవర్గ సమన్వయకర్త నూక తోటి రాజేష్ మాట్లాడడం హాస్యాస్పదంగా ఉందన్నారు. వైకాపా ప్రభుత్వంలో టిప్పర్ల దాటికి నాగలాపురం టు పి విపురం, నియోజకవర్గంలోని పలు రోడ్లు పూర్తిగా ధ్వంసమైన గత ఐదేళ్లు రోడ్లను ఎందుకు అభివృద్ధి చేయలేదన్నారు. గత ఐదేళ్లలో చేసిన అక్రమాలు అరాచకాలతో రాష్ట్రం సర్వనాశనమైందని చక్క దిద్దడానికి కూటమి అడుగులు వేస్తుందన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలో వచ్చిన ఆరు నెలల్లో ఎన్ ఆర్ జి ఎస్ ద్వారా 25 కోట్లతో నియోజకవర్గంలో పలు అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టామన్నారు. నియోజకవర్గంలోని సుమారు 600 నుంచి 700 వరకు గోకులం షెడ్లు ఇచ్చిన ఘనత కూటమి ప్రభుత్వానికి దక్కుతుందన్నారు. ఈ సందర్భాంగా టిడిపి అబ్జర్వర్ చంద్రశేఖర్ నాయుడు మాట్లాడుతూ వైకాపా నియోజకవర్గ సమన్వయకర్త నూక తోటి రాజేష్ మంత్రి లోకేష్ ను విమర్శించడం సరికాదన్నారు. జగన్ సీఎం గా ఉన్న ఆ ఐదేళ్లలో ప్రజల్ని కాదు ఏ వైసిపి కార్యకర్తను అయినా కలిశారా అని ప్రశ్నిస్తున్నామన్నారు. సత్యవేడు నియోజకవర్గ రూపు రేఖలు, అభివృద్ధి చేయడానికి సీఎం నారా చంద్రబాబు నాయుడు, మంత్రి నారా లోకేష్ కట్టుబడి ఉన్నారని, సత్యవేడు ను ఆదర్శవంతంగా తీర్చిదిద్దుతామన్నారు. ప్రజలు ప్రతి ఒక్క విషయాన్ని గమనిస్తూ ఉంటారు వారే మళ్ళి మీకు బుద్ధి చెబుతారన్నారు. కార్యక్రమంలో నియోజకవర్గ టిడిపి నాయకులు, మండల టిడిపి కన్వీనర్ ప్రవీణ్ కుమార్ రెడ్డి, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## తుడా టవర్స్ నిర్మాణ పనులు పరిశీలించిన ఉపాధ్యక్షులు ఎన్ మౌర్య


సూర్య – తిరుపతి ప్రతినిధి



తిరుపతి పట్టణాభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో అన్నమయ్య కూడలి వద్ద నిర్మిస్తున్న తుడ టవర్స్ నిర్మాణ పను లను శనివారం తుడా ఉపాధ్యక్షులు ఎన్.మౌర్య అధికారులతో కలసి పరిశీలించారు. అనంతరం నగరపాలక సంస్థ కార్యాలయంలో టవర్స్ పనుల పురోగతిపై అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. నిర్మాణ పనుల పురోగతి పై అధికారులు వివరించారు. ఈ సందర్భంగా ఉపాధ్యక్షులు మాట్లాడుతూ.. తుడ టవర్స్ నిర్మాణ పనులు ఆలస్యం అవుతున్నాయని, నిర్దేశిత సమయంలో పూర్తి చేయాలని అన్నారు. ప్లాన్ ప్రకారం పనులు చేయాలని, ఆదిశగా అధికారులు అందరూ నిత్యం పనుల పర్యవేక్షణ చేయాలని అన్నారు. పనుల్లో నాణ్యత ప్రమాణాలు పాటించాలని అధికారులను ఆదేశించారు. ఈ సమీక్షా సమావేశంలో సూపరింటెండెంట్ ఇంజినీర్ కృష్ణా రెడ్డి, ఈ.ఈ.రవీంద్ర, తదితరులు పాల్గొన్నారు...

## బిలీవ్ ఎఫెక్టివ్ సర్వీస్ ట్రస్ట్ ఆధ్వర్యంలో చలివేంద్రం

సూర్య – సత్యవేడు:



బిలీవ్ ఎఫెక్టివ్ సర్వీస్ ట్రస్ట్ ఒక్క సంవత్సరం పూర్తి అయిన సందర్భంగా సత్యవేడు పట్టణం నందు డాక్టర్ బిఆర్ అంబేద్కర్ విగ్రహం వద్ద ట్రస్ట్ అధ్యక్షుడు శరవనన్ ఆధ్వర్యంలో చలివేంద్ర కేంద్రం ఏర్పాటు చేశారు. శనివారం ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సత్యవేడు సర్కిల్ ఇన్స్పెక్టర్ మురళి నాయుడు హాజరై చలివేంద్ర కేంద్రంను ప్రారంభించి తదనంతరం ప్రజలకు మామిడిపండు జ్యూస్, రస్నాను అందించడం జరిగినది. ఈ సందర్భంగా సర్కిల్ ఇన్స్పెక్టర్ మురళి నాయుడు మాట్లాడుతూ బిలీవ్ ఎఫెక్టివ్ సర్వీస్ ట్రస్ట్ సంవత్సరం కాలంగా చేస్తున్న వంటి సేవను అభినందిస్తూనామన్నారు. రాబోయే రోజుల్లో కూడా మరెన్నో సేవలు అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ ట్రెజరర్ కృష్ణవేణి, ట్రస్ట్ మెంబర్ శశి, రంజిత్, కృష్ణ, మనీ, తదితరులు పాల్గొన్నారు.

# పేదలకు ఇంటి పట్టాలు పంపిణీ సమస్యను పరిష్కరించండి

### జేసీ శుభం బన్సల్ కు ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం వినతి

సూర్య – పిచ్చాటూరు :



వరదయ్య పాలెం లో ఇల్లు లేని పేదలకు ఇంటి పట్టాలు పంపిణీ సమస్యను పరిష్కరించాలని ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం జిల్లా జాయింట్ కలెక్టర్ శుభం బన్సల్ ను కోరారు. శనివారం ఎమ్మెల్యే తిరుపతి లోని కలెక్టర్ కార్యాలయానికి చేరుకుని ఈ మేరకు వినతి పత్రాన్ని జాయింట్ కలెక్టర్ కు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ వరదయ్యపాలెం లో అర్హులైన లబ్ధిదారులకు ఇంటి పట్టాలు పంపిణీ చేయడానికి ల్యాండ్ అక్విజిషన్ ప్రక్రియ పూర్తయ్యిందని, వాటిని అర్హులైన పేదలకు వెంటనే పంపిణీ చేయాలని జేసీ ని కోరారు. అలాగే వరదయ్యపాలెం కు బీసీ బాలికల హాస్టల్ ను ప్రభుత్వం మంజూరు చేసిందని, మంజూరైన హాస్టల్ ను త్వరగా ప్రారంభించి విద్యార్థినులను ఆదుకోవాలని ఎమ్మెల్యే విజ్ఞప్తి చేశారు. సత్యవేడు మండలం వా నెల్లూరు లో తుడా నిధులతో ఎం.ఐ.జి లే అవుట్ ప్రక్రియను వేగవంతం చేయాలని ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం కోరారు. చివరగా సత్యవేడు నియోజకవర్గంలోని పేదల ఇంటి స్థలాలకు పోజిషన్ సర్టిఫికెట్ ఇచ్చేందుకు ఏడు మండలాల తహాశీల్దారు లకు ఆదేశాలు ఇవ్వాలని ఎమ్మెల్యే కోరగా, కలెక్టర్ గారి టెలికాన్ఫరెన్స్ ద్వారా తప్పక ఆదేశాలు ఇప్పిస్తామని జాయింట్ కలెక్టర్ తెలిపినట్లు ఎమ్మెల్యే వెల్లడించారు. తన వినతులకు జేసీ శుభం బన్సల్ సానుకూలంగా స్పందించారని ఎమ్మెల్యే ఆదిమూలం వెల్లడించారు.

## ప్రతి ఒక్కరూ తమ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి : తడ ఎంపీడీవో శేఖర్ నాయక్

సూర్య తడ



ప్రతి ఒక్కరూ సామాజిక బాధ్యతగా నివాసముంటున్న ప్రాంతాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని తడ మండల అభివృద్ధి అధికారి శేఖర్ నాయక్ పేర్కొన్నారు స్వర్ణ ఆంధ్ర–స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా తడ పట్టణం నందు ర్యాలీ నిర్వహించారు ప్రజా ప్రతినిధుల చేత స్థానిక ప్రజల చేత ప్రభుత్వ అధికారుల చేత ప్రతిజ్ఞ చేయించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర కేంద్ర ప్రభుత్వాలు ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న స్వర్ణ ఆంధ్ర–స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లాలని ప్రజలతోపాటు ప్రభుత్వ అధికారులు కూడా తమ కార్యాలయాల చుట్టూ పరిశుభ్రంగా ఉంచుకోవాలని స్వర్ణ ఆంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో భాగస్వామ్యులు కావాలని మీ ఇంటి వద్దకు వచ్చే చెత్త సేకరణ ప్రతినిధులకు పొడి చెత్త తడి చెత్త వేరు చేసి అందించాలని పరిసరాలు పరిశుభ్రంగా లేని ఎడల అనేక వ్యాధులు సోకే అవకాశం ఉంటుందని అందువలన ప్రతి ఒక్కరూ సామాజిక బాధ్యతగా పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని పేర్కొన్నారు స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా తడ, తడ కండ్రిగ, కొందూరు, మాంబట్టు, గ్రామాలను ఎంపీడీవో శేఖర్ నాయక్ పరిశీలించారు మాంబట్టు గ్రామంలో చెత్త సేకరణ ద్వారా సంపద సృష్టించే కేంద్రం వద్ద చెట్లు నాటారు తడ పట్టణం నందు చలివేంద్ర ఏర్పాటు చేశారు ఈ కార్యక్రమంలో విద్యాశాఖ అధికారి మల్లికార్జునరావు ఎంపీపీ రఘు, తడ సర్పంచ్ ఆర్ముగం, శశి కుమార్, రవి,మాంబట్టు సర్పంచ్ రమణయ్య,పంచాయతీ కార్యదర్శులు పద్మావతి కళా గాబ్రిల్, మస్తాన్ ఏపీవో నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## రైల్వే స్టేషన్ వద్ద గుర్తు తెలియని వ్యక్తి మృతి

సూర్య – గూడూరు టౌన్



తిరుపతి జిల్లా గూడూరు రైల్వే స్టేషన్ పడమర గూడూరులో ఫుట్ ఓవర్ బ్రిడ్జి సమీపంలో గుర్తు తెలియని వ్యక్తి మృతదేహాన్ని రెండవ పట్టణ పోలీసులు గుర్తించారు మృతుని వద్ద ఎటువంటి ఆధారాలు లభించలేదని ఎస్సై గోపాలరావు అన్నారు. స్థానికుల సమాచారం మేరకు అతను బిక్షాటన చేస్తూ జీవిస్తున్నాడు. మృతదేహాన్ని పోస్ట్ మార్టం నిమిత్తం ప్రభుత్వ ఆసుపత్రికి కి తరలించారు...

## ఘనంగా ఎంపీపీ కుమారుడు మోక్షిత్ రెడ్డి జన్మదిన వేడుకలు..

సూర్య – పిచ్చాటూరు :



పిచ్చాటూరు ఎంపీపీ రేఖా హరిశ్చంద్రా రెడ్డి కుమారుడు మోక్షిత్ రెడ్డి ప్రథమ పుట్టినరోజు శనివారం ఘనంగా నిర్వహించారు. టీచర్స్ కాలనీ పక్కనే ఉన్న నాగాలమ్మ ఆలయంలో కుటుంబ సభ్యులు, బంధుమిత్రుల సమక్షంలో పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సత్యవేడు నియోజకవర్గ వైఎస్సార్సీపీ ఇంచార్జ్ నూకతోటి రాజేష్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. కేక్ కట్ చేసి ఎంపీపీ కుటుంబ సభ్యులతో కలిసి వేడుకల్లో పాల్గొన్నారు. వైఎస్సార్సీపీ నాయకులు, కార్యకర్తలు, పెద్ద సంఖ్యలో హాజరయ్యారు.

## కొండూరు పంచాయతీలో స్వర్ణ ఆంధ్ర-స్వచ్ఛ ఆంధ్ర

సూర్య తడ



కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న స్వర్ణ ఆంధ్ర–స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమం ప్రతి నెలలో మూడవ శనివారం స్పెషల్ డ్రైవ్ నిర్వహిస్తున్నారు అందులో భాగంగా తడ మండలం కొండూరు పంచాయతీలో పంచాయతీ కార్యదర్శి పద్మావతి, గ్రామ సర్పంచ్ వాటంబేటి శ్రీలక్ష్మి పారిశుధ్య పనులు వేగవంతం చేశారు గ్రామాలలో అక్కడక్కడ ఉన్న చెత్తను తొలగించి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని ప్రజలకు అవగాహన కల్పించారు ఈ సందర్భంగా పంచాయతీ కార్యదర్శి పద్మావతి, గ్రామ సర్పంచ్ వాటంబేటి శ్రీలక్ష్మి మాట్లాడుతూ గ్రామంలో ప్రతిరోజు మీ ఇంటి వద్దకు చెత్త సేకరణ ప్రతినిధులు వస్తారని వారికి సహకరించాలని పొడి చెత్త తడి చెత్త వేరు చేసి వారికి అందించాలని పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని ప్రజలకు అవగాహన కల్పించారు ఈ కార్యక్రమంలో సచివాలయం సిబ్బంది గ్రామ ప్రజలు పాల్గొన్నారు

### కమిషనర్ కేతన్ గార్గ్ చేతులమీదుగా

## చలివేంద్రం ప్రారంభం

సూర్యప్రతిని రాజమహేంద్రవరం : వేసవి కాలంలో ప్రజల దాహార్తిని తీర్చేందుకు దాతలు ముందుకు రావాలని కమిషనర్ కేతన్ గార్గ్ పిలుపునిచ్చారు. నగరపాలక సంస్థ కార్యాలయం ఎదుట చలివేంద్రాన్ని శనివారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ.. రోజురోజుకి వేసవి తాపం పెరిగిపోతుండటంతో అధిక ఎండలను దృష్టిలో ఉంచుకుని చలివేంద్రాలను ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. స్థానికులతోపాటు నగరానికి ఇతర ప్రాంతాల నుండి రాకపోకలు సాగించే ప్రయాణీకుల దాహార్తిని తీర్చేందుకు ఈ చలివేంద్రాలు ఎంతగానో దోహదపడతాయన్నారు. దాతలు కూడా ప్రజలు అధికంగా సంచరించే బస్టాప్, మార్కెట్లు, ఆసుపత్రులు తదితర ప్రాంతాల్లో చలివేంద్రాలను ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి చేశారు. అలాగే పెరుగుతున్న ఎండ తీవ్రత నేపథ్యంలో ఆరోగ్యం విషయంలో తగిన జాగ్రత్తలను తీసుకోవాలని ప్రజలకు సూచించారు. ఈ నెలలో ఉష్ణోగ్రతలు మరింత పెరిగే అవకాశం ఉండటంతో.. ముఖ్యంగా పిల్లలు, వృద్ధులు బయటకు రాకుండా జాగ్రత్తలు పాటించాలన్నారు. ఆరుబయట పనిచేసే కార్మికులు శరీరంలో నీటి సమతుల్యత కాపాడుకునే ఆహార పదార్థాలు తీసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో సూపరిటెండింగ్ ఇంజనీర్ ఎం.సీహెచ్.కోటేశ్వరరావు, ఈఈ మాధవి, ఇతర అధికారులు పాల్గొన్నారు.



### ధనుంజయ రెడ్డి, క్రిష్ణ మోహన్ రెడ్డిను

# ఉరి తీయాలి

- విచారణకు ఎలాంటి సమయం ఇవ్వకుండా హైకోర్టు తీర్పు ఇవ్వాలి
- హైకోర్టు ప్రధాన న్యాయమూర్తికి డా. పోతుల నాగరాజు విన్నపం!



సూర్య ప్రతినిధి, అమరావతి : ప్రజాస్వామ్య బద్ధంగా ఎన్నికయిన ఒక ప్రభుత్వంలో ముఖ్యమంత్రి సర్వ అధికారాలను తమ గుప్పిట్లో పెట్టుకొని అనేక అక్రమాలకు కేంద్ర బిందువులుగా పని చేసిన ధనుంజయ రెడ్డి, కిష్ణ మోహన్ రెడ్డి లను బహిరంగంగా ఉరి తీయాలని రాష్ట్ర అత్యున్నత న్యాయ స్థానం అయిన హైకోర్టు ప్రధాన న్యాయమూర్తిని పత్రికా ముకంగా అభ్యర్థిస్తున్నాము.ఎందుకంటె ప్రజల నమ్మకంను ఒమ్ము చేయడం, దొడ్డి దారిలో అధికారంను అర్హత లేకున్నా కేవలం కులం, దోపిడీకి సహాయం చేస్తారు అనే ఒకేఒక్క కారణంతో జగన్ మోహన్ రెడ్డి వీరికి పదవులు కట్టబెట్టారు అనేది నగ్న సత్యం, వీరి ఇద్దరి వలన రాష్ట్రం లో 2019-24వరకు జరిగిన అన్ని అక్రమాలకు కారణం వీరు ఇద్దరే అనేది పత్రిక లలో, చానళ్ళు లో, రాజకీయ వర్గాల లో, బ్యూరో క్రాట్స్ లో జరుగుతున్న చర్చ, కథనాలు వినడానికి, చదవడానికి, చూడడానికి ఇంత దారుణాలకు ఒడి కట్టారు అనేది ఇక్కడ స్పష్టంగా అర్థం అవుతుంది.వీరి ఇద్దరు అన్ని వ్యవహారాలలో ను అస్తము ఉంది అని తెలుస్తుంది, ఒకవైపు మధ్యం కుంబకోణం లో వేల కోట్ల అవినీతి, మైనింగ్ లో వేల కోట్ల అవినీతి, ప్రభుత్వం భూములలో అవినీతి,ఉద్యోగాలలో అవినీతి, యూనివర్సిటీ లలో అవినీతి, హౌసింగ్ నిర్మాణాలలో అవినీతి, పదవుల పంపకాలలో అవినీతి, వీరి ఇద్దరి వలన మిగతా అధికారులలో పోస్టింగ్స్ విషయాలలో అవినీతి, మంత్రుల కేటాయింపు లలో అవినీతి, జిల్లా స్థాయి అధికారుల నియమాకాలలో అవినీతి, అనర్హులకు ల కేటాయింపు లలో అవినీతి, పత్రిక లలో ప్రకటన లు ఇవ్వడం లో అవినీతి, ఇలా అనేక శాఖ లలో వేల కోట్ల అవినీతి జరగాడానికి వీరు ఇద్దరి పాత్ర ప్రదానంగా ఉంది అని వివిధ పత్రిక లలో వెలువడిన కథనాలను సుమోటోగా న్యాయం స్థానం స్వీకరించి, సత్వర విచారణ చేపట్టి వీరికి ఉరే సరైన శిక్ష అని భావిస్తు, భవిష్యత్తు లో ఉన్నత స్థాయిలో పని చేసే అధికారులు ఎవరు ఇలాంటి తప్పుడు పనులను, అక్రమాలను, అవినీతి చేయకుండా నిజాయితీ గా పని చేసే బయాన్ని రాష్టం లోను దేశం లోను కల్పించి, ప్రజాస్వామ్య బద్ధంగా పరి పాలనా జరిగే విధంగా తీర్పు ఇవ్వాలని, రిజర్వేషన్ల పరిరక్షణ సమితి )వ్యవస్థాపకులు,డా. పోతుల నాగరాజు హైకోర్టు ప్రధాన న్యాయ మూర్తి విన్నపం చేస్తున్నారు.

# అందరిలో ఒకడు.. అందరి కోసం మంత్రి నాదెండ్ల

**తెనాలిలో 'స్వర్ణాంధ్ర-స్వచ్ఛాంధ్ర కార్యక్రమం ప్రతి నెల 3వ శనివారం స్వచ్ఛాంధ్ర కార్యక్రమం నిర్వహణ-ప్రతి ఒక్కరూ పాల్గొనాలని మంత్రి నాదెండ్ల పిలుపు**





తెనాలి, సూర్య ప్రతినిధి : భారతదేశంలో మొట్టమొదటిసారిగా తడి చెత్త, పొడి చెత్త వేర్వేరు సేకరణను తెనాలి మున్సిపాలిటీ ప్రారంభించడం గర్వకారణం పౌర సరఫరాల శాఖా మంత్రి నాదెండ్ల మనోహర్ పేర్కొన్నారు. స్వర్ణాంధ్ర సంకల్పంలో భాగంగా ఈరోజు శనివారం తెనాలిలో స్వచ్ఛాంధ్ర కార్యక్రమాన్ని మంత్రి నాదెండ్ల మనోహర్ అధికారులతో కలిసి చేపట్టారు. ప్రతి నెల మూడవ శనివారం ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తూ ప్రజల్లో పారిశుద్ధ్యంపై అవగాహన పెంచడమే లక్ష్యంగా ప్రభుత్వం ముందుకు సాగుతోందన్నారు. ప్రజలు, ప్రభుత్వ భాగస్వామ్యంతో అందరం కలిసికట్టుగా చేసే స్వచ్ఛంద కార్యక్రమం అన్నారు. స్వర్ణాంధ్ర -స్వచ్ఛఆంధ్ర కార్యక్రమంలో భాగంగా ఈరోజు ఉదయం 7 గంటలకు తెనాలి పట్టణం బుర్రిపాలెం రోడ్ లోని శివాజీ చౌక్ వద్ద నుండి బయలుదేరి రాముల వారి గుడి మీదుగా మహాత్మా గాంధీ కూరగాయల మార్కెట్ వరకు మున్సిపల్ అధికారులు మరియు సిబ్బంది చేపడుతున్న వివిధ పారిశుద్ధ్య కార్యక్రమాలను మంత్రి నాదెండ్ల పరిశీలించారు. అవ్వ తాత, అమ్మ ఎలా ఉన్నారు అంటూ మంత్రి ప్రతి ఒక్కరిని పలకరిస్తూ వారి సమస్యలను శ్రద్ధగా విన్నారు. తెనాలి పట్టణం బండ్లమూడి వారి వీధి లో పారిశుద్ధ్య కార్మికులతో కలిసి మంత్రి స్వయంగా సైడ్ కాలువలోని చెత్తను తొలగించారు. మహాత్మా గాంధీ కూరగాయల మార్కెట్ మరియు చెంచుపేటలోని జిల్లా ప్రభుత్వ వైద్యశాల వద్ద నుండి శ్రీ కొడాలి వీరయ్య మున్సిపల్ పార్క్ మీదుగా రావి టవర్స్ వరకు మున్సిపల్ సిబ్బంది చేపడుతున్న వివిధ పారిశుద్ధ్య కార్యక్రమాలను మంత్రి పరిశీలించారు. ప్రతి ఒక్కరూ బాధ్యతతో స్వచ్ఛంద కార్యక్రమంలో పాల్గొనాలి మంత్రి పిలుపునిచ్చారు. పారిశుద్ధ్యం పై అవగాహన పెంచుకోవాలని మన గ్రామం మన పట్టణం స్వచ్ఛంగా ఉంచుకునేలా ప్రతి ఒక్కరు ఈ డ్రైవ్ లో పాలుపంచుకోవాలన్నారు. అందరం కలిసికట్టుగా మన పట్టణాన్ని, మన నగరాన్ని సుందరంగా తీర్చిదిద్దుకోవాలన్నారు. పట్టణంలోని డంపింగ్ యార్డ్ ను సంవత్సరాల నుంచి నిర్లక్ష్యంగా వదిలేశారని, దాన్ని అక్కడ నుంచి తరలించేందుకుగాను ప్రతిరోజు 75 నుంచి 95 మెట్రిక్ టన్నుల తడి పొడి చెత్త విడివిడిగా సేకరించి, తరలించేందుకు ప్రణాళిక సిద్ధం చేస్తున్నామన్నారు. ప్రభుత్వ అధికారులు ప్రజలకు ఎప్పుడు అందుబాటులో ఉండాలన్నారు.ప్రజల సమస్యలు తెలుసుకునే ఉద్దేశ్యంతో ప్రతి వారంలో ఒక్కో సచివాలయం పరిధిలో అధికారులు ఇంటింటికీ వెళ్లాలని, వారికి మార్గదర్శనం చేయాలని అధికారులకు మంత్రి ఆదేశించారు. దోమలు, వీధి కుక్కల సమస్య లేకుండా చర్యలు చేపడతామని హామీ ఇచ్చారు. గతంలో ఇంటి నిర్మాణం కోసం 50,000 నుంచి 3 లక్షల రూపాయలు ఇచ్చి ఇబ్బంది పడుతున్న లబ్ధిదారుల ఇబ్బందులను దృష్టిలో పెట్టుకొని కాంట్రాక్టులపై చర్యలు తీసుకోవాలని అధికారులకు ఆదేశించడం జరిగిందన్నారు. ముంపు ప్రాంతాల్లో వర్షాకాలానికి ముందు చర్యలు తీసుకోవాలని, రోడ్ల నిర్మాణం సైడ్ కాలువలు నిర్మాణ పనులు ప్రారంభించామన్నారు. చెత్త నుంచి సంపద సృష్టించడం ద్వారా సర్క్యులర్ ఎకానమీ సాధ్యం అవుతుందని వెల్లడించారు. స్వర్ణాంధ్ర-2047 సంకల్పంలో భాగంగా స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమం ప్రతి నెలా 3వ శనివారం రోజు జరుపుకుంటున్నామని స్పష్టం చేశారు. ప్రతి కార్యక్రమం స్ఫూర్తివంతంగా ఉండేందుకు నెల నెలా ఒక్కో థీమ్ ఎంచుకుని నిర్వహిస్తామని మంత్రి నాదెండ్ల పేర్కొన్నారు. మార్పు ఒక్క రోజు కోసం కాదని నిరంతరం ప్రక్రియలా కొనసాగాలన్నారు. ఈ స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో ప్రజలు యువత స్వచ్ఛందంగా పాల్గొనాలని పిలుపునిచ్చారు. ఎక్కడికక్కడ ఈ-వేస్ట్ సేకరణ కేంద్రాలు ఏర్పాటు చేయాలని అధికారులకు మంత్రి నాదెండ్ల సూచించారు. రెడ్యూస్, రీయూజ్, రీ సైకిల్ అనేది ఈ - వేస్ట్ కలెక్షన్ సెంటర్ల నినాదం కావాలని పిలుపునిచ్చారు. స్వచ్ఛ ఆంధ్ర ప్రయాణం నిరంతరం సాగాలి, ఇది ఒక్కరోజు కార్యక్రమం కాదు అని మంత్రి నాదెండ్ల స్పష్టం చేశారు. స్వర్ణాంధ్ర-2047 లక్ష్యాన్ని సాధించేందుకు ప్రతి ఒక్కరూ భాగస్వామిగా మారాలని పిలుపునిచ్చారు.

## వైసీపీ ప్రభుత్వ హయాంలో దోచుకుని దాచుకున్నారు

- జడ్పీ చైర్మన్ చిన్న శీను గారు మీరు దోచుకున్నారు.. మీ అనుచరులు దాచుకున్నారు
- తప్పుడు పనులు చేసే ఏ అధికారినైనా ఉపేక్షించేది లేదు
- జడ్పీ చైర్మన్ గారు మిమ్మల్ని ఉపేక్షించేది లేదు మీ అనుచరులని ఉపేక్షించేది లేదు
- పత్రికా ముఖంగా ఆగ్రహించిన ఎమ్మెల్యే బోనెల విజయ్ చంద్ర



సూర్య ప్రతినిధి, పార్వతీపురం : తమ అవసరాల కోసం తప్పుడు పనులు చేసి ప్రజాప్రతినిధులపై బురదజల్లే వ్యాఖ్యలు చేయడం సరికాదని, అవాస్తపు వ్యాఖ్యలు చేయడం సరికాదని, అవినీతి, అక్రమాలు చేసిన ఎమ్మార్వోను ఓ ప్రజా ప్రతినిధిగా నిలదీయడం తప్పా అని పార్వతీపురం ఎమ్మెల్యే బోనెల విజయచంద్ర ఆవేదన వ్యక్తం చేసారు. శనివారం రాత్రి ఆయన ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో విలేకరులతో మాట్లాడుతూ గత వైసిపి ప్రభుత్వ హయాంలో దోచుకుని దాచుకున్నారని, ఉమ్మడి జిల్లా జడ్పీ చైర్మన్ మజ్జి శ్రీనివాసరావు గారు ఎన్నో అవినీతి అక్రమాలకు పాల్పడ్డారని, ఆయనతోపాటు తన అనుచరులు అయిన మాజీ ఎమ్మెల్యే అలజంగి జోగారావు, ఆయన అనుచరులు ఎన్నో ప్రభుత్వ స్థలాలు, చెరువులు కబ్జా చేసి దోచుకున్నారని అన్నారు. ఈ విషయంపైనా, ములగ గ్రామ రైతుల డిజిటల్ సిగ్నేచర్ పై నిలదీస్తే నాపై ప్రస్తుత ఎమ్మార్వో లేనిపోని అబండాలు మోపుతున్నారని, ఇది ఎంతవరకు సమంజసమని మీడియా ముఖంగా నేను ఎమ్మార్వో గారిని ప్రశ్నిస్తున్నానని అన్నారు. ఒక జిల్లా ప్రజా ప్రతినిధిగా ఉన్న చిన్న శీను ఎమ్మార్వోని ఎందుకు అంత సమర్థిస్తున్నారని నేను మీడియం ముఖంగా ఆయనను ప్రశ్నిస్తున్నాను అని అన్నారు. అవినీతి చేసే అధికారిపై వైసీపీ ఎందుకు అంత ప్రేమ చూపుతుందో అర్థం కావడం లేదని అన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలో వచ్చి ఏడాది గడుస్తుందని, ఇంతవరకు మా నాయకులు గాని, కార్యకర్తలు గాని, ప్రజాప్రతినిధి గాని ఎక్కడైనా ఒక్క సెంటు భూమిని ఆక్రమించినట్లు మీరు నిరూపిస్తే దానికి బాధ్యుడని ఉంటానని సవాల్ విసిరారు. ఇకపై లేనిపోని ఆరోపణ చేస్తే ఉపేక్షించేది లేదని అన్నారు. చివరగా నేను జడ్పీ చైర్మన్ గారికి తెలియజేస్తున్న విన్నపం ఏమంటే ఎమ్మార్వో గారికి మీరు సపోర్ట్ చేస్తున్నారు ఇది అందరికీ తెలిసిన విషయమే కానీ ఎమ్మార్వో గారు మ్యూటేషన్ లో గాని, 1%బీ%, అడంగల్ గాని, ఇతర క్యాస్ట్ సర్టిఫికెట్లు గానీ ప్రతి దీనికి లంచాలు అడుగుతున్నారు అనే విషయం మీకు తెలిసిందేనని, దీనికి మీరు సమర్థించడం ఎంతవరకు సమంజసమో మీకే తెలుసని, దీన్నే అరికట్టాలని నేను కోరుకుంటున్నాను అని అన్నారు.ఈయనతో పాటు తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.

### గూఢచారుల గుట్టురట్టు.. యూట్యూబర్

## జ్యోతితో సహా ఆరుగురు అరెస్టు



సూర్య ప్రతినిధి, హర్యానా : పహల్గాం ఉగ్రదాడితో అధికారులు అప్రమత్తమయ్యారు. పాక్ అధికారులకు కీలక సమాచారాన్ని చేరవేస్తున్న వారి గుట్టును రట్టుచేస్తున్నారు. ఈ క్రమంలో కీలక సమాచారాన్ని పాక్ అధికారులతో పంచుకుంటున్న హర్యానాకు చెందిన ఓ యూట్యూబర్‌తో సహా ఆరుగురు భారతీయుల్ని అధికారులు తాజాగా అరెస్ట్ చేశారు. హర్యానాకు చెందిన ట్రావెల్ వ్లాగర్ జ్యోతి మల్హోత్రా సహా మిగిలిన ఐదుగురు పాక్ ఐఎస్ఐకి ఏజెంట్లుగా, ఇన్ఫార్మర్లుగా పనిచేస్తున్నట్లు అధికారులు గుర్తించి.. వారిని అరెస్టు చేశారు. ట్రావెల్ వ్లాగర్ జ్యోతి.. 'ట్రావెల్ విత్ జో' పేరుతో యూట్యూబ్ ఛానెల్ నడుపుతోంది. కమిషన్ ఏజెంట్ల ద్వారా వీసా పొందిన జ్యోతి 2023లో పాక్‌ను రెండుసార్లు సందర్శించింది. న్యూఢిల్లీలోని పాకిస్థాన్ హైకమిషన్ ఉద్యోగి ఎహ్సాన్-ఉర్-రహీం అలియాస్ డానిష్‌తో జ్యోతి మల్హోత్రా పరిచయాలు పెంచుకుంది. ఆమె ఎవరికీ అనుమానం రాకుండా మరో ఐదుగురితో కలిసి ముఠాగా ఏర్పడి హర్యానా, పంజాబ్ నుంచి ఇన్ఫార్మర్లుగా వ్యవహరిస్తున్నారని అధికారులు పేర్కొన్నారు.కాగా, డానిష్‌ను ప్రభుత్వం ఇటీవేల బహిష్కరించిన విషయం తెలిసిందే. డానిష్ గురించి వివరాలన్నీ బయటకు లాగడంతో జ్యోతి గురించి వెలుగులోకి వచ్చింది. పాకిస్థానీ ఇంటెలిజెన్స్ ఆపరేటివ్‌లకు డానిష్.. జ్యోతి మల్హోత్రాను పరిచయం చేసినట్లు తేలింది. వాట్సాప్, టెలిగ్రామ్, స్నాప్‌చాట్ వంటి ఎన్‌క్రిప్ట్ చేసిన ప్లాట్‌ఫామ్‌ల ద్వారా పాక్ ఇంటెలిజెన్స్ ఆపరేటివ్‌లతో నిత్యం టచ్‌లో ఉంటున్నట్లు గుర్తించారు. ఈ ప్లాట్‌ఫామ్స్ ద్వారానే భారత్‌కు చెందిన కీలక సమాచారాన్ని పాక్ అధికారులకు చేరవేసినట్లు తెలిసింది. 'జాట్ రంధావా' అని సేవ్ చేసుకున్న ఓ పేరు షకీర్ అలియాస్ రాణా షాబాజ్ అనే పాకిస్థాన్ వ్యక్తిదిగా అధికారులు గుర్తించారు. మన దేశంలోని ప్రదేశాలకు సంబంధించిన సున్నితమైన సమాచారాన్ని పాక్‌తో పంచుకున్నట్లు తేలింది. ఇక సోషల్ మీడియా వేదికగా పాక్ సానుకూల ఇమేజ్‌లను నిత్యం పోస్టు చేస్తున్నట్లు అధికారులు గుర్తించారు. అంతేకాదు ఓ పాక్ ఇంటెలిజెన్స్ ఆపరేటివ్‌తో సన్నిహితంగా మెలుగుతున్నట్లు కూడా తేలింది. ఇండోనేషియాలోని బాలికి విహారయాత్రకు వెళ్లి వచ్చినట్లు దర్యాప్తు అధికారులు తెలిపారు. జ్యోతిపై భారతీయ న్యాయ సంహితలోని సెక్షన్ 152 సహా పలు సెక్షన్ల కింద అభియోగాలు మోపారు. ఇక దర్యాప్తులో తాను తప్పు చేసినట్లు జ్యోతి రాతపూర్వకంగా అంగీకరించినట్లు సమాచారం. జ్యోతితోపాటు మరో ఐదుగురి గుట్టును కూడా అధికారులు బయటపెట్టారు. వారందరినీ అదుపులోకి తీసుకుని విచారిస్తున్నారు.

# పర్యావరణ హిత క్రమశిక్షణ రావాలి

- స్వచ్ఛాంద్ర లక్ష్యంగా ముందుకు సాగాలి
- స్వచ్ఛాంధ్ర-స్వర్ణాంధ్ర కార్యక్రమంలో కలెక్టర్

సూర్య ప్రతినిధి, విజయవాడ : పర్యావరణ హిత క్రమశిక్షణ, సమాజంపై బాధ్యతగా మన నుంచే మార్పు మొదలవ్వాలని, మనం వేసే ఒక చిన్న అడుగు, పెద్ద విజయానికి దారితీస్తుందని, అన్నింటా స్వచ్ఛత మెరుగైన జీవితానికి బాసటగా నిలుస్తుందని జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మిశ అన్నారు. శనివారం జి.కొండూరు ఓల్డ్ శివసాయి హోటల్ సమీపంలో స్వచ్ఛాంధ్ర-స్వర్ణాంధ్ర కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో కలెక్టర్ లక్ష్మీశ మాట్లాడుతూ సంపన్నమైన, ఆరోగ్యవంతమైన, సంతోషకరమైన ఆంధ్ర లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం ఆవిష్కరించిన స్వర్ణాంధ్ర - 2047 దార్శనిక పత్రంలోని పది సూత్రాల్లో సమగ్ర విధానాలతో స్వచ్ఛాంధ్ర అనేది ఒక సూత్రంగా ఉందని వివరించారు. ఈ నేపథ్యంలో ప్రతి నెలా మూడో శనివారం ఒక ప్రత్యేక థీమ్‌తో స్వచ్ఛాంధ్ర-స్వర్ణాంధ్ర కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు- తెలిపారు. ఈ నెల బీట్ ది హీట్ ఇతివృత్తంతో కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతోందన్నారు. ప్రతిఒక్కరూ పర్యావరణం, సమాజం పట్ల బాధ్యతగా వ్యవహరించాలని.. తప్పనిసరి పరిస్థితుల్లో విస్తృత ప్రజాప్రయోజన అభివృద్ధి కార్యక్రమం కోసం ఒక చెట్టు-ను నరకడం తప్పనిసరైతే పది మొక్కలు నాటాలని సూచించారు. హరిత విస్తీర్ణాన్ని పెంచడం వల్ల మనకు, భావితరాలకు ఆరోగ్యకర జీవితం సొంతమవుతుందని, సింగిల్ యూజ్ లాస్టిక్‌కు ప్రత్యామ్నాయాలను వినియోగించాలని సూచించారు. ప్రజలు వేసవి తాపాన్ని తట్టు-కునేందుకు వీలుగా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై విస్తృత స్థాయిలో అవగాహన కల్పిస్తున్నట్లు- కలెక్టర్ లక్ష్మీశ తెలిపారు. ఈ కార్యక్రమాల్లో ప్రజాప్రతినిధులు కూడా భాగస్వాములవుతున్నారన్నారు. చలివేంద్రాల ఏర్పాటు, అన్ని కార్యాలయాల్లో మంచి నీటి సౌకర్యం ఉండేలా చూడటం, ఇంకుడు గుంతలు, నీటి రీఛార్జ్ నిర్మాణాలు తదితరాలపై ప్రత్యేకంగా దృష్టిసారిస్తున్నామన్నారు. వడదెబ్బ నుంచి రక్షించుకునేందుకు తీసుకోవాల్సిన చర్యలతో పాటు, వడదెబ్బకు గురైతే తీసుకోవాల్సిన ప్రాథమిక చికిత్స చర్యల గురించి అవగాహన కల్పిస్తున్నామన్నారు. చిన్నారులకు బీట్ ది హీట్‌పై డ్రాయింగ్, వ్యాసరచన తదితర పోటీలు నిర్వహించడం జరుగుతోందన్నారు. కార్యాలయాలు, భవనాల -టె-ర్రాస్‌పై సోలార్ రిఫ్లెక్టివ్ వైట్ పెయింట్స్ వేయించి వేడిని తగ్గించే చర్యలను సూచిస్తున్నట్లు- తెలిపారు. ఉపాధి హామీ శ్రామికులు ఉదయం త్వరగా మొదలు పెట్టి పనులు పూర్తయ్యేలా చూస్తున్నామని.. పని ప్రదేశంలో నీటి సౌకర్యం ఉండేలా చూడటంతో పాటు మజ్జిగ, ఓఆర్ఎస్ ప్యాకెట్లను అందించజడం జరుగుతోందన్నారు. మనుషులతో పాటు పశు పక్ష్యాదులకు నీటి తొట్లు-, మట్టి పాత్రలు ఏర్పాటు-చేసి తాగునీటి సౌకర్యం కల్పించేందుకు ప్రత్యేక చొరవ చూపుతున్నట్లు- తెలిపారు. నీటిని వృథా చేయకుండా జాగ్రత్తగా వినియోగించుకునేలా అవగాహన కల్పిస్తున్నట్లు- కలెక్టర్ లక్ష్మీశ తెలిపారు. కార్యక్రమంలో భాగంగా కలెక్టర్ లక్ష్మీశ..



ప్రజాప్రతినిధులు, అధికారులతో కలిసి మొక్కలు నాటారు. కార్యక్రమంలో వైస్ ఎంపీపీ పి.సుబ్బారావు, చెవుటూరు గ్రామ సర్పంచి పి.శ్రీదేవి, డీపీవో పి.లావణ్య కుమారి, డీఆర్‌డీఏ పీడీ ఏఎన్‌వీ నాంచారరావు, డీఎంహెచ్‌వో డా. ఎం.సుహాసిని, డ్వామా పీడీ ఎ.రాము, తహసీల్దార్ సీహెచ్ వెంకటేశ్వర్లు, ఎంపీడీవో బీవీ రామకృష్ణ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# కొత్త కరెన్సీ నోట్లు వస్తున్నాయి..

## ఆర్బీఐ ప్రకటన



దేశంలో కొత్త కరెన్సీ నోట్లు వస్తున్నాయి. మహాత్మాగాంధీ (కొత్త) సిరీస్ కింద త్వరలో కొత్త రూ .20 డినామినేషన్ నోట్లను విడుదల చేయనున్నట్లు రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ప్రకటించింది. ఈ నోట్లపై ప్రస్తుత ఆర్బీఐ గవర్నర్ సంజయ్ మల్హోత్రా సంతకం ఉంటుంది. రాబోయే రూ .20 నోట్ల డిజైన్, ఫీచర్లు మహాత్మా గాంధీ (కొత్త) సిరీస్ కింద ప్రస్తుతం చెలామణిలో ఉన్న నోట్ల మాదిరిగానే ఉంటాయని సెంట్రల్ బ్యాంక్ స్పష్టం చేసింది. కలర్ స్కీమ్, కొలతలు, సెక్యూరిటీ ఫీచర్లు, వెనుకవైపు ఉండే ఎల్లోరా గుహల చిహ్నం.. అన్నీ అలాగే ఉంటాయి. "రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా త్వరలో మహాత్మా గాంధీ (కొత్త) సిరీస్‌లో గవర్నర్ సంజయ్ మల్హోత్రా సంతకంతో రూ .20 డినామినేషన్ నోట్లను విడుదల చేస్తుంది. ఈ నోట్ల డిజైన్ అన్ని విధాలుగా మహాత్మా గాంధీ (కొత్త) సిరీస్‌లోని రూ .20 నోట్లను పోలి ఉంటుంది" అని సెంట్రల్ బ్యాంక్ ఒక నోటిఫికేషన్‌లో తెలిపింది. కాగా గతంలో జారీ చేసిన అన్ని రూ .20 నోట్లు జారీ చేసే గవర్నర్ సంతకంతో సంబంధం లేకుండా పూర్తిగా చెల్లుబాటు అవుతాయని ఆర్బీఐ స్పష్టం చేసింది. కొత్త గవర్నర్ సంతకంతో కొత్త నోట్లను జారీ చేయడం అనేది ఆర్బీఐ అధి నాయకత్వం మార్పు తరువాత సాధారణంగా జరిగే ప్రక్రియే. ఇది ప్రస్తుత కరెన్సీ నోట్ల వినియోగం లేదా విలువను ప్రభావితం చేయదు.

# జియో యూజర్లకు శుభవార్త

## రూ.100 రీఛార్జ్‌తో ఎన్నో బెనిఫిట్స్!




భారతదేశంలో ఎక్కువ మంది వినియోగదారులతో అగ్రగామిగా ఉన్న టెలికాం ఆపరేటర్ రిలయన్స్ 'జియో'.. రూ.100 ప్లాన్‌లో రూ.299 విలువైన ఓటీటీ బెనిఫిట్స్ అందించే ఒక కొత్త ఆఫర్‌ను తీసుకొచ్చింది. ఈ ప్లాన్ ముఖ్యంగా మొబైల్ లేదా టీవీలో స్ట్రీమింగ్ కంటెంట్‌ను ఆస్వాదించే వినియోగదారుల చాలా ఉపయోగకరంగా ఉంటుంది.

**రూ.100 ప్లాన్ :** జియో కొత్తగా ప్రవేశపెట్టిన రూ.100 ప్లాన్.. సాధారణంగా రూ.299 ప్లాన్‌లో కనిపించే ప్రయోజనాలను అందిస్తుంది. ఈ ప్లాన్ 90 రోజుల వ్యాలిడిటీతో వస్తుంది. మొత్తం డేటా 5 జీబీ మాత్రమే. జియో సినిమా ప్రీమియం సబ్‌స్క్రిప్షన్ ఉచితంగా లభిస్తుంది. ప్రీమియం సబ్‌స్క్రిప్షన్‌లపై ఎక్కువ ఖర్చు చేయకుండా సినిమాలు, వెబ్ సిరీస్‌లు, స్పోర్ట్స్ వంటి వాటిని ఆస్వాదించాలనుకునే వారికి ఈ ప్లాన్ సరిపోతుంది.

**బేస్ ప్లాన్ రీఛార్జ్ తప్పనిసరి :** జియో వినియోగదారులు ఇక్కడ గుర్తుంచుకోవలసిన విషయం ఏమిటంటే.. 100 రూపాయల ప్లాన్ ద్వారా బెనిఫిట్స్ పొందాలంటే.. జియో నంబర్‌లో యాక్టివ్ బేస్ ప్లాన్ రీఛార్జ్ చేసుకుని ఉండాల్సిందే. బేస్ ప్లాన్ రీఛార్జ్ చేసుకోకుండా.. రూ. 100 రీఛార్జ్ ద్వారా ప్రయోజనాలను పొందలేరు.

# ఐపీఎల్ రీస్టార్ట్.. కేఎల్ రాహుల్‌కు ప్రమోషన్?




భారత్-పాకిస్తాన్ మధ్య ఉద్రిక్తతల కారణంగా మధ్యలోనే ఆగిపోయిన ఐపీఎల్-2025 సీజన్ తిరిగి ప్రారంభానికి సిద్ధమైంది. శనివారం(మే 17) చిన్నస్వామి స్టేడియం వేదికగా రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు, కోల్‌కతా నైట్‌రైడర్స్ మధ్య జరగనున్న మ్యాచ్‌తో ఈ ఏడాది సీజన్ పునఃప్రారంభం కానుంది.ఈ క్రమంలో ఢిల్లీ క్యాపిటల్స్ మేనేజ్‌మెంట్ ఓ కీలక నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది. ఆ జట్టు స్టార్ బ్యాటర్ కేఎల్ రాహుల్‌ను బ్యాటింగ్ ఆర్డర్‌లో అగ్రస్థానానికి ప్రమోట్ చేయాలని ఢిల్లీ మేనేజ్‌మెంట్ భావిస్తున్నట్లు సమాచారం. ఈ ఏడాది సీజన్‌లో ఢిల్లీ క్యాపిటల్స్‌కు ఇంకా మూడు లీగ్ మ్యాచ్‌లు మిగిలి ఉన్నాయి.

ఢిల్లీ ప్రస్తుతం పాయింట్ల పట్టికలో 13 పాయింట్లతో ఐదవ స్థానంలో ఉంది. ఈ మూడు మ్యాచ్‌లలో అక్షర్ పటేల్ నేతృత్వంలోని ఢిల్లీ జట్టు విజయం సాధిస్తే.. ఎటువంటి సమీకరణాలు లేకుండా ప్లే ఆఫ్స్ బెర్త్‌ను ఖరారు చేసుకుంటుంది. ఈ క్రమంలో రాహుల్‌ను ఓపెనర్‌గా పంపాలని హెడ్ కోచ్ హేమంగ్ బదాని, మెంటార్ కెవిన్ పీటర్సన్ నిర్ణయం తీసుకున్నట్లు టైమ్స్ ఆఫ్ ఇండియా తమ కథనంలో పేర్కొంది.

మిగిలిన మూడు మ్యాచ్‌లలో ఫాఫ్ డుప్లెసిస్‌తో కలిసి ఢిల్లీ ఇన్నింగ్స్‌ను రాహుల్ ప్రారంభించే అవకాశముంది. ఈ ఏడాది సీజన్‌లో రాహుల్ 10 మ్యాచ్‌లలో ఆడాడు. కేవలం ఒక్క మ్యాచ్‌లో ఓపెనర్‌గా బరిలోకి దిగిన రాహుల్.. రెండు సార్లు మూడో స్థానంలో, మిగిలిన మ్యాచ్‌లలో నాలుగో స్థానంలో బ్యాటింగ్‌కు వచ్చాడు.

ఆరంభ మ్యాచ్‌లలో ఢిల్లీ ఇన్నింగ్స్‌ను జేక్ ఫ్రేజర్ మెక్‌గర్క్, డుప్లెసిస్ ప్రారంభించారు. ఆ తర్వాత ఫ్రేజర్ మెక్ గర్క్‌ను పేలవ ఫామ్ కారణంగా ఢిల్లీ మేనేజ్‌మెంట్ పక్కన పెట్టింది. దీంతో అతడి స్థానంలో అభిషేక్ పోరెల్ ఓపెనర్‌గా బరిలోకి దిగాడు. అయితే డుప్లెసిస్ గాయం బారిన పడడంతో కరుణ్ నాయర్ కూడా ఓపెనర్‌గా వచ్చాడు.

ఈ ఏడాది సీజన్‌లో ఢిల్లీకి ఓపెనర్లు మాత్రం మంచి ఆరంభాన్ని అందించలేకపోయారు. ఇప్పుడు రాహులైనా ఢిల్లీకి మంచి ఆరంభాలను అందిస్తాడో లేదో వేచి చూడాలి. ఢిల్లీ క్యాపిటల్స్ తమ తదుపరి మ్యాచ్‌లో మే 18న గుజరాత్ టైటాన్స్‌తో తలపడనుంది.

# హార్మోన్ల అసమతుల్యతకు షుగర్‌తో చెక్



సూర్య ఇంటర్నెట్‌డెస్క్ :

మహిళల ఆరోగ్యంపై చక్కెర తీవ్ర ప్రభావం చూపుతుందని వైద్యులు హెచ్చరిస్తున్నారు. రోజూ స్వీట్స్ ఎక్కువగా తిన్నా.. కాఫీ, టీలు ఎక్కువసార్లు తాగినా..అవి హార్మోన్ల అసమతుల్యతకు దారితీస్తాయని వైద్యులు చెబుతున్నారు. మోతాదుకు మించి షుగర్‌ని తీసుకోవడం వల్ల మెదడు పనితీరులో మార్పులు సంభవిస్తాయి. దీంతో మానసిక ఆరోగ్యం మెరుగ్గా ఉండదు. అధిక ఒత్తిడికి, ఆందోళనలకు గురవుతారు. వెంటవెంటనే వారి మూడ్ మారిపోతుంటుంది. మరి హార్మోన్ల సమతుల్యతకు ఏం చేయాలి? ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలో తెలుసుకుందామా..!

- షుగర్‌ని ఎక్కువగా తీసుకుంటే.. రక్తంలో చక్కెర స్థాయిలు పెరిగి.. హార్మోన్ల అసమతుల్యతకు దారితీస్తుంది. పిరియడ్స్‌పై కూడా ఈ ప్రభావం పడుతుంది. హార్మోన్ల అసమతుల్యత వల్ల రుతుక్రమం సరిగ్గా ఉండదు. ఒక్కోసారి పిరియడ్స్ ఆలస్యమవుతాయి.
- పిరియడ్స్ క్రమం తప్పడం వల్ల.. అధిక బరువు పెరుగుతారు. పలు అనారోగ్య సమస్యలు తలెత్తుతాయి.
- షుగర్‌కి బదులుగా బెల్లం, డేట్స్, కోకోనట్ షుగర్‌ని వాడితే మహిళల ఆరోగ్యం మెరుగ్గా ఉంటుందని వైద్యులు సూచిస్తున్నారు.
- పీరియడ్స్ సమయంలో మహిళలు చిరుకుగా ఉంటారు. ఆ సమయంలో ఆరుబయట కాసేపు నడిస్తే.. చిరాకు, కోపాలకు దూరంగా ఉంటారని వైద్యులు చెబుతున్నారు. ప్రతిరోజూ వ్యాయామం చేస్తే ఆరోగ్యానికి మంచిది. షుగర్ తక్కువగా ఉన్న పదార్థాలని తీసుకోవాలి. ఒకవేళ మీరు స్వీట్ తినాలనుకుంటే.. అప్పుడప్పుడూ బ్రెడ్‌ని తినొచ్చు.

# ఆ సినిమా తమన్నాకి లాభమే కానీ..?



సినిమాల్లోకి వచ్చి రెండు దశాబ్దాలు అవుతున్నా ఇప్పటికీ తమన్నా లీడ్ రోల్ ఛాన్స్ లు అందుకుంటుంది అంటే ఆమె టాలెంట్ ఏంటన్నది అర్థం చేసుకోవచ్చు. కెరీర్ లో ఒకప్పుడు స్టార్స్ తో నటించి సత్తా చాటిన తమన్నా కొన్నాళ్లు బాలీవుడ్ లో కూడా సందడి చేసింది. ఐత్ సౌత్ లో ఆమెకు ఉన్న ఫాలోయింగ్ వేరు. అందుకే ఇక్కడే సినిమాలు చేస్తూ వస్తుంది. అశోక్ తేజ డైరెక్షన్ లో తెరకెక్కిన ఈ సినిమాకు కథ, కథనం, డైరెక్షన్ సూపర్ విజన్ అన్నీ తానై ఉన్నాడు సంపత్ నంది. ఈ సినిమా నిర్మాణంలో కూడా అతను భాగమని తెలిసిందే. ఐతే తమన్నా ఈ సినిమాను చేయడం వల్ల ఆమె ప్లస్సే అయినట్టుగా చెప్పొచ్చు. ఓదెల 2 కమర్షియల్ గా కూడా ఓకే అనిపించేసింది. సో తమన్నాతో ఇలాంటి ప్రయోగాలు చేయొచ్చు అనే విధంగా ఓదెల 2 తో ప్రూవ్ అయ్యింది. ఇప్పటివరకు తమన్నా ఇలా సోలోగా సింగిల్ హ్యాండెడ్ గా సినిమా అటెంప్ట్ చేయలేదు. అక్కడ కొత్త వాళ్లు ఉన్నా ఆడియన్స్ సినిమాను ఎంకరేజ్ చేస్తారు. అదే తమన్నా లాంటి హీరోయిన్ కంటెంట్ బేస్డ్ సినిమాలు చేస్తే తప్పకుండా ఆడియన్స్ యాక్సెప్ట్ చేస్తున్నారు. ఓదెల 2 వల్ల తమన్నాకి చాలా వరకు బెనిఫిటే జరిగింది. నెక్స్ట్ కూడా ఆమె ఇలాంటి కథలను చేసేందుకు డేర్ చేస్తుందని చెప్పొచ్చు. సో కమర్షియల్ సినిమాలు, స్పెషల్ సాంగ్స్ మాత్రమే కాదు ఇక మీదట తమన్నా లేడీ ఓరియెంటెడ్ సినిమాలకు బెటర్ ఆప్షన్ అవుతుందని చెప్పొచ్చు. ఇది తమన్నాకి మంచి లాభమే చేకూరేలా చేస్తుంది. ఓదెల 2 తర్వాత తమన్నా వేసే నెక్స్ట్ స్టెప్ ఏంటన్నది ఆమె ఫ్యాన్స్ చాలా ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు.

# ఒక్క హిట్‌తో అంత పెంచేసిందా?



ఇండస్ట్రీలో అన్నీ అనుకున్నంత ఈజీగా రావు. చూడ్డానికి, చెప్పడానికే రంగుల ప్రపంచం కానీ సినీ ఇండస్ట్రీలో ఉన్నన్ని ఇబ్బందులు, సమస్యలూ ఎందులోనూ ఉండవనిపిస్తుంది అందులో ఉండేవారికి. చిత్ర పరిశ్రమలో ఎవరెప్పుడు సక్సెస్ అవుతారో ఎవరూ చెప్పలేం. కొంతమందికి ఎన్నో ఏళ్లుగా దొరకని స్టార్‌డమ్ ఒక్క సినిమాతో వచ్చేస్తుంది. ఇప్పుడు హీరోయిన్ కయ్యదు లోహర్ ది కూడా ఇదే సిట్యుయేషన్. ముకిల్ పేట్ అనే కన్నడ సినిమాతో 2021లో ఇండస్ట్రీలోకి ఎంట్రీ ఇచ్చిన కయ్యదు, ఆ సినిమాతో మంచి రిజల్ట్ ఏమీ అందుకోలేదు. ఆ తర్వాత మలయాళంలోకి వెళ్లి అక్కడ పత్తొండదామ్ నూట్రాండు అనే మూవీతో తన లక్ ను టెస్ట్ చేసుకుంది కానీ అది కూడా ఆశించిన ఫలితాన్ని అందుకోలేకపోయింది. అలా తెలుగులో అల్లూరి, మరాఠీ భాషలో ఓ సినిమా చేసింది కానీ అవేమీ అమ్మడికి క్రేజ్ ను తెచ్చిపెట్టలేదు. అలా అని అమ్మడికి ఆఫర్లు రావట్లేదా అంటే వస్తున్నాయి. సినిమాలు ఆడకపోయినా తన లక్ తో అవకాశాలను అందుకున్న కయ్యదు రీసెంట్ గా తమిళంలో చేసిన డ్రాగన్ సినిమా మంచి హిట్ ను అందించింది. డ్రాగన్ తర్వాత అమ్మడి లక్ కు సక్సెస్ కూడా తోడవడంతో దర్శకనిర్మాతలు ఇప్పుడు కయ్యదు వెనుక పడుతున్నారు. ఇప్పటికే పలు సినిమాలకు సైన్ చేసిన అమ్మడు తన డిమాండ్ ను దృష్టిలో పెట్టుకుని పారితోషికాన్ని పెంచిందని తెలుస్తోంది. డ్రాగన్ సినిమాకు రూ.30 లక్షలు మాత్రమే తీసుకున్న కయ్యదు ఆ సినిమా హిట్ తర్వాత మరో రూ.70 లక్షలు అందుకుందని సమాచారం. ఇప్పుడు తన రాబోయే సినిమాలకు కయ్యదు తన రెమ్యూనరేషన్ ను రూ. 2 కోట్లకు పెంచిందని తెలుస్తోంది. ఇవి కాకుండా ధనుష్- విఘ్నేష్ రాజా కాంబోలో వచ్చే సినిమాతో పాటూ తమిళరసన్-ధనుష్ కలయిక లో తెరకెక్కే సినిమాలో కూడా కయ్యదును తీసుకోవాలని అనుకుంటున్నారట. అన్నీ కుదిరి ధనుష్ తో కూడా నటిస్తే కయ్యదు తన రెమ్యూనరేషన్ ను మరింత పెంచినా ఆశ్చర్యపోనక్కర్లేదు. మొత్తానికి డ్రాగన్ సినిమా అమ్మడి జీవితాన్ని ఒక్కసారిగా మార్చేసింది.

# వంశీ పైడిపల్లి ఇంత సైలెంట్ అయిపోయాడేంటో?



టాలీవుడ్‌లో జరిగిన మార్పుల గురించి చెప్పాల్సి వస్తే బాహుబలికి ముందు బాహుబలికి తరువాత అని చెప్పక తప్పదు. ఎందుకంటే బాహుబలితరువాత తెలుగు సినిమా స్వరూపమే సమూలంగా మారిపోయింది. మార్కెట్ పెరిగింది. బడ్జెట్ కూడా పతాక స్థాయికి చేరింది. దీనికి తగ్గట్టుగానే సినిమాల బిజినెస్ కూతా పెరిగింది. చిన్న హీరో సినిమా కూడా ఇప్పుడు ఉత్తరాదిలోనూ సేల్ అవుతోందంటే దానికి కారణం బాహుబలి. అయితే ఇదే సినిమా కారణంగా కొంత మంది దర్శకులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. బాహుబలి తరువాత ప్రతి హీరో టార్గెట్ పాన్ ఇండియా. దీంతో దర్శకులకు హీరోలు లభించని పరిస్థితి తలెత్తుతోంది. కొంత మంది తర్శకులు అందుబాటులో ఉన్న హీరోలతో సర్దుకుంటుంటే కొంత మంది దర్శకులు మాత్రం స్టార్ హీరోతో మాత్రమే సినిమా చేస్తానంటూ భీష్మించుకు కూర్చుంటున్నారు. ప్రస్తుతం స్టార్ హీరోలు చాలా వరకు పాన్ ఇండియా ప్రాజెక్ట్‌లకు లాక్ అయిపోవడంతో సదరు దర్శకులకు పనిలేకుండా పోతోంది. దీంతో సినిమా చేసి ఏళ్లు గడుస్తున్నా మరో ప్రాజెక్ట్‌ని పట్టాలెక్కించలేకపోతున్నారు. ప్రస్తుతం ఇదే పరిస్థితిని ఎదుర్కొంటున్నారు దర్శకుడు వంశీ పైడిపల్లి. దళపతి విజయ్ హీరోగా 2023లో వంశీపైడిపల్లి చేసిన మూవీ వారీసు తమిళంలో రూపొందించిన ఈ సినిమాని తెలుగులో %-%వారసుడు%-% పేరుతో రిలీజ్ చేయడం తెలిసిందే. బాక్సాఫీస్ వద్ద భారీ వసూళ్లని రాబట్టిన ఈ మూవీ విడుదలై రెండేళ్లు దాటింది. ఇంత వరకు వంశీ పైడిపల్లి నుంచి మరో ప్రాజెక్ట్ కు సంబంధించిన అప్ డేట్ లేదు. బోయపాటి శ్రీను, పూరి జగన్నాథ్, కొరటాల శివ, శేఖర్ కమ్ముల, అనిల్ రావిపూడి లాంటి డైరెక్టర్లు సినిమాలు చేస్తున్నా వంశీ పైడిపల్లి మాత్రం ఇంత వరకు మరో ప్రాజెక్ట్‌ని ప్రకటించలేక సైలెంట్ అయిపోయాడు. తను కొత్త ప్రాజెక్ట్‌ని ప్రకటించకపోవడానికి కారణం స్టార్ హీరోలు ఎవరూ ఖాళీగా లేకపోవడమే. తనకు స్టార్ హీరో కావాలి. కానీ ఏ హీరో డేట్స్ ఖాళీగా లేవు. దీంతో తనకు కావాల్సిన హీరో డేట్స్ దొరికే వరకు కొత్త ప్రాజెక్ట్‌ని ప్రకటించే ఉద్దేశ్యం లేకపోవడంతో వంశీ పైడిపల్లి గత రెండేళ్లుగా సైలెంట్ అయ్యారని ఇన్ సైడ్ టాక్. వారీసు టైమ్‌లో మహేష్ తో సినిమా చేయాలనిప్రయత్నాలు చేశాడు కానీ తను చెప్పిన కథ మహేష్‌కు నచ్చకపోవడంతో ఆ ప్రాజెక్ట్ కార్యరూపం దాల్చలేదు. ఆ తరువాత తమిళ హీరో విజయ్‌ని సంప్రదించడం, తను ఓకే చేయడంతో వారీసు తెరపైకొచ్చింది. మళ్లీ వంశీ పైడిపల్లి సినిమా చేయాలంటే తను కోరుకున్న స్టార్ హీరో డేట్స్ ఇవ్వాల్సిందే. అప్పుడు కానీ వంశీ మరో సినిమాతో ప్రేక్షకుల ముందుకొచ్చే అవకాశం లేదు.



## ఏఐ సహాయంతో నాగచైతన్య లుక్ డిజైన్!


ఏఐ సాంకేతిక సినిమాల్లో విరివిగా వినియోగంలో ఉన్న సంగతి తెలిసిందే. ఏఐ ఇన్నోవేషన్ ఇండస్ట్రీకి ప్పుడు ఖర్చుతో పాటు ఎంతో సమయాన్ని కూడా ఆదా చేస్తోంది. దీంతో దర్శక, నిర్మాతలు ఎక్కువగా ఏఐ వినియోగానికే మొగ్గు చూపుతున్నారు. తాజాగా నాగచైతన్య 24వ చిత్రం లుక్ డిజైన్ విషయంలో ఏఐ సహాయం తీసుకుంటున్నట్లు మేకర్స్ ప్రకటించారు. ఇందులో నాగచైతన్య ట్రెజర్ హంటర్ పాత్రలో కనిపించనున్నాడు. ఆ లుక్ ఎలా ఉండాలన్నది ఓవైపు మనుషులు పని చేస్తున్నారు. కానీ మరింత పర్ఫెక్షన్ ఉండాలని ఏఐ సహాయం కూడా తీసుకుంటున్నారు. సినిమాలో చైతన్య పాత్ర పేరు అర్జున్. నిధి అన్వేషణలో మొనగాడు ఎలా ఉంటాడు? అన్నది హైలైట్ అవ్వాలి. లుక్ కూడా డిఫరెంట్ గా ఉండాలి. నిధి అన్వేషణలో ఇప్పటికే కొన్ని సినిమాలొచ్చాయి. హీరోల గెటప్స్ కూడా ఉన్నాయి. కానీ వాటికి భిన్నంగా కొత్తగా ఉండాలి. దీనికి సంబంధించి మేకర్స్ అధికారిక ప్రకటన కూడా చేసారు. లుక్ కోసం చాలా కసరత్తులు చేసాం. ఏఐ సహాయంతో ఓ కొత్త లుక్ డిసైడ్ అయింది. తండేల్ .. ఇప్పుడీ కథలే ఇలా కొత్త ప్రయత్నాలు చేయడానికి కారణమవుతున్నాయి. సాహసం అంటే దాన్ని బరువుగా ఫీలవుతాం. కానీ నాకు ఈ ప్రయత్నం చాలా సహజంగా అనిపిస్తుంది. సినిమా లో బ్రహ్మగిరి సెట్ మూడు దశల్లో ఉంటుంది. ఆ సెట్ కోసం 50 రోజులు పనిచేసారని తెలిపారు. మొత్తానికి హీరోల లుక్ విషయంలో ఏఐ టెక్నాలజీ కీలకంగా మారిందని తెలుస్తోంది. ఒకప్పుడు హీరో లుక్ ఎలా ఉండాలి? అనేది కేవలం దర్శకుడు మాత్రమే డిసైడ్ చేసేవాడు. పాత్రను రాసిన అతడి విజన్ లోనే హీరో కనిపించేవాడు. కానీ ఏఐ వచ్చిన తర్వాత వాళ్లు కూడా మైండ్ వర్క్ తగ్గించినట్లు కనిపిస్తుంది.

# ఆ రెండు సినిమాలకు పవన్ పారితోషికం వద్దన్నాడా?



పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ ఒక్కో సినిమాకు భారీగా పారితోషికం అందుకుంటారు. టాలీవుడ్ లో అత్యధిక పారితోషికం అందుకుంటున్న నటుడిగా ఆయనకు పేరుంది. అదే పవన్ లో అంతే సానుభూతి కూడా ఉంటుందన్నది అందిరికీ తెలిసిందే. ఆయన నటించిన హిట్ అయితే పర్వాలేదు. అదే సినిమా ఫ్లాప్ అయితే నిర్మాతను దృష్టిలో పెట్టుకుని పారితోషికంలో మినహాయింపులుఇస్తుంటారు. ఒక్కోసారి రూపాయి కూడా తీసుకోకుండా తీసుకున్న అడ్వాన్స్ నే తిరిగి ఇచ్చేస్తుంటారు. ఇలా అడ్వాన్స్ కూడా తిరిగి ఇచ్చేయడం అన్నది ఆయనకు మాత్రమే చెల్లింది. అందుకే పవన్ నటుడిగా కంటే గొప్ప వ్యక్తిత్వం.. దాతృహృదయం కలిగిన మనిషిగా అభిమానుల్లోకి బలంగా వెళ్లిపోయాడు. తాజాగా పవన్ మరోసారి తన దాతృహృదయాన్ని చాటుకున్నట్లు కనిపిస్తుంది. ప్రస్తుతం పవన్ కళ్యాణ్ హీరోగా మూడు సినిమాలు చేస్తోన్న సంగతి తెలిసిందే. హరిహరవీరమల్లు-, -ఓజీ- , -ఉస్తాద్ భగత్ సింగ్ సినిమాలు చేస్తున్నారు. ఇటీవలే వీరమల్లు షూటింగ్ కూడా పూర్తిచేసారు. జూన్ లో సినిమా రిలీజ్ అవుతుంది. ఈ సినిమా సెట్స్ లో ఉండగానే ఉస్తాద్ భగత్ సింగ్ కూడా మొదలు పెట్టారు. ఈ రెండు సినిమాలకు కలిపి పవన్ 30 కోట్లకు పైగా అడ్వా న్సులు తీసు కున్నారు. వీరమల్లు కోసం 20 కోట్లు తీసుకోగా, ఉస్తాద్ భగత్ సింగ్ కోసం 15 కోట్లు తీసుకున్నారుట. ఇటీవలే ఆ చిత్ర నిర్మాతలను పవన్ అమరావతికి పిలిపించి మాట్లాడారుట. రెండు సినిమా రిలీజ్ లు బాగా ఆలస్యమవ్వడంతో బ్యాలెన్స్ అమౌంట్ ఇవ్వొద్దని జాలి చూపించారుట. తన వల్ల తమ సినిమాలకే కొంత నష్టం వచ్చిందని....వాటన్నింటిని మర్చిపోయి సినిమా రిలీజ్ లు సవ్యంగా అయ్యేలా చూడమని...అదే తనకు ఇచ్చే బ్యాలెన్స్ పారితోషికం అని మాట్లాడారుట. మొత్తానికి మరోసారి పవన్ తన దాతృ హృదయాన్ని చాటుకున్నట్లు తెలుస్తుంది.

# నాకు ఆ రెండూ ఒకటే!



కోలీవుడ్ హీరో అజిత్ కుమార్ ఓ వైపు కార్ రేసుల్లో పాల్గొంటూనే వరుస సినిమాల్లో నటిస్తున్నారు. తాజాగా, ఓ ఇంటర్వ్యూలో పాల్గొన్న అజిత్ కుమార్ తన రిటైర్‌మెంట్‌పై ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. 'నాకు రేసింగ్ అంటే ఇష్టం కాబట్టి దానికోసం ఫిట్‌గా ఉండాలని నిర్ణయించుకున్నాను. స్విమ్మింగ్, సైక్లింగ్‌తో పాటు ఇతర వర్కౌట్లు, డైట్ చేసి ఎనిమిది నెలల్లోనే ఏకంగా 42 కిలోల బరువు తగ్గాను. రేసింగ్, సినిమా ఒకే సమయంలో ఉంటే, ఆ రెండింటికీ సరైన న్యాయం చేయలేకపోతున్నాను. దీనివల్ల ఎన్నో ఒడిదుడుకులు చూడాల్సి వచ్చింది. అందుకే నేను ఓ కీలక నిర్ణయం తీసుకున్నాను. రేసింగ్ సీజన్ ఉన్నప్పుడు సినిమాలకు కాస్త దూరంగా ఉండాలని నిర్ణయించుకున్నా. రేసింగ్ సమయంలో ఎన్నో ప్రమాదాలు జరిగాయి. సినిమాల్లో యాక్షన్ సీన్స్ వల్ల కూడా చాలా సర్జరీలు చేయించుకున్నా. అలా అని రేసింగ్, మూవీస్ వదిలేయలేను. నా దృష్టిలో అవి రెండూ ఒకటే' అని చెప్పారు.

Printed and Published owned by Meegada Veerasatya Printed at Surya Publications D.No-60-3-28,Vaishnavi Elite, Road No.5 Bus route, Sunnapu Battila centre, Moghalarajapuram, Vijayawada-520010, AndhraPradesh. and Published from D.No-60-3-28, Road No.5 Bus route, Sunnapu Battila centre, Moghalarajapuram, Vijayawada-520010, RNI Regd No. APTEL/2008/22796, Editor:Meegada Veerasatya, Executive Editor : Kanneganti Sajjanarao, Email Id:Suryatelugudaily7@gmail.com,Ph:9948036048,Vijayawada.